ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 64 పేజీలు: 10+4 వెల: 8.00

**యుఎస్‌లో 20 వేల మంది రెవెన్యూ ఉద్యోగుల కోత** 5

**మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి: అమిత్‌షా**

## ప్రధాని మోడీకి 'మిత్ర విభూషణ్'

### శ్రీలంక అత్యున్నత పురస్కారం అందజేసిన అధ్యక్షుడు దిసనాయకే



'మిత్ర విభూషణ' పురస్కారాన్ని శనివారం కొలంబోలో ప్రధాని మోడీకి అందజేస్తున్న శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్రవిభూషణ్ పురస్కారాన్ని ప్రధానిమోడీ అందుకున్నారు. బ్యాంకాక్‌లోజరిగిన బిమ్‌స్టెక్ సదస్సు నుంచి నేరుగా శ్రీలంక పర్యటనకు వెళ్లిన ప్రధానికి అక్కడి ఎయిర్‌పోర్టులోసాదర స్వాగతం లభించింది. ఆ దేశ అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయక ఒక ప్రత్యేకకార్యక్రమంలోప్రధానిమోడీని అత్యున్నత పురస్కారంతో సత్కరించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతంచేయడంలో మోడీ కీలకపాత్రపోషించారని శ్రీలంకఅ ధ్యక్షుడు దిసనాయకే చెప్పారు. శ్రీలంకలో అత్యున్నత పౌరపురస్కారం అయిన మిత్రవిభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆనాటి అధ్యక్షుడు మహీంద రాజపక్ష అవార్డును నెలకొల్పారు. గతంలోమాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా అధినేత యాసర్ అరాఫత్‌లు ఈపురస్కారం అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్రవిభూషణ్ అందచేయడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఇది 140 కోట్లమంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియట్ లో జరిగిన కార్యక్రమంలో ఈఅవార్డునుప్రధానంచేసారు. ప్రశంసా పత్రంతోపాటు రజతపతకాన్ని అందచేస్తారు.ఆ సిల్వర్ మెడల్‌లో తొమ్మిదిరకాల లంక ముత్యాలు ఉంటాయి.కమలం, >>2



భద్రాచలంలో శనివారం నిర్వహించిన శ్రీరాముని ఎదుర్కోలు ఉత్సవం

## భద్రాచలంలో ఘనంగా ఎదుర్కోలు

### నేడు భద్రాద్రి రాముని కల్యాణోత్సవం

### ఘనంగా ఏర్పాట్లు

### హాజరు కానున్న సిఎం రేవంత్

### ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి

7



వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో వైరల్..

## ఫేక్ ప్రచారంపై కోర్టుకు..

### హెచ్‌సియు భూములను లాక్కున్నట్లుగా సృష్టించటం పట్ల ఆందోళన

### గచ్చిబౌలి భూములపై కోర్టులో ఉన్న కేసులపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఎప్రిల్5:** హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్‌వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీతో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు.వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టుచేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్టమొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ ఝా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదేతీరుగా ఇండోపాక్,ఇండోచైనా సరిహద్దుల్లాంటి >>2



పార్టీనాయకులతో సమీక్ష చేస్తున్న కెసిఆర్

## తెలంగాణ ప్రజల గుండె చప్పుడు బిఆర్ఎస్

### దేశంలోనే అతిపెద్ద బహిరంగ సభగా సక్సెస్ కావాలి..

### పది జిల్లాల ముఖ్య నేతలతో మాజీ సిఎం కెసిఆర్ సమీక్ష

**మర్కుక్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే అతిపెద్ద సభగా సక్సెస్ కావాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి పది జిల్లాల ముఖ్య నేతలకు సూచించినట్లు >>2

## 86 మంది మావోయిస్టుల లొంగుబాటు

### సత్ఫలితాలిస్తున్న ఆపరేషన్ చేయూత

### లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తాం

### మీడియాతో మల్టీజోన్1 ఐజిపి చంద్రశేఖర్‌రెడ్డి



శనివారం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న మల్టీజోన్ 1 ఐజిపి చంద్రశేఖర్‌రెడ్డి

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 5 - ప్రభాతవార్త:** ఇన్నేళ్లు తాము చేస్తున్న పోరాటం దేనికోసం..ఎందుకోసం.. దీనివల్లతమకు వచ్చినలాభమేంటి.. అసలు మావోయిస్టు పార్టీలో ఉంటే తమకు ఒరిగిందేంటి.. బడా నాయకులు తమపై హుకుం చలాయించి తమను బానిసలుగా చేసుకొని హింసలకు గురి చేస్తున్న వారికి ఆపరేషన్ చేయూతలో భాగంగా వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అవగాహన కల్పించి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇచ్చాయి... మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న 86 మంది ఏరియా కమిటీ మెంబర్లు, వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న వారు శనివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. కాలం చెల్లిన పార్టీ సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసి ముందుకు వచ్చిన వీరందరికీ పోలీసులు తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ప్రజల్లోకి వస్తే పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని మల్టీ జోన్1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని హేమచంద్రపురంలో ఉన్న పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం తరఫున వీరికి రావాల్సిన రివార్డు అమోంట్ కూడా అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా పోలీసులు, 81బెటాలియన్, 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని, హింసాత్మక నక్సలిజంమార్గాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంట సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న (86) మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోవడం జరిగిందని చెప్పారు. వీరిలో ఏరియా కమిటీ మెంబర్లు04, పార్టీ కమిటీ మెంబర్లు ఓఎస్ ఆర్టీసీ 08, ఆర్పిసి మలేషియా 27, ఆర్టీసీ డి ఏ కె ఎం ఎస్20, ఆర్ పి సి ఎన్ ఎం 13, ఆర్ పి సి జి ఆర్ డి09 మంది మల్టీ జోన్ 1 ముందు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు తెలంగాణ ప్రభుత్వం మరియు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు ఆకర్షితులై, పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు, తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ధి పొందాలని, కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని, ఈ సంవత్సరంలో ఇప్పటివరకు ఈ రెండు జిల్లాల్లో వివిధ స్థాయిలలో పనిచేసిన 224 మంది మావోయిస్టులు అనగా డివిసిఎం 02, ఏరియా కమిటీ మెంబెర్స్10, పార్టీ మెంబెర్స్25, మిలిసియా మెంబెర్స్ 74, అర్పిసి మెంబెర్స్ 23, డీఏ కే ఎంఎస్ మెంబెర్స్ 41, సీఎన్ఎం మెంబెర్స్ 31, కొరియర్01 మరియు జిఆర్డీ17 జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ. ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, బలవంతపు వసూళ్ళే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా, అమాయకపు ఆదివాసీ ప్రజలు నిత్య జీవనం కోసం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారి యొక్క మరణాలకు ప్రత్యక్ష కారకులవుతున్నారు. ఇటీవల కాలం లో వీరి దుశ్చర్యల వలన ఊసురు పోలీస్ స్టేషన్ పరిధిలో రాంపూర్ గ్రామానికి చెందిన ఒకఆదివాసీ మహిళకు కాలు పోగా, >>2

## సమాచార ప్రధాన కమిషనర్‌గా శాంతికుమారి?

### గవర్నర్ ఆమోదం పొందాక సిఎస్ పదవికి రాజీనామా?

### కొత్త సిఎస్‌గా రామకృష్ణారావుకు చాన్స్, ఆగస్టులో రిటైర్

### సిఎం రేవంత్ అధ్యక్షతన సెలక్షన్ కమిటీల సమావేశం

### కెసిఆర్ గైర్హాజరు, డిప్యూటీ సిఎం, మండలి చైర్మన్, స్పీకర్ హాజరు



శాంతి కుమారి



రామకృష్ణారావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఎప్రిల్5:** హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు గైర్హాజరయ్యారు. ప్రతిపాదిత పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీలో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగింది. ఆర్‌టిఐ, హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశాలు వరుసగా జరిగాయి. >>2

## ముగిసిన ఎప్‌సెట్ దరఖాస్తు గడువు

### 2.91 లక్షలు దాటిన దరఖాస్తులు

### 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు

### మే 2న ఇంజనీరింగ్ పరీక్షలు


**హైదరాబాద్, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు,ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించనున్న ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్‌ఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. అపరాధ రుసుంతో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం వరకు 2,91, 965 దరఖాస్తులు వచ్చాయి. మార్చి 1 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. శుక్రవారం సాయంత్రం వరకు 2,91,965 దరఖాస్తులు వచ్చినట్టు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్‌కి 2,10,567 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 81,172 దరఖాస్తులు వచ్చాయి. >>2

## ఇన్‌కమ్‌టాక్స్ అధికారిణి ఆత్మహత్య



జయలక్ష్మి (ఫైల్)

**హైదరాబాద్ (ముషీరాబాద్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ఆదాయపన్ను శాఖ అధికారిణి 9వ అంతస్థు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.గాంధీనగర్ సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం ఈసీఐఎల్ నివసించే జయలక్ష్మి (52) ఆదాయపన్ను శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తోంది. >>2



## నేడు పంబన్ రైల్వే వంతెన ప్రారంభం

### రామేశ్వరానికి ప్రధాని మోడీ రాక

5



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

### లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉన్నదని, పెట్టుబడులు పెట్టేలా స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శనివారం బంజారాహిల్స్ పార్క్ హయత్‌లో గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం(జిఐబిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇండియా లాటిన్ అమెరికా కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్ రెండో >>2

## 'స్థానికం'లో యూత్‌కే టిక్కెట్లు

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### యూత్ కాంగ్రెస్ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్



శనివారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. చిత్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు

**హైదరాబాద్,ఏప్రిల్5,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇచ్చి టికెట్‌లు ఇస్తారని మనం కొట్లాడి యూత్ కాంగ్రెస్ కోటా వచ్చినవారిని గెలిపించుకోవాలని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. గాంధీభవన్ ఇందిరాభవన్‌లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సమావేశం అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విష్ణు నాథ్ ,మంత్రి పొన్నం ప్రభాకర్, ఎఐసిసి సభ్యులు సంపత్ కుమార్ బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రజల్లోకి సైనికుల్లా తీసుకెళ్ళాలని యువజన కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. రాజకీయంగా ఎదిగిన క్రమంను వివరిస్తూ యువజన కాంగ్రెస్ నాయకులకు స్ఫూర్తిని నింపారు. ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఉన్నప్పుడు నేను కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా 1991-92లో పని చేశానని గుర్తుచేసుకున్నారు.జాతీయ విద్యార్థి సంఘం సభ్యుడిగా కాంగ్రెస్ సిద్ధాంతాలను నిబద్ధతతో ఆచరించడంతో అంచలంచెలుగా ఎదిగానని పార్లమెంట్ సభ్యుడిగా,ఇప్పుడు మంత్రిగా ఉన్నానని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. ఎన్ఎస్‌యుఐలో పనిచేస్తూనే విద్యార్థులు సమస్యలతోపాటు ప్రజాసమస్యల >>2



దంతేవాడలో శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం 'బస్తర్ పాండుం' ముగింపు కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సత్కరిస్తున్న ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి

# 86 మంది మావోయిస్టుల లొంగుబాటు

>> సోడిపార గ్రామానికి చెందిన మరొక ఆదివాసీ మహిళ మరణించింది. ఇలాంటి విషయాలు ఎన్నో గ్రహించి, మావోయిస్టు పార్టీ వలన ప్రజలకు ఉపయోగం లేదని, పైన తెలిపిన మావోయిస్టు సభ్యులు పార్టీని వీడి ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. లొంగిపోయి సాదారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు, వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లను లేదా జిల్లా ఉన్నతాధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాది, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతి ఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడు కృషి చేస్తుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన పెద్ద నాయకులు జనజీవన స్రవంతిలో కలిసినట్లయితే, వారికి ప్రత్యేకమైన నగదు మరియు ఇతర పునరావాస సదుపాయాలు అందించడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుంది. జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు అందరూ మావోయిస్టులతో మాట్లాడి వారికి నమ్మకం వచ్చేలా విధంగా అవగాహన కల్పించారు అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా వాడితో మాట్లాడి వాళ్ళని మార్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ములుగు ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ప్రొబేషనరీ అధికారి ప్రతీక్ సాయి, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ కమల్ వీర్. ఇతర అధికారులు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ ప్రచారంపై కోర్టుకు

>> వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు,ఫొటోలు కరోనా వైరస్‌ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సిఎం వద్ద జరిగిన సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గుండె చప్పుడు బిఆర్ఎస్

>> సమాచారం. 25 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ భారీ బహిరంగ సభ లక్షలాది మందితో సక్సెస్ అయ్యే విధంగా బిఆర్ఎస్ ముఖ్య నేతల బాధ్యత అని తెలిపారు. గత ఐదు రోజులుగా మండల పరిధిలోని ఎర్రవల్లి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఆయన సమీక్ష సమావేశాలు నిర్వహించగా శనివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 60 ఏళ్ల ఆకాంక్షలకు ప్రతిరూపంగా 2001 ఏప్రిల్‌లో ఆవిర్భవించిన బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటాలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిందన్నారు. 2014 నుంచి పదేండ్ల సుపరిపాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా నిలిపినట్లు కెసిఆర్ పేర్కొన్నారు. 14 ఏళ్ల ఉద్యమం, పదేండ్ల సుపరిపాలన సందర్భంగా ఈనెల 27న బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు సిహెచ్.లక్ష్మారెడ్డి, ఎస్.నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు విజయుడు, ముఖ్య నేతలు అంజయ్యయాదవ్, రాంమోహన్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మర్రి జనార్థన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ ఆంజనేయులుగౌడ్, హనుమంతు నాయుడు, గట్టు యాదవ్, కందుల ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, బానోత్ మదన్‌లాల్, బానోత్ హరిప్రియనాయక్, రేగా కాంతారావు, నాగేశ్వరరావు, వనం వెంకటేశ్వరరావు, లింగాల కమల్‌రాజ్, రమావత్ రవీంద్రకుమార్, నోముల భరత్, కసుకుంట్ల ప్రభాకర్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమేతు భాస్కరరావు, బొల్లం మల్లయ్యయాదవ్, బడుగుల లింగయ్యయాదవ్, విజయసింహారెడ్డి, జోగినిపల్లి సంతోష్‌కుమార్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, గ్యాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎప్‌సెట్ దరఖాస్తు గడువు

>> రెండింటికి కలిపి 226 దరఖాస్తులు వచ్చాయి. ఎప్ సెట్-2025 నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 20న జారీ చేయగా.. దరఖాస్తులను మార్చి 1 నుంచి స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను శుక్రవారం(ఏప్రిల్ 4) వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా స్వీకరించారు. అపరాధ రుసుం లేకుండా దరఖాస్తుల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో నేటి(ఏప్రిల్6) నుంచి 8 వరకు దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరిచేసుకోడానికి అవకాశం కల్పించారు. అపరాధ రుసుం రూ.250తో ఈ నెల 9 వరకు, రూ.500తో ఈ నెల 14 వరకు, రూ. 2500తో ఈ నెల 18 వరకు.. అపరాధ రుసుం రూ. 5000లతో ఈ నెల 24 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను ఈ నెల 29, 30 తేదిల్లో నిర్వహించనుండగా.. ఇంజనీరింగ్ పరీక్షలను మే 2 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జెఎన్‌టియుహెచ్ ఉపకులపతి కిషన్ కుమార్ రెడ్డి జవాహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్టీయూహెచ్) ఉపకులపతి(విసి)గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొఫెసర్ టి కిషన్ కుమార్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ముఖ్యమంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి రంగాలలో చేపట్టిన ప్రగతిశీల కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ముఖ్యమంత్రి గారి దూరదృష్టి నాయకత్వం రాష్ట్రంలోని విద్యా రంగాన్ని మరింతగా బలోపేతం చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రధాని మోడీకి 'మిత్ర విభూషణ్'

>> విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరికంకి గుర్తులుంటాయి. మెడల్‌పై ధర్మచక్రం బౌద్ధ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తున్నది. వరి కంకులతో ఉన్నపూర్ణ కలశం సమృద్ధికి చిహ్నం.

## ఇన్‌కమ్‌టాక్స్ అధికారిణి ఆత్మహత్య

>> గత తొమ్మిది సంవత్సరాల క్రితం భర్త రమేష్‌తో విడాకులు తీసుకున్న ఆమె కుమార్తె భావన రమేష్ (22)తో కలసి ఉంటోంది. శనివారం బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా సెలవు ఉన్నప్పటికీ, జయలక్ష్మి ఉదయం పదకొండు గంటల ప్రాంతంలో సీజీవో టవర్స్‌కు వచ్చి, పనిఉందని చెప్పి పైకి వెళ్లింది. పైకి వెళ్లిన కొద్ది సేపటికి జయలక్ష్మి ఒక్కసారిగా పైనుంచి కిందకు దూకేయటంతో గమనించిన సెక్యూరిటీ సిబ్బంది గాంధీనగర్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, క్లూస్ టీంతో వివరాలు సేకరించి, ఆమెను గాంధీ హాస్పటల్‌కు తరలించారు. ఎత్తునుండి దూకటం వల్ల తలకు బలమైన గాయాలయి, ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న భావన కుటుంబసభ్యులతో కలసి వచ్చి, తల్లి ఆత్మహత్యపై ఫిర్యాదు చేశారు. గత రెండు సంవత్సరాలుగా జయలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతోందని, చికిత్స తీసుకుంటున్నప్పటికీ ఆమె మానసికంగా డిప్రెషన్‌కు లోనవటం వల్ల ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని భావన ఫిర్యాదులో పేర్కొన్నారు. భావన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 06-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల శ్రీరామనవమి రా.7.28
పుష్యమి పూర్తి
వర్జ్యం మ.1.37 - 3.17
దు.సా.4.38 - 5.27
శుభసమయం : ఉ.6.10-6.40, సా.7.30-8.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలుగుతాయి. ఆరోగ్యంపట్ల శ్రద్ధ చాలా అవసరం.

**వృషభం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**మిథునం:** ఉద్యోగాలలో మార్పులు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**సింహం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** మీ అంచనాలు తప్పుతాయి. శ్రమాధికం. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**తుల :** ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**వృశ్చికం:** నూతన యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మకరం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వాహనసౌఖ్యం.

**కుంభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు అధిగమించి ముందుకు సాగరతారు. ఆరోగ్య సమస్యలు.

**మీనం :** ఊహించని విధంగా ధన లాభం పొందుతారు.వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సమాచార ప్రధాన కమిషనర్‌గా శాంతికుమారి?

>> ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్ లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు.
కాగా.. ప్రధాన సమాచార కమి షనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు విస్తృ తంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడు స్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చినట్లు తెలు స్తోంది. అదీగాక సిఎస్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శాంతకుమారి ఈనెలాఖరులో రిటైర్మెంట్ కాబోతు న్నారు. దీంతో శాంత కుమారి స్థానంలో కొత్త సీఎస్‌గా రామకృష్ణారావును నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక, కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించబోతున్న కె. రామకృష్ణారావు 1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన వారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామ కృష్ణారావు కూడా వచ్చే ఆగస్టులో రిటైర్ అవ్వను న్నారు. ఒకవేళ ఆయన ముందుకు రాకపోతే సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ పేరును పరిశీలించే అవకాశం ఉందని ప్రచారం. ఇక, 1989 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన శాంతి కుమారి 2023 జనవరి 11వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అప్పటి వరకు సీఎస్‌గా ఉన్న సోమేశ్‌కుమార్ ఏపీకి అలాట్ కావడంతో ఆమె సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. కాగా, ఇప్పటికే ప్రధాన సమాచర కమిసనర్ 2020 ఆగస్టు 24న, చివరి సమాచార కమిషనర్ 2023 ఫిబ్రవరి 24న తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు.అప్పటి నుంచి ఎవరి నియామకం జరగలేదు. ఢిల్లీలోని కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌తో పాటు రాష్ట్రాలలో సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్,కమిషనర్ల పోస్టులను 8 వారాల్లోగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 7న కేంద్ర,రాష్ట్రాలను ఆదేశించింది. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కమిషనర్లు,ప్రధాన కమిషనర్ లేక పోవడం వల్ల ఆర్టీఐ కింద ఇన్ఫర్మేషన్ పొందడం కొంత కష్టతరంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గతంలో ప్రధాన కమిసనర్లుగా రాజా సదారాం,బుద్దా మురళి పనిచేశారు. తర్వాత ఆ స్థానంలో ఎవరినీ నియమించలేదు. గతేడాది జూన్ నెలలో ఈ పదవుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను ఆహ్వానించింది. పలువురు జర్నలిస్టులు,న్యాయవాదులు,పదవీ విరమణ చేసిన అధికారులు ఈ పదవుల కోసం దరఖాస్తు సమర్పించగా వాటిని వడపోసి,అర్హులైన వారితో జాబితాను సిద్ధం చేశారని సమాచారం. ఈ క్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌గా ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం తన పేరు ఖరారు చేయగానే ఆమె స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుంటారని సమాచారం. కాగా సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ సెలక్షన్ సమావేశానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ హాజరయ్యారు. తర్వాత తెలంగాణ లోకాయుక్త,ఉపలోకాయుక్త ఎంపికపై జరిగిన సమావేశానికి సిఎంతో పాటు, మండలి చైర్మన్,అసెంబ్లీ స్పీకర్ హాజరయ్యారు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల ఎంపికపైన సెక్రటేరియట్‌లో జరిగిన సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు.

# తమిళ జాలర్లను విడిచిపెట్టండి

## శ్రీలంక అధ్యక్షుడికి ప్రధాని మోడీ విజ్ఞప్తి

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లోభాగంగా అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళజాలర్లను వెంటనే విడుదలచేయాలని వారి పడవలను విడిచిపెట్టాలనికోరారు. రెండుదేశాలమధ్య ఎన్నో ఏళ్లుగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపేదిశగా తాజా పర్యటనలో చర్చలుజరిగాయి. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారంచూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడుప్రభుత్వం పలుసార్లు వెల్లడించింది. మోడీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలుచేసిన సంగతి తెలిసిందే. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ తెలిపారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రంచూడాలన్నారు. కచనచతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమని అన్నారు. 2010 తర్వాత శ్రీలంక భారత్‌మధ్య జాలర్ల అంశంపై చర్చలు లేవన్నారు. ఈక్రమంలోనే తాజాగామోడీ దీనిపై అభ్యర్థించడం జరిగింది. ప్రధానిమోడీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని ప్రధానంచేసింది. ద్వీపదేశ అధ్యక్షుడు అనురకకుమార దిసనాయకే శ్రీలంక మిత్రవిభూషణ పురాస్కరం అందచేసారు. మూడురోజులపర్యటనలోభాగంగాప్రధాని ఆదేశంలో పర్యటిస్తున్నారు. థాయిలాండ్‌లో బిమ్‌స్టెక్ సదస్సు ఉ ముగిసిన అనంతరం ప్రధానిమోడీ నేరుగా అక్కడకు చేరుకున్నారు. బండారునాయకే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనను లంక ప్రభుత్వం ఘనంగా స్వాగతించింది. శనివారం ఉదయం ఇండిపెండెన్స్ స్క్వేర్‌వద్ద అధ్యక్షుడు సాంప్రదాయ పద్ధతుల్లోఆహ్వానం పలికారు. ఇరుదేశాలమధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలకు ప్రతీకగా ఈ స్వాగతం నిలిచింది. రెండుదేశాలమధ్య కీలకరక్షణ ఒప్పందం కుదిరింది. రెండుదేశాలమధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. సంతకాలుకూడా జరిగాయి. ట్రింకోమలిని ఇంధనకేంద్రంగా అభివృద్ధిచేయడం, శ్రీలంక తూర్పుప్రాంతానికి భారత్‌గ్రాంట్ అందించడం వంటి ఒప్పందాలుజరిగాయి. అలాగే ఇద్దరునేతలు సాంపూర్ సౌరవిద్యుత్‌ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం మోడీ మాట్లాడుతూ 2019లో జరిగిన ఉగ్రదాడి కొవిడ్ మహమ్మారి ఇటీవలి ఆరినతక సంక్షోభం ఎలాంటి క్లిష్టసమయంలో అయినా భారత్ శ్రీలంక వెంట ఉంది. రెండుదేశాల భద్రతా ప్రయోజనాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.ఈ దిశగాజరిగిన రక్షణ సహకారం ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని మత్స్యకారుల సమస్యపై మానవతా ధృక్పథంతో వ్యవహరించాలని అంగీకారానికి వచ్చామన్నారు. శ్రీలంకప్రభుత్వం తమిళన ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందనిఆశిస్తున్నామన్నారు. భారతప్రయోజనలపరంగా అధ్యక్షుడుసానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞుతలు అని తెలిపారు. భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించనివ్వబోమని ఆదేశాధనయక్షుడు వెల్లడించారు. క్లిష్టసమయాల్లో న్యూఢిల్లీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు.



కొలంబోలో శనివారం ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు

# యూత్‌కే టిక్కెట్లు

>> పరిష్కారం కోసం కృషిచేశానని ఆయన వివరించారు.1999 నుంచి 2002 దాక ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా అయ్యాను. చంద్రబాబు పాలనపై పదేళ్ళు ఓపికగా నియంతృత్వానికి వ్యతిరేకంగా కోట్లాడినాను.మీరు నిరాశ పడకుండా కష్టపడి పని చేయండి అని అన్నారు. మీరు ముందు శ్రమ పడండి తరువాత పలితాలు వస్తాయి.1987 లో ఎస్ ఆర్ ఆర్ కళాశాల అధ్యక్షుడిని, 30 ఏళ్లు ఫుల్ టైమర్‌గా పార్టీ కోసం పని చేశాను అని అన్నారు. తెలంగాణలోని 33 ఆర్‌టిఏ మెంబెర్స్‌లో సగానికి పైగా ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ వాళ్ళకి ఇచ్చామని ఆయన తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్ళాలని కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం వివరించాలని సూచించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.500 కి గ్యాస్,సన్న బియ్యం,సన్నవడ్లకు బోనస్ ఇస్తున్నామని ప్రజలకు వివరించి వారి మనసు గెలుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తుంది, గతంలో ఎవరు ఇన్ని కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన అన్నారు.ఇన్ని చేస్తున్న ప్రభుత్వం ప్రజల్లోకి మరింత వెళ్లాలి అంటే మీరే సైనికులుగా పని చేయాలి అని అన్నారు. అపోజిషన్ అవాస్తవాలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని వారికి వాస్తవాలు చెప్తూ తిప్పికొట్టండని అన్నారు. మీరు పని చేయండి. అందరికీ అవకాశాలు వస్తాయి.జూన్,జులై,ఆగస్టు లోపు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయని అన్నారు.రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్ళండి హెచ్‌సియు పై వ్యతిరేక ప్రచారం జరుగుతుందనిప్రజల్లోకి వెళ్లి వాస్తవాలు చెప్పండని అన్నారు. సోషల్ మీడియా లోనే కాదు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లండి అని ఆయన ఉద్బోందించారు.ప్రజా సమస్యలపై దృష్టి సారించండికాంగ్రెస్ నాయకులు అంటేనే ప్రజల్లో ఉంటారు.గట్టిగా కొట్లాడి శ్రమ పడి ప్రజా కార్యక్రమాల్లో ఇన్వాల్వ్ అయి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి అని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ సంస్థాగతంగా అన్ని కాంగ్రెస్ అనుబంధసంఘాలను బలోపేతం చేయడం ద్వారా ప్రజస్వామ్య ప్రక్రియను ముందుకు తీసుకెళ్ళడానికి వీలవుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి రక్షణ కవచంలా యూత్ కాంగ్రెస్ పని చేయాలని ఆయన కోరారు. కష్టపడిన వారికి లోకల్ బాడి ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కేసిఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం సృష్టించారని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధిపై ప్రచారంలో యూత్ కాంగ్రెస్ పాత్ర అంతగా లేదు రాజకీపార్టీలు యూత్ వింగ్ నుంచి ప్రధానపార్టీకి నాయకులును అందించే వనరులు అని ఇక్కడే ప్రజసమస్యలు అధ్యయనం చేసి వాటిని నాయకులుగా పరిష్కరించే నైపుణ్యం సాధించాలని ఆయన సూచించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ యాక్టివిటీస్‌ను ఎప్పటికప్పుడు విత్ ఐవైసి యాప్‌లో పొందుపరుస్తూ ప్రతి అసెంబ్లీలో, మండలంలో ఇంచార్జిలను ఏర్పాటు చేయాలని కోరారు. యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంతో ప్రజల్లోకి మరింత ముందుకు వెళ్లి సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేయాలని ఉద్బోధించారు.అదేవిధంగా రాష్ట్రంలో మహిళలకు రాజకీయంగా గుర్తింపునిస్తూ స్థానిక సంస్థ ఎన్నికల దృశ్య నిత్యం మహిళలతో సమావేశాలు నిర్వహించాలని కోరారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న సంకల్పంతో చిల్లర రాజకీయాలకు దిగి బిజెపి బిఆర్ ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా యువజన కాంగ్రెస్ నాయకులు తిప్పి కొట్టాలని సూచించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు జైబాపు, జైభీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రాష్ట్ర యువతకు పెద్దపీట వేస్తూ ప్రజా ప్రభుత్వం తలపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియుపై దృష్టిసారించిన ఎఐసిసి

### రంగంలోకి ఎఐసిసి ఇంచార్జీని దింపిన హైకమాండ్

### ప్రతిపక్షాల ఆరోపణపై ప్రజలకు వాస్తవాలు వివరిస్తాం

**రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్**

**ఒకటిరెండు రోజుల్లో హైకమాండ్‌కు నివేదిక**

**హైదరాబాద్, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆనుకొని ఉన్న భూముల వివాదంపై ఎఐసిసి దృష్టిని సారించింది. సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా ఈ కేసు తీసుకోవడంతో ఎఐసిసి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీని రంగంలోకి దింపి వివాదం పరిష్కాదిశగా పావులు కదుపుతోన్నది. శనివారం హైదరాబాద్ చేరుకున్న మీనాక్షి నటరాజన్ పర్యావరణ వేత్తలతో ప్రజాసంఘాలతో చర్చించి ఏకపక్షంగా కాకుండా అందరి అభిప్రాయాలు తీసుకొంటామని తెలిపింది. అందరి వాదనలు వింటాం. ఎప్పుడు ఎవరితో మాట్లాడాలో అనే వివరాలు కూడా ప్రకటిస్తామని తెలిపారు. ప్రతిపక్షాల ఆరోపణలపై ప్రజలకు వాస్తవాలు వివరిస్తామని,కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూమి ప్రైవేట్ కబ్జాదారుల ఆక్రమణలోకి వెళ్ళకుండా మా ప్రభుత్వం కోర్టులో వాజ్యాలు వేసి సంరక్షించినదని ఎఐసిసి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌కు చేరుకున్న నటరాజన్ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబులతో ఆమె సమావేశమైనారు.గాంధీ భవన్‌లో ఎన్ ఎస్‌యుఐ విద్యార్థినాయకులతో ఏఐసీసీఇంచార్జ్ మీనాక్షినటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, సిడబ్ల్యుసి సభ్యులు వంశీచంద్ రెడ్డి, ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు వెంకటస్వామి తదితరుల సమావేశమైనారు. అంతకుముందు సచివాలయంలోని డిప్యూటీ సీఎం ఛాంబర్ లో మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబులతో సమావేశం అయిన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, వంశీచంద్ రెడ్డి తదితరులతో సమాలోచనలు జరిపారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీ వేశారని చెప్పారు. కమిటి సభ్యులతో ఈ అంశం చర్చించామని ఎవరికీ నష్టం కలుగకుండా వివాదం పరిష్కరిస్తామని వివరించారు. విద్యార్థుల అభ్యంతరాలు రాసిన లేఖలపైకూడా సమాచారం సేకరిస్తామని అన్నారు.
ప్రజలకు అన్ని విషయాలు తెలియజేస్తామని,ప్రజాసంఘాలు, అకాడమిక్ మేధావులు ఇతర అభిప్రాయాలు తెలుసుకొని ప్రతిపక్షాల ఆరోపణలు ఏంటో వాస్తావాలు ఏంటో ప్రజలకు తెలిపి ఆ నాలుగు వందల ఎకరాల భూములను సంరక్షణకు కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందని రాష్ట్రా అభివృద్ధి కోసం వినియోగిస్తుందని హామి ఇచ్చారు. కంచగచ్చిబౌలి భూముల వ్యవహారంలో అందరి అభిప్రాయాలు తీసుకొని ఒకటి రెండురోజుల్లో నేరుగా రాహుల్‌గాంధీకి నివేదిక సమర్పిస్తుందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

>> ఎడిషన్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలు చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపేచూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని మనకు అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశార్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయన్నారు. రాష్ట్రంలోని టైర్ 2, 3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామన్నారు. లాటిన్ అమెరికా, కరిబియన్ దేశాలకు, మనకు మధ్య అనేక సారూప్యతలున్నాయన్నారు. ఆయా దేశాలతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిఐబిఎఫ్ ప్రతినిధులు జోషి, చక్రవర్తి, డా.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన
# మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరపాలని అధికారులను ఆదేశించారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టసమయాల్లోను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందని అభిప్రాయపడ్డారు.
ఈ పండుగ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణతో మనలో ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు.ప్రతి ఒక్కరికి న్యాయం,సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని ఆమె ఆకాంక్షించారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# ఘనంగా బాబూజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**హైదరాబాద్ (స్టాఫ్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మాజీ ఉపప్రధాని, డా.బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం బషీర్‌బాగ్‌లోని ఆయన విగ్రహానికి ఎదుట ఘనంగా జరిగాయి. సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపి మల్లు రవి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ, వివిధ శాఖల అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగొని బాల్‌రాజ్‌గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మం త్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ప్రజలు జరుపుకుంటున్నారని చెప్పారు. ఆయన భారత స్వాతంత్య్ర సమర యోధుడని, కేంద్రంలో అనేక పదవులు చేపట్టి పదవులకే వన్నె తెచ్చారని కొనియాడారు. ఇందిరాగాంధీ నియంతృత్వ పాలనకు, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆయన కాంగ్రెస్ పార్టీని వదిలేసి జనతా పార్టీలో చేరారని, జనతా ప్రభుత్వం తరువాత ప్రధాన మంత్రి అయ్యే అవకాశం ఉన్నప్పటికి నాడు ఇందిరాగాంధీ అడ్డుపడి కాకుండా చేశారని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ దేశప్రజలు, దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆయన వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాల సాధన కోసం కృషి జరుగుతున్నదని జి.కిషన్‌రెడ్డి వివరించారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయవాదులు

# పురుషులపై తప్పుడు కేసులు అరికట్టాలి

## న్యాయవాదులు, న్యాయవిద్యార్థులు, సామాజిక కార్యకర్తల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పురుషులపై పెరిగిపోతున్న తప్పుడు కేసులను అరికట్టాలని, మహిళలతో సమానంగా పురుషులకు కూడా న్యాయం జరగాలని న్యాయవాదులు మామిడి వేణుమాధవ్, శేఖర్ భాషా తదితరులు డిమాండ్ చేశారు. శనివారం ధర్నాచౌక్‌లో పురుషుల కోసం హీటీమ్స్ నియమించాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కొందరు మహిళలు పెడుతున్న అక్రమకేసులను తట్టుకోలేక అనేక మంది పురుషులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పు మహిళలదైనా శిక్ష పురుషులకే వేస్తున్నారని, తప్పు చేయకపోయినా అనేక మంది పురుషులు శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురుషులకు కూడా న్యాయం జరగాలంటే హీటీమ్స్‌ని నియమించాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ హ్యూమన్‌రైట్స్ మరియు లోకాయుక్త న్యాయమూర్తుల పదవులు భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. హ్యూమన్‌రైట్స్ మరియు లోకాయుక్తలో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతం పరిష్కరించాలని, తెలంగాణలో పోలీస్ కంప్లైట్స్ అథారిటీ (పీసీఏ) పెట్టాలని, పోలీస్‌స్టేషన్‌లలో, జైళ్లల్లో సైకాలజిస్ట్‌లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు హాజరయ్యారు.

# భద్రాద్రి సీతమ్మకు బంగారు పట్టుచీర

## పది రోజులపాటు శ్రమించి నేసిన సిరిసిల్ల నేత కళాకారుడు

**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** శ్రీ రామనవమి పండుగను పురస్కరించుకుని ఓ యువ నేత కళాకారుడు పది రోజుల పాటు శ్రమించి సీతమ్మకు పట్టు చీరను నేశాడు. రాజన్న సిరిసిల జిల్లా కేంద్రం పరిధిలోని చంద్రంపేటకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ శ్రీ రామనవమి సందర్భంగా సీతారాములకు పట్టు వస్త్రాలతో పాటు ప్రత్యేకంగా సీతమ్మ కోసం బంగారు పట్టు చీరను రూపొందించాడు. చేనేత మగ్గంపై నేసిన వెల్ది హరిప్రసాద్ చీర నేయడానికి 10 రోజుల పాటు శ్రమించి చీర కొంగులో భద్రాద్రి ఆలయ మూల విరాట్ దేవతా మూర్తులను వచ్చే విధంగా తీర్చిదిద్దాడు. మరియు చీర కింది బార్డర్లో శంకు చక్ర నామాలు, హనుమంతుడు, గరత్మంతుడు వచ్చే విధంగా పొందు పర్చాడు. అలాగే చీర మొత్తం కూడా శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే అనే శ్లోకం 51 సారి వచ్చే విధంగా నేయడం విశేషం.
చీరెలో వన్ గ్రామ్ గోల్డ్ జరి పట్టుదారం ఉపయోగించి ఏడు గజాల చీరె ఎనిమిది వందల గ్రాములు ఉండేవిధంగా తయారుచేశాడు. స్వామి వారికి పట్టు పోగులతో పంచె, దోవతి, సీతమ్మకు గ్రాము బంగారం జరీతో చీరను నేశాడు. హరిప్రసాద్ తన సొంత డబ్బులు సుమారు 30 వేల రూపాయలు ఖర్చుపెట్టి చీరను తయారు చేశాడు. ఇలా దేవతామూర్తులకు అరుదైన చీరలు నేస్తూ పలువురు ప్రశంసలు అందుకుంటున్నాడు హరిప్రసాద్.
ఈ అరుదైన చీరలను ప్రభుత్వము కొనుగోలు చేసి దేవాదాయ శాఖకు అందించాలని మా చేనేత కలను ప్రోత్సహించాలని, ప్రతి సంవత్సరం సీతారాముల కల్యాణానికి మా సిరిసిల్ల నేతన్నకు పట్టు వస్త్రాలు నేసే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా హరిప్రసాద్ కోరాడు.
గత మూడు సంవత్సరాలుగా సీతారాముల కల్యాణానికి ప్రత్యేకమైన చీరలు నేస్తున్న హరి ప్రసాదును పలువురు అబినందిస్తున్నారు. ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా భద్రాద్రి సీత రాముల వారికి బంగారు పట్టు చీరతోపాటు పట్టు వస్త్రాలు అందించనున్నాడు.



చీరను చూపిస్తున్న నేత కళాకారుడు హరిప్రసాద్

# బాబూజగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## ఆరంఘర్‌లో ఘనంగా జయంతి వేడుకలు

## పాల్గొన్న ప్రజాప్రనిధులు, ప్రముఖులు



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులు

**హైదరాబాద్ (అత్తాపూర్), ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** బాబూ జగ్జీవన్‌రామ్ లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి ఊపిరి పోయాలని స్పికర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరంఘర్ చౌరస్తాలో రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్,జైరామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జీ కార్తీక్ రెడ్డి,తదితరులు హాజరై ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలు దేశానికి ఆదర్శమని కొనియాడారు. జయంతులు వర్ధంతుల సమయాల్లో మాత్రమే యువత వారిని గుర్తు పెట్టుకుని పూలమాలలు వేయడమే కాదని ఆయన ఆశయాలను అమలుపరుచుతున్నప్పుడే నిజమైన నివాళి అని అన్నారు. నేడు సమాజం స్వార్థపరులతో నిండిపోయిందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ తీరు మార్చుకొని మహనీయుల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి వ్యక్తికి అవకాశం వస్తుందని అందరూ మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. మహనీయులు దేశం కోసం పాటుపడకపోతే ఈరోజు మనమందరం స్వేచ్ఛ స్వాతంత్రాలను అనుభవించే వారం కాదని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ ,ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మద్దిలేటి మాదిగ,గడ్డం సామెల్,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంభాల రాజు,ఎడ్లకాడి చంద్ర శేఖర్,బర్ల సుమన్,కవ్వగూడెం గౌతమ్ బండారి సుదర్శన్, కోదూరి రాజు,ఆదిరాల రవి కుమార్,రగడం పల్లి శ్రావణ్ తదితరులు ఉన్నారు.

# నేడు ఉత్తరాఖండ్ వెళ్లనున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదివారం ఉత్తరాఖండ్ వెళ్లనున్నారు. కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7,8 తేదీల్లో జరగనున్న డెహ్రాడూన్ లో చింతన్ శివిర్ కార్యక్రమంచింతన్ శివిర్‌లో ఆమె పాల్గొనున్నారు.అన్ని రాష్ట్రాల సంక్షేమ శాఖల మంత్రులు పాల్గొనున్న ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలవుతున్న పథకాలు తదితర అంశాలపై మంత్రి సీతక్క ప్రసంగించనున్నారు. సామాజిక న్యాయ సాధనలో, ఆయా వర్గాల సాధికారతలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని మంత్రి సీతక్క ఈ సందర్భంగా కోరనున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సమన్వయంతో పని చేయడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి సీతక్క వివరించనున్నారు.

# వారి సిఫార్సులేఖలు ఇకపై ప్రత్యేకపోర్టల్‌లోనే

## పోర్టల్‌లో లేని లేఖలకు దర్శనాలు కుదరవు

## తెలంగాణ ప్రజాప్రతినిధులకు టిటిడి అధికారులు నూతన విధానం



**తిరుమల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే తెలం గాణ ప్రజలకు ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు సిఫార్సుచేసే లేఖలను ఇకపై ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేసి అప్‌లోడ్ చేయాలని టిటిడి సూచించింది. ఈ పోర్టల్‌ద్వారానే తెలంగాణకు చెందిన ఎంపిలు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు తమతమ సిఫార్సులేఖలను భక్తులకు ఇచ్చే విధానంలో మార్పుచేస్తూ టిటిడి తెలిపింది. ప్రజాప్రతినిధులు ఆ పోర్టల్‌ద్వారానే భక్తుల పేర్లతో సిఫార్సులేఖలు తయారుచేసి టిటిడికి ఆన్‌లైన్‌లోస్కాన్‌చేసి తరువాత అప్‌లోడ్ చేసి భక్తులకు అసలులేఖను అందజేయాలని సూచించింది. ఒక ప్రత్యేకమైన సమర్థమైన విధానం నెలకొంటుందని తెలిపారు. ఈ పోర్టల్‌లో నమోదైన లేఖలు మాత్రమే టిటిడి పరిశీలనలోనికి తీసుకుని భక్తులకు ఆయా ప్రాతిపదికన విఐపి బ్రేక్, ఎస్ఇడి దర్శనాల టిక్కెట్లు అనుమతులు మంజూరుచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ఈ పోర్టల్‌ను ఎలా ఉపయోగించాలనేది యూజర్‌గైడ్ కూడా అందుబాటులో ఉంచినట్లు టిటిడి అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణ ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలందించే వీలుకలుగుతుందన్నారు.

# టిటిడిలో ప్రక్షాళనతో భక్తులకు సంతృప్తికర సేవలు

## కరీంనగర్‌లో టిటిడి ఆలయ నిర్మాణానికి సహకరించండి

## ఛైర్మన్ బిఆర్ నాయుడుకు కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ



**తిరుమల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పదినెలల పాలనలో అభివృద్ధిదిశగా ముందుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కితాబిచ్చారు. హిందూ ధార్మికసంస్థ టిటిడిలో చేపట్టిన మార్పులతో ,కొన్ని మంచి పనులతో భక్తుల నుండి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని మంచి కార్యక్రమాలతో భక్తులు ఆనందం చెందుతున్నారన్నారు.టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు నాయకత్వంలో టిటిడిలో భక్తులంతా కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తూ తగిన కృషి జరుగుతోందని సంజయ్ లేఖలో పేర్కొన్నారు. కేంద్రమంత్రి హోదాలో బండి సంజయ్ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకు లేఖరాశారు. టిటిడి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆ లేఖలో తెలంగాణ కరీంనగర్‌లో రెండేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న టిటిడి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. దేశవ్యాప్తంగా ధర్మప్రచారంతోబాటు హిందూ దేవాలయాల నిర్మాణానికి టిటిడి చేస్తున్న కృషి నిరుపమానం అని కొనియాడారు. ధూప దీపనైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇదే రీతిలో కరీంనగర్‌లో 2023వ సంవత్సరంలోనే టిటిడి ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, అదే ఏడాది మేనెలలో 10 ఎకరాల స్థలంలో భూమిపూజ కూడా చేశారన్నారు. అక్కడ నిర్మించ తలపెట్టిన ఆలయం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదని, ఆలయ నిర్మాణం కోసం కరీంనగర్ సహా పొరుగు జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఆలయంపై దృష్టి సారించి పనులు పూర్తిచేయాలని బండి లేఖలో పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఆలయ నిర్మాణపనులు చేపట్టేలా చూడాలని కోరారు.

# నేడే సీతరాముల కల్యాణం చుద్దాము రారండి

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంతంలో అపర అయోధ్యగా పిలువబడుతున్న ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ఆలయంలో నేడు శ్రీరామనవమి సందర్భంగా ఈ ఇహలోక వైకుంఠంలో ఆకాశమంత పందిళ్లు వేసి, భూదేవంత పీటల మీద సీతరాముల కళ్యాణానికి ఆలయ ధర్మకర్తల మండలి, ఆలయ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సహకారంతో కన్నుల పండుగగా ఏర్పాట్లు చేసారు. ఎక్కడ చూసిన ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ప్రాంగణంలో మామిడి తోరణాలు, సప్తవర్ణాల పుష్పాల దండలతో ఆలయ కళ్యాణ మండపం దేదివ్యమానంగా వెలిగిపోతుంది. కళ్యాణ మహోత్సవానికి నాలుగు జిల్లాల నుండి రాములోరి భక్తులు 50వేల నుండి 60వేల వరకు వస్తారన్న అంచనాలతో ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం ఆదేశాల మేరకు హుజురాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్‌జీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు 200మంది పోలీసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఆలయానికి చుట్టుపక్కల వాహనాల పార్కింగులు ఏర్పాటు చేసారు. ఆలయానికి వచ్చే నాలుగు ప్రధాన రహదారులలో గట్టి పోలీస్ భద్రత ఏర్పాట్లు చేసారు. ఆలయ ప్రాంగణంలో లోపలికి వచ్చే వాహనాలకు మాత్రమే పరిమిత సంఖ్యలో వెహికిల్ పాస్‌లను అధికారులు విడుదల చేసారు. జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్‌కు పక్కనే ఏర్పాటు చేసారు. విఐపిలకు, వివిఐపిలకు పర్‌లాంగ్ దూరంలో ఉన్న వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేసారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ ప్రాంగణాన్ని శనివారం సాయంత్రం 4గంటల నుండే పోలీస్ అధికారులు వారి స్వాధీనంలోకి తీసుకున్నారు.

# రెండో భాషగా తెలుగును తప్పనిసరి చేయటం సరికాదు

## ధర్నాచౌక్‌లో నిరసన తెలిపిన విద్యార్థుల తల్లిదండ్రులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేయటం సరికాదని పలువురు విద్యార్థుల తల్లి తండ్రులు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఆదేశాలను నిరసిస్తూ శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో విద్యార్థులు తల్లితండ్రులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు మాట్లాడని నేపథ్యాల నుండి వచ్చిన వారిపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముందు నుండి తెలుగు లేకుండా ఇప్పుడు హఠాత్తుగా తెలుగు చేర్చటం వల్ల బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించటానికి తీవ్ర వత్తిడి ఎదుర్కోవలస వస్తుందని కొందరు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేసే ఆదేశాలను ప్రభుత్వం పునః పరిశీలించాలని వారు కోరారు. విద్యార్థులు వారికి ఇష్టమైన భాషను రెండో భాషగా ఎంచుకునే అవకాశం కల్పించాలని, తెలుగును దశలవారీగా తప్పనిసరి మూడవ భాషగా చేయాలని విజ్ఞప్తి చేశారు.




నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న తల్లిదండ్రులు

# కోదాడ పోలీస్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదం

## తృటిలో తప్పిన తప్పిన పెనుప్రమాదం

**కోదాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం మధ్యాహ్నం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బయట వ్యక్తులు చెత్తను తగలబెడుతున్న క్రమంలో స్టేషన్లో వివిధ నేరాలతో సీజ్ చేసిన కార్లకు చెత్తనుండి గాలికి వచ్చిన నిప్పురవ్వలు అంటుకోవడంతో కార్లకు మంటలు చెలరేగి కాలిపోయాయి. స్పందించిన పోలీసులు ఫైర్ సిబ్బందితో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు.వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలు అగ్నికి దగ్ధం అయినాయి.గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను కాల్చేందుకు నిప్పు పెట్టడంతో గాలి వాటానికి వాహనాలకు నిప్పు రవ్వలు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్టేషన్ యార్డులో ఉన్న మూడు ఆటోలు, ఒక సుమో, ఒక కారు, ఒక ట్రాలీ పాక్షికంగా దగ్ధమైనాయి. దీంతో టౌన్ పోలీసులు అగ్నిమాపక సిబ్బంది కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సమీపంలో పెట్రోల్‌బంక్ ఉండటం మంటలు అదుపులోకి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కొత్త తరహాలో నైజీరియన్ల డ్రగ్స్ దందాలు

## హవాలా మార్గంలో నగదు బదలీ

## ఇద్దరు నైజీరియన్ల సహా ముగ్గురి అరెస్టు

## మాదకద్రవ్యాలు, నగదు జప్తు



నైజీరియన్ల డ్రగ్స్ దందాల వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దేశంలో దశాబ్దాలుగా డ్రగ్స్ దందాలు సాగిస్తున్న నైజీరియన్లు రూటు మార్చారు. ఇప్పటి వరకు కస్టమర్ల నుంచి నేరుగా డబ్బులు తీసుకునే నైజీరియన్లు ఇప్పుడు తమకు అనుకూలంగా వుండే అమెరికన్లు, భారతీయుల బ్యాంకుల ఖాతాల నుంచి హవాలా మార్గం ద్వారా తమ దేశానికి మళ్లిస్తున్నారు. నైజీరియన్ల కొత్త తరహా డ్రగ్స్ దందాలపై నిఘా వుంచిన తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) ఇద్దరు నైజీరియన్లతో పాటు నగదు బదిలీ చేస్తున్న హైదరా బాద్‌కు చెందిన ఓ ఫోరెక్స్ ఏజెంట్‌ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 16.50 గ్రాముల కొకైన్, 52.29 గ్రాముల ఎండిఎం ఎతో పాటు 45 వేల రూపాయల నగ దు ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో డ్ర గ్స్ కట్టడికి ఏర్పాటైన టి.నాబ్ ఇందుకోసం అన్ని జిల్లాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు పోతుండడం తెలిసిందే. జంట నగరాలు, శివార్లలో డ్రగ్స్ దం దాలు ఎక్కువగా సాగుతుండడంతో ట్రై కమిషనరేట్ల పోలీసులు టి.నాబ్‌తో కలిసి స్మగ్లర్ల భరతం పడుతున్నారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్‌లోని ఉప్పర్‌పల్లిలో వుంటు న్న ఉగ్వు ఇకచుక్వు అలియాస్ ఎమ్మా, చుక్వు ఒగ్బొన్నా అలియాస్ బిగ్ జో అనే ఇద్దరూ నైజీరియన్లపై అనుమానం వచ్చి వీరిపై టి.నాబ్‌తో పాటు సైబరాబాద్ పోలీ సులు నిఘా వుంచగా వీరి గురించి సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఇద్దరు నైజీరియన్లు హైదరాబాద్‌తో పాటు బెంగళూరు సహా పలు నగరాలలో తమకు న మ్మకంగా వుండే కస్టమర్లకు వారు కోరిన డ్రగ్స్‌ను నైజీరియా సహా పలు విదేశాల నుంచి తెప్పించి అమ్ముతున్నారు. నైజీరియాల్లో వీరి తరపున మరో మహిళా స్మగ్లర్ డివైన్ ఎబుకా సుజి ఈ గోల్‌మాల్ నిర్వహిస్తోంది. ఇక ఉప్పర్‌పల్లిలో వుంటున్న ఇద్దరు నైజీరియన్లు తమ కస్టమర్లకు డ్రగ్స్ సరఫరా చేశాక వారి నుంచి నేరుగా నగదు తీసుకునే బదులు తాము సూచించిన బ్యాంకు ఖాతాలలో జమా చేయాలని కోరేవారు. ఈ ఖాతాలలో భారతీయులతో పాటు అమెరికన్లవి కూడా వున్నాయి. ఇలా ఈ బ్యాంకు ఖాతలలో జమా అవుతున్న నగదును హవాలా రూపంలో మలక్‌పేట్‌కు చెందిన ఫోరెక్స్ ఏజెంట్ మహమ్మద్ మతీన్ సిద్దిఖీ (విదేశాలకు నగదు బదిలీ చేసేవ్యాపారి) పంపుతున్నాడు. ఈ ముగ్గురు పోలీసులకు పట్టుబడగా కాగా ఈ ముఠాలో నైజీరియాకు చెందిన డివైన్ ఎబుకా సుజి, ఎజి యోనిల్ ఫ్రాంక్లిన్ ఉచెన, వీరికి హైదరాబాద్‌లో ఏజెంట్లుగా వుండడంతో పాటు బ్యాంకు ఖాతాలు సమకూరుస్తూ ఇతర వ్యవహారాలు చూసే లకిడికాపూల్‌కు చెందిన సయ్యద్ సొహైల్ అబ్దుల్ అజీజ్, టోలిచౌకికి చెందిన సయ్యద్ నసీర్ అహ్మద్, మల్లేపల్లికి చెందిన మహమ్మద్ అవైజ్, హాకీంపేట్‌కు చెందిన మహమ్మద్ మతీన్, రాజేంద్రనగర్‌కు చెందిన సయ్యద్ యూ సుఫ్ హాక్, అంబర్‌పేట్‌కు చెందిన ఆనంద్ జైన్, తిలక్‌నగర్‌కు చెందిన శాంతిలాల్ సురేష్ కుమార్ జైన్, ఉత్తం జైన్‌లు పరారీలో వున్నారు. కాగా పట్టుబడ్డ ముగ్గురి వ ద్ద 45 వేల రూపాయల నగదుతో పాటు 12.50 లక్షల రూపాయల విలువచేసే 16.50 గ్రాముల కొకైన్, 52.29 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్, ఎనిమిది సెల్‌ఫోన్లు, మూడు లాప్‌టాప్‌లు, రెండు పెన్ డ్రైవ్‌లు ఇంకొన్ని వస్తువులు లభ్యమయ్యాయి. ఈ కేసులో పట్టుబడ్డ ఇద్దరు నైజీరియన్లపై తాము నిఘా వుంచడం వల్ల హవాలా రా కెట్ వెలుగు చూసిందని ఆయన వెల్లడించారు. డ్రగ్స్ దందాలలో నగదు బదిలీకి అమెరికన్లతో పాటు భార తీయులు పలువురు తమ బ్యాంకు ఖాతాలను స్మగ్లర్లకు క మీషన్ కోసం ఇచ్చారని సందీప్ శాండిల్యా తెలిపారు. నైజీరియన్లకు సహకరించిన వారిని అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. గడచిన ఐదేళ్ల కాలంలో డ్రగ్స్ దందాలకు చెందిన కోట్ల రూపాయలు హవాలా మార్గంలో నైజీరియా సహా పలు విదేశాలకు వెళ్లిందని ఆయన తెలిపారు. కొన్నిసార్లు అమెరికాలో డ్రగ్స్ కొనే వారు నేరుగా నైజీరి యన్లకు పంపకుండా భారత్‌కు పంపి ఇక్కడి నుంచి తరలించినట్లు ఆయన తెలిపారు.

ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా
ఓడరేవులు, షిప్పింగ్ & జలమార్గాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
ఇరిగేషన్ సర్కిల్ ఆఫీస్ కాంప్లెక్స్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఎ.పి. పిన్: 520 002.
ఫోన్: 0866-2575123, ఇ-మెయిల్: dirvijayawada@iwai.gov.in, iwainw4@gamail.com
టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన
ఇ-టెండర్ నం: IWAI/VJA/NW-4/11/టెండర్లు/2024
ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (IWAI) ప్రాజెక్ట్‌ల అమలు, పర్యవేక్షణ & పనిచేయుటకు IWAI, విజయవాడకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అవసరమైన సాంకేతిక మానవ వనరుల సరఫరా మరియు విస్తరణకు వర్క్ కాంట్రాక్ట్ కొరకు అనుభవజ్ఞులైన, ప్రఖ్యాత మ్యాన్‌పవర్ సప్లై ఏజెన్సీల నుండి ఆన్‌లైన్ బిడ్లు/టెండర్లను ఆహ్వానిస్తుంది.
వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్‌ను మా వెబ్‌సైట్ 'www.iwai.nic.in' మరియు CPPP పోర్టల్ 'https://eprocure.gov.in/eprocure/app' నుండి 03.04.2025 నుండి 16.04.2025 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆన్‌లైన్ బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 16.04.2025 15.00 గంటల వరకు మరియు టెండర్ తెరచు తేదీ: 17.04.2025న 15.30 గంటలకు. ఆన్‌లైన్ బిడ్‌లు https://eprocure.gov.in/eprocure/app ద్వారా సమర్పించవలెను.
డైరెక్టర్

# ముందుకు సాగని ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనులు

నెలవెల్ల సతీష్‌కుమార్ రెడ్డి

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి) సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్న సంగతితెలిసిందే. ఇప్పటికి రెండు మృతదేహాలను బయటకు తీసి వారి సొంత గ్రామాలకు పంపించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా కూడా పంపించారు. కేంద్ర రాష్ట్ర,ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకిదింపి రెస్క్యూ చర్యలను ముమ్మరంచేసింది. అయితే వీరిజాడను పట్టుకోవటం అతిపెద్ద సవాల్‌గామారింది. సొరంగం లోపల నీళ్లు, బురద పేరుకుపోవటంతో ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడం అత్యంత క్లిష్టంగా మారిందని చెప్పవచ్చు. ఎస్ఎల్‌బిసి ప్రమాద ఘటనతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. దశాబ్దాలు గడుస్తున్నాప్రాజెక్ట్ పనులు మాత్రం పూర్తి కావటం లేదు. అసలు ఈ ప్రాజెక్ట్ స్వరూపం ఏంటి? సొరంగం అవసరం ఎందుకు? లాంటి అంశాలను ఒకసారి తెలుసుకుందాం.. ఎస్ఎల్‌బీసీ ( శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు) తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒకటి, ఈప్రాజెక్ట్ పూర్తి కోసం20ఏళ్లుగా ఎదురు చూపులు తప్పడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను వినియోగించుకుని నల్గొండ జిల్లాలో ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీటిని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక మొదలైన సాగునీటి ప్రాజెక్టుల జలయజ్ఞంలో భాగంగా ఎస్ఎల్‌బిసి కార్యరూపం దాల్చింది. మూడులక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో సుమారు రెండువేలకోట్ల అంచనాతో2007లో పనులు మొదలయ్యాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదంఇచ్చింది. ప్రాజెక్టుకు అప్పటి సీఎంవై.ఎస్. రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా 2007లో నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలయ్యాక నాలుగేళ్లకు పూర్తికావాల్సి ఉండాలి. కానీ ఇప్పటికీ పనులు మాత్రం పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులో 43.93 కిలోమీటర్ల సొరంగం (టన్నెల్)మార్గం నిర్మించడంకీలకమైనది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండు చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్,రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కాల్వలు తవ్వాల్సిన ప్రాంతమంతా నల్లమల రిజర్వు అటవీ ప్రాంతంలో ఉండడంతో ప్రాజెక్టు పట్టాలు ఎక్కడానికి ప్రతిబంధకంగా మారింది. దీంతో సొరంగ మార్గాల నిర్మాణాలకు



కార్యాచరణ రూపొందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సొరంగం ద్వారా నీటిని తీసుకుని నల్గొండ జిల్లా పరిధిలోని చందంపేట మండలం తెల్దేవర్ పల్లి వద్ద నీటిని బయటకు పోయడానికి మొత్తంగా సుమారు 44కిలోమీటర్ల మేర సొరంగం తవ్వాల్సిన అవసరం ఏర్పడింది. శ్రీశైలం వైపు ఇన్‌లెట్ 13.9కి.మీ నిడివిలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఔట్ లెట్‌కు 20.4 కిమీటర్ల నిడివిలో సొరంగాలు తవ్వాలి. దీనికికోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చింది.టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం)ను తెప్పించింది. ఇది రెండు సార్లు శ్రీశైలానికి భారీ వరదలు వచ్చిన సమయంలో నీటిలో మునిగిపోయి మర్మమతులకు గురైంది. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టును రూ.1925 కోట్ల అంచనాతో మొదలు పెడితే అదిప్పుడు రూ.4 వేలకోట్లను దాటిపోయింది. ఈప్రాజెక్ట్ పూర్తికోసంమరో 2వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. ఏళ్లతరబడిగా టన్నెల్ పనులు జరుగుతుండటంతో సమస్యలు పెరగటమే కాకుండా బడ్జెట్ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 2026 జూన్ లోపు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా మంత్రులతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ మధ్యనే పనులు మొదలైనట్లుగా నీటి పారుదలశాఖ అధికారులు చెబుతున్నారు.అంతలోనే టన్నెల్ ప్రమాదంజరిగింది. తెలంగాణలో సుదీర్ఘకాలంగా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును చెప్పుకోవచ్చు. దీని నిర్మాణానికి సుమారు 42 ఏళ్ల కిందట ఆలోచన మొదలుకాగా, 20 ఏళ్ల కిందట నిధుల ఆమోదంతో పనులు కొనసాగుతూ వస్తున్నాయి. దాదాపు 44 కిలోమీటర్ల మేర ఎందుకు సొరంగం తవ్వుతున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండుచోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన మొదటి సొరంగం (టన్నెల్1) 9.2 మీటర్ల వ్యాసంతో 43.93 కిలోమీటర్లు నిర్మించాల్సి ఉండగా 34.37 కిలోమీటర్లు పూర్తయినట్లుగా నీటిపారుదల శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి రెండు వైపుల నుంచి అంటే ఇన్‌లెట్, అవుట్‌లెట్ వైపు నుంచి పనులు చేసుకుంటూ వచ్చారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు చేపట్టి అచ్చంపేట మండలం మన్నెవారి పల్లి వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా 9.56 కిలోమీటర్ల టన్నెల్ నిర్మించాల్సి ఉంది. మరో సొరంగం (టన్నెల్ 2) 8.75 మీటర్ల వ్యాసంతో 7.13 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్దేవరపల్లి నుంచి నేరెడుగొమ్ము వరకు ఉంది. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకాల, ఉదయ సముద్రం రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా సుమా రు 30 టీఎంసీల నీటిని కృష్ణానది నుంచి తరలించాలనేది ప్రణాళిక. దీనిద్వారా నల్లగొండ,సూర్యాపేట, యాదాద్రి భువ నగిరి జిల్లాలోని నాలుగు లక్షలఎకరాలకు సాగునీరు అందిం చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నీటిని తరలించాలని నిర్ణయించారు. 2010 నాటికే పనులు పూర్తికావాల్సి ఉండగా, కొన సాగుతూ వచ్చాయి. ఈ విషయంపై తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్దన్ బీబీసీతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు ఉమ్మడి ఏపీలోనే 52 శాతం పనులుపూర్తయ్యాయి. ఆ తర్వాత గత పదిన్నరేళ్లలో 23శాతం పనులు అయ్యాయని చెప్పారు. ఈప్రాజెక్టు నుంచి నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైనపని. అనుమతులు లభించే పరిస్థితిలేదని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు గ్రావిటీ దృష్ట్యా కూడా టన్నెల్ ద్వారా నీటిని తరలించాలనేది ఎన్నో ఏళ్లనుంచి ఉన్న ప్రతి పాదన. ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత రూట్లో వన్యప్రాణి సంరక్షణ కేంద్రంఉంది. దీనివల్ల అటవీ,వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి ఎలాంటి ఆటంకం లేకుండా పనులుచేసుకోవచ్చని కేంద్ర పర్యా వరణశాఖ గతంలో అనుమతులు ఇచ్చింది. రక్షిత అటవీ ప్రాంతంకావడంతో మొదట్లో ప్రతిపాదించినప్పటి నుంచికూడా సొరంగం ద్వారానే నీటిని తరలించాలనే ప్రణాళిక ఉంది. 40 సంవత్సరాల కిందటే బీజం ఈ శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కిందటే బీజం పడింది. ఇప్పటివరకు ఆరుసార్లు ప్రాజెక్టు పూర్తికి గడువులు పొడిగించు కుంటూవచ్చారు. ప్రస్తుతం 2026 జూన్ లోపు పూర్తి చేయా లనేది లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇన్‌లెట్ వైపు టన్నెల్ నుంచి పెద్దఎత్తున సీపేజీ (ఊట) వస్తుండటంతో పనులు చేపట్టడం ఇబ్బందికరంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. డీవాటరింగ్, డీ సిల్టింగ్ చేసుకుంటూ పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టులో సీపేజీని నియంత్రించడం చాలా కష్టంతో కూడుకున్నది. ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో జరుగుతున్న పనుల్లో ఊట భారీగా ఉంటుంది. ఆ నీటిని తోడిపోస్తూ పనులు చేయడం సవాలుగా మారింది. ●

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు అంచనా మరో సారి కూడా పెంచింది. 2017లో రూ. 3,152 కోట్లకు అంచనా వ్యయం పెరగగా.. దాన్నిరూ.4,637 కోట్లకు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. నీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ)అనిల్ కుమార్ సారథ్యంలో ప్రభుత్వం ఓ కమిటీవేసింది.తిరిగిప్రాజెక్టు (సొరంగం) పనులు ప్రారంభించాలంటే సీపేజీ నివారణ, బోరింగ్ మెషిన్ బేరింగులు ఏర్పాటు చేయాల్సి ఉందని కమిటీ భావించింది. ఇందుకు ముందస్తుగా రూ.50కోట్లను నిర్మాణ సంస్థకు కేటాయించేందుకు ప్రతిపాదించింది. ఈ మేరకు నిరుడు ప్రభుత్వం నిధులు విడుదలచేసింది. అలాగే 2024-25 బడ్జెట్‌లో రూ.800కోట్లు ప్రభుత్వంకేటాయించింది. రెండేళ్లలో పూర్తి చేసేలా చర్యలు చేస్తామని నిరుడు జులైలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం నెలకు 300మీటర్ల చొప్పున టన్నెల్ తవ్వాలనేది నిర్మాణ సంస్థ ప్రణాళిక.దానికి తగ్గట్టుగా రెండు, రెండున్నరేళ్లలో ప్రాజెక్టు పూర్తవుతుందని ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో దోమలపెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ,నేవీ,సింగరేణి,కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగలకు చెందిన ఉన్నతాధికారుల బృందం సహాయక చర్యల్లోపాల్గొంటున్నారు. వీరితో పాటు 14మంది ర్యాట మైనర్స్‌ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితో పాటు, టన్నెల్‌లో ఉన్నవారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిఫ్పర్ డాగ్స్‌లను కూడా రప్పించారు. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మత్తులు చేప ట్టారు.టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీ యడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ఆదేశాలిచ్చారు.

# ఈ 'న్యాయం' ఏ సిరాతో?

ఉత్తరప్రదేశ్

ఎ.వి.వి ప్రసాద్

ఒక వ్యక్తి నేరం చేస్తే, చేసినట్లు సాక్ష్యాధారాలతో రుజువైతే ఆ వ్యక్తిని శిక్షించాలా! లేక అతడికి చెందిన కుటుంబ సభ్యులందరిని కూడా శిక్షించాలా? ఇప్పటి సంక్షుభిత సమాజంలో ఇదో పెద్ద ధర్మ సందేహం. చట్టాలకు, న్యాయానికి అతీతంగా 'సొంత న్యాయం' అమలు చేసే ప్రభుత్వాలు, రాజకీయ నేతలు ఉన్న చోట మరింత పెద్దగా వినిపించే 'ధర్మసంకటం'. ఈ కృత్రిమ న్యాయానికి అపోహాలు, ఆరోపణలే ఆధారాలు. ఇటువంటి అమానవీయ 'న్యాయా'నికేబుల్డోజర్‌న న్యాయం' అనే ముద్దుపేరు కూడా ఉంది. నేరస్తుడో కాదో తేలకుండానే ఆ ఆరోపణలకు గురైన వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం ఇటీవల చాలా చోట్ల కనిపిస్తున్న దృశ్యమే. ఈ మధ్య మీడియాలో వచ్చిన ఓ ఫొటో దేశంలో సున్నిత మనస్కులందరిని ఎంతో కలచివేసింది. ఉత్తరప్రదేశ్‌లో ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో భాగంగా బుల్డోజర్లు తమ పూరిల్లు వైపు దూసుకొస్తుండగా ఓ ఎనిమిదేళ్ల బాలిక ఇంట్లోంచి తన పుస్తకాలు తీసుకొని పరుగులు పెట్టిన విడియో, చిత్రం మీడియాలో హల్‌చల్ చేసే సరికి హృదయం ఉన్నవారంతా నోళ్లు నొక్కుకున్నారు. ఇంత అన్యాయమా? అంటూ మెటికలు విరిచారు. 'తప్పు తప్పు' అంటూ చీదరించుకొన్నారు. అది ఆక్రమణో, కాదో అది తేల్చడానికి కోర్టు ఏమంటుందో, చట్టం ఏం చెబుతుందో! అన్నీ వదిలేసి బుల్డోజర్‌ను పంపించేస్తే ఎలా? ఈ ప్రశ్నే అందరి నుంచి వ్యక్తమైంది. అలాగే ఒక వ్యక్తి ఏదో నేరం చేశాడని చెప్పి అతడు ఉండే ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం అదెక్కడి న్యాయం? నేరం చేసింది ఒక రైతే, ఇంటిని కూల్చివేయడం వల్ల అతడి కుటుంబ సభ్యులంతా నిలువనీడ కోల్పోతారు. అంటే నేరం ఒకరిది, శిక్ష మరో నలుగురికి అన్నమాట. ఇలా చేయమని ఏ 'క్రిమినల్ ప్రొసీజర్ కోడ్' చెబుతుంది? ఏ శిక్షా స్మృతిలో ఉంది. చెప్పనప్పుడు కొన్ని ప్రభుత్వాలు, కొందరు పోలీసులు అలా వ్యవహరిస్తే అది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమే అనుకోవాలి కదా! ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో ఇళ్ల కూల్చివేతపై గత మంగళవారం (1,ఏప్రిల్) సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ తీరు అమానుషమనీ, చట్టవిరుద్ధమనీ తీర్పు చెప్పింది. బాధిత కుటుంబాలకు ఆరు వారాల లోగా రూ. 10లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించింది. ప్రభుత్వ తీరు దిగ్భ్రాంతికి గురి చేసిందని అంటూ నివాస భవనాల కూల్చివేత ఒక ఫ్యాషన్ కాకూడదని హితవు పలికింది. బాధితులు కోర్టుకు వెళ్లి, విచారణలు జరిగి, నిజం నిరూపణ అయితే ఇలాంటి తీర్పులే వస్తాయి. కానీ కొందరు బాధితులకు న్యాయసహాయం కోరే అవకాశమైనా ఉండదు. మరి వారేం చేయాలి? బుల్డోజర్ల కింద చితికి పోవలసిందేనా? రాజకీయ నాయకుడుగా మారిన గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ ఇంటిని ప్రభుత్వం 2021లో బుల్డోజర్‌తో కూల్చివేసింది.



కూల్చివేతలు

అతడిపై వచ్చిన ఆరో పణలు న్యాయమో, అన్యాయమో చర్చించడం లేదు. అది కోర్టులు చేయవలసిన పని. కానీ ఒక లాయర్, ఒక ప్రొఫెసర్, మరో ఇద్దరు మహిళలు కూడా ఆ ఘటనలో నిర్వాసితులయ్యారు. వారికి అతీక్‌కు ఎలాంటి సంబంధం లేదు. తర్వాత అతీక్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అయితే అది వేరే విషయం. బాధితులందరూ విద్యావంతులు కావడంతో సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. చివరికి న్యాయం జరిగింది కానీ 'బుల్డోజర్ న్యాయం' ఆగుతుందా? అనేది మరో ధర్మసందేహం. నిజానికి ఈ బుల్డోజర్ జాఢ్యం ఇప్పుడు దేశమంతా కలకలం సృష్టిస్తోంది. అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు ఎవరైనా వ్యతిరేకమైతే వారి ఇళ్ల వైపు బుల్డోజర్లు కదులుతాయనే భయం కూడా పెరిగిపోతోంది. గుజరాత్, తర్వాత ఉత్తరప్రదేశ్, ఆ తర్వాత మహారాష్ట్ర, బీహార్ ఇలా.. అనేక రాష్ట్రాలలో ఈ బుల్డోజర్ ఉదంతాలు తరచుగా వెలుగు చూస్తూనే ఉన్నాయి. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ కైతే 'బుల్డోజర్ బాబా' అనే పేరు కూడా వచ్చేసింది. అటువంటి బాబాలు ఇప్పుడు చాలా రాష్ట్రాల్లోనే కనిపిస్తున్నారు. నేరాలకు శిక్షణా బుల్డోజర్లు ఉపయోగించడాన్ని సుప్రీంకోర్టు ఇంతకుముందు కూడా పలుమార్లు తప్పుపట్టింది. నిర్మాణరంగానికి పరిమితమైన సాధనాన్ని రాజకీయ ఆయుధంగా ప్రయోగించడం అమానుషమని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ కూడా గతంలో పలుమార్లు పేర్కొన్నారు.చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని కూడా ఆయన హితవు పలికారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రతవారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయనీ, వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు లేదనీ, ఓ కేసువిషయంలో ఆయన తీర్పుచెప్పారు. అనుమతి ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆ తీర్పులో ఆయన చెప్పారు. ఇటు ఇలాంటి తీర్పులు, విచారణలు జరుగుతూనే ఉన్నాయి. అటు బుల్డోజర్లు కూడా కదులుతూనే ఉన్నాయి. ఢిల్లీలోని జహంగీర్ పురి, మధ్యప్రదేశ్‌లోని ఖర్గోస్, బీహార్‌లోని పాట్నా, ఇంకా మరికొన్ని చోట్ల గతంలో సంచలనాత్మక కూల్చివేత ఘటనలు వెలుగు చూశాయి. నేరానికి తగిన శిక్షవిధించడం వేరు, కక్షసాధింపు చర్యవేరు. ఈ రెండింటి మధ్య వ్యత్యాసం చాలా ఉంది. కానీ ఆ రెండూ ఒక్కటే అనుకునేలా చేయడమే బాధాకరం. సమాజంలోని వ్యక్తులకు జీవించే, నివాసం ఉండే చట్టబద్ధమైన హక్కులకు గండికొడితే అశాంతి పెరిగిపోయి అల్లర్లకు దారితీయడం అనాగరికమే కదా! పాలకులు, అధికారులు ఆలోచించాలి. మానవహక్కుల ఉల్లంఘన ఏ కోణం నుంచి చూసినా అవాంఛనీయమే. బుల్డో జర్ న్యాయానికి ఎంత త్వరగా స్వస్తి పలికితే సమాజానికి అంత మంచిదని గ్రహించాలి. ప్రజాప్రతినిధులు ప్రజలయోగక్షేమాల కోసం పనిచేయాలి గాని వారిని మరింత సంక్షోభంలోకి నెట్టివేయకూడదు కదా! ●

# పుతిన్‌తో దోస్తీకి ట్రంప్ తహతహ!

అమెరికా

గన్ని మోహన్

ప్రపంచ దేశాల్లో ప్రకంపనలు సృష్టిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జాన్ ట్రంప్ సుంకాలుషురూ చేసారు. ఈక్రమంలో ఆయన మిత్ర దేశాలను సైతం వదలలేదన్నది తెలిసిందే. అసలు జనమే లేని పదికిపైగా దీవులపైనా ట్రంప్ యంత్రాంగం 10శాతం సుంకాలను ప్రకటించిందంటే ఎంతటి వాణిజ్యాపేక్ష కనిపిస్తున్నదో అర్థం అవుతుంది. ఈక్రమంలో భారత్‌పై కొంత మెతక వైఖరి చూపించినట్లు కనిపిస్తున్నా ఇతర ప్రపంచ దేశాలపై అమెరికా సుంకాలు విధించడం బహుశా ప్రపంచ చరిత్రలో ఇదే మొదటి సారేమోనని అనిపిస్తోంది. అన్నింటికంటే వింతగొలిపే అంశం ఏమిటంటే జనావాసాలులేని పది ద్వీపకల్ప దేశాలపైనా 10శాతం సుంకాలు విధించారంటే ట్రంప్ కార్యాచరణ మొత్తం ఆయన సన్నిహితుడు డోజ్ చీఫ్ ఎలాన్ మస్క్ మార్గదర్శకత్వంలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోతలతో దడపుట్టిస్తున్నమస్క్ వైఖరి రానురాను పాలనలో జోక్యం చేసుకుంటే భారీ ముప్పు తప్పదన్న సంకేతాలు ఉన్నప్పటికీ ట్రంప్ మాత్రం మస్క్ కనుసన్నల్లోనే కొనసాగుతున్నారు. అలాగే గడచిన వంద సంవత్సరాల చరిత్రలో అమెరికాను పాలించిన ఏ రిపబ్లికన్,డెమొక్రాట్ అధ్యక్షుడు కూడా ఇలాంటి సుంకాల కార్యాచరణ అమలు చేయలేదు. ఇప్పుడు అందరికీ భిన్నంగా వ్యవహరిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఈసుంకాలను ప్రకటించారు. అంతే కాకుండా యేయే దేశంపై ఎంతెంత వసూలు చేస్తామన్నది కూడా టేబుల్‌ను స్వయంగా ప్రదర్శించడం గమనార్హం. అన్నింటికంటే ఆశ్చర్యం కలిగించే అంశం ఏమిటంటే శాశ్వత శత్రువుగా కొనసాగుతున్న దేశాల్లో అత్యంత కీలకమైన రష్యాపై ఈ ట్రేడ్‌వార్‌లో ఎలాంటి సుంకాలు ప్రకటించకపోవడం గమనార్హం. ట్రంప్ ప్రకటించిన జాబితాలో పుతిన్‌కు మినహాయింపు నిచ్చారు.దీనికి వైట్‌హౌస్ వర్గాలుకూడా కొత్త భాష్యం చెపుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంపై మధ్యవర్తిత్వం వహించడం ఒకటి. మరోవైపు ఇప్పటికే రష్యాపై ఆంక్షలు కొనసాగుతున్నాయని అందువల్ల కొత్తగా విధించాల్సిన అత్యవసరం ఏమిలేదని పేర్కొంటున్నాయి. వినడానికి సర్దుబాటు ధోరణిగానే కనిపిస్తున్నా ట్రంప్ రెండోసారి ఎన్నికైనప్పటి నుంచి పుతిన్ దోస్తీ కోసం తహతహలాడిపోతున్నారన్నది సత్యం. అన్నింటికంటే భిన్నంగా ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు సిద్ధపడకపోతే రష్యా నుంచి వచ్చే చమురుపై అదనపు సుంకాలు ఉంటాయని కూడా హెచ్చరించిన ట్రంప్ అసలు రష్యా ప్రస్తావనే తీసుకురాలేదు.ఇప్పటికిప్పుడు జాబితాను చూస్తే చైనా, భారత్, జపాన్,యూరోపియన్ యూనియన్లు ఉన్నాయి. వీటితోపాటు రష్యా నుంచి కూడా కొన్ని దిగుమతులున్నాయి. బద్ధశతృవులుగా ఉన్నప్పటికీ రష్యా నుంచి అమెరికా మరింతగాఎక్కువ వాణిజ్యం చేస్తోంది. మారిషస్ లేదా బ్రూనే దేశాలకు సైతం సుంకాలు విధించిన ట్రంప్‌రష్యాను మినహాయించడం వెనుక అంతుబట్టని రహస్యం ఏమిటన్న అంశంపై



డొనాల్డ్ ట్రంప్

ఇప్పుడు ఆయన ప్రత్యర్థులు దుర్భిణీవేసి మరీ శోధిస్తున్నారు. యుద్ధం ఎదుర్కొంటున్న ఉక్రెయిన్‌పైనా అమెరికా 10శాతం సుంకాలువిధించింది. అటువంటిది రష్యాపై ఎందుకు విధించలేదన్న వాదన ఇప్పుడు అమెరికాలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో చర్చకు వచ్చింది. ఉక్రెయిన్‌తోపాటు రష్యా సమాఖ్య మాజీ దేశాలు ఉజ్బెకిస్థాన్, కజికిస్థాన్ వంటి వాటిపైనా ఈ ఆంక్షలుప్రకటించిన ట్రంప్ రష్యాను పక్కనపెట్టారు. యుద్ధం ముగించి శాంతి చర్చలకు రాకపోతే అమెరికాకు వచ్చే రష్యా దిగుమతులపై 25శాతం సుంకాలు అదనంగా విధిస్తామని హెచ్చరించారు.ఇప్పటికే ఉన్న సుంకాలకు అదనంగా ఈ సుంకాలుంటాయని కూడా చెప్పారు. అలా కాకూడదంటే నెలరోజుల లోపు రష్యా కాల్పుల విరమణకు సిద్ధం కావాలన్న షరతును కూడా విధించిన ట్రంప్ హఠాత్తుగా ఇలా మారిపోయాంరెందుకన్న ప్రశ్నలు ఇప్పుడు అన్నివర్గాలను చుట్టుముడుతున్నాయి. వాస్తవానికి ఎన్నికలైన మరుక్షణం నుంచీ ట్రంప్ పుతిన్ జపం చేయడం మనం చూస్తూనేఉన్నాం. పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, తనకు మంచి మిత్రుడని, తాను గంటసేపుపైగా పుతిన్‌తో మాట్లాడానని ఆయనే స్వయంగా తన సోషల్ మీడియా ట్రూత్‌లో నిజాలు వెల్లడించారు. అప్పటి నుంచి సమయం సందర్భం వచ్చినపుడల్లా పుతిన్‌ను వెనకేసుకు వస్తూనే ఉన్నారు. అయితే పుతిన్ మాత్రం ఏమాత్రం బెణకలేదు. సరికదా మరికొన్ని షరతులు విధిస్తూ అల్టీమేటం ఇచ్చారు. దీనితో ట్రంప్‌కు కోపం వచ్చినా ఉక్రెయిన్ కారణంగా కొంతమెతక వైఖరితోనే కొనసాగారు. మరీవిచిత్రం ఏమిటంటే అమెరికాను తరచూ హెచ్చరిస్తూ వస్తున్న నియంత కిమ్‌జాంగ్ ఉన్ దేశం ఉత్తర కొరియా కూడా ఈ జాబితాలో లేదు. బెలారస్,క్యూబాలపై ఆంక్షలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఈ ప్రతీకార సుంకాల జాబితాలోలేవు. ఇరాన్, సిరియాల్లో మాత్రం అధిక సుంకాల వత్తిడిని ఎదుర్కొంటున్నాయి.ప్రతీకార సుంకాల పరంగా ఇరాన్‌పై పదిశాతం, సిరియాపై 40 శాతం సుంకాలు విధించినట్లు ట్రంప్‌చెప్పుకొచ్చారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టక ముందు నుంచి ట్రంప్ చెపుతున్న కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం ప్రతీకార సుంకాలని ప్రకటించిన ట్రంప్ కెనడా ఇంధనంపై కొంతమేర తగ్గించారు. ముఖ్యంగా అమెరికాను ముందు నుంచీ కూడా నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు ఢీకొంటున్న చైనాపై ప్రతీకార సుంకాల రూపంలో మొత్తం 54 శాతం విధించారు. ఇప్పటికే 20శాతం సుంకాలు ఎదుర్కొంటున్న చైనా అక్రమ ఫెంటనిల్ సరఫరా చేస్తున్నదని నిర్ధారణ కావడంతో అదనంగా 34శాతం సుంకం విధించింది. దీనితో చైనాపై అమెరికా విధించే మొత్తం ప్రతీకార సుంకం 54 శాతానికి పెరిగింది. రష్యా పట్ల పుతిన్ అనుసరిస్తున్న వైఖరిని చూస్తుంటే అధ్యక్ష ఎన్నికల్లో రష్యా ప్రమేయం ఉందన్న డెమొక్రాట్ల వాదనకు మరింత బలం చేకూర్చేదిగా ఉంది. ప్రత్యర్థుల దాడులకు ఒక్క అమెరికా అధ్యక్షుడే జవాబుదారి కాక తప్పదు. ●

# 'ట్రంపరితనం'లో కొత్త పుంతలు!

బి.లలితానంద ప్రసాద్

అగ్రరాజ్యం అమెరికాను అభాసుపాలు గావించడంలో టెంపర్ ట్రంపు తన రెండవ టర్మ్‌లో అనుదినం కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఈరెండున్నర నెలలోనే యావత్ ప్రపంచానికి తన విరాట్ వికృతరూపం వివిధ రూపాల ప్రదర్శించారు. ఇకముందు ఎన్నెన్నో విధాల ప్రదర్శిస్తారనటంలో సందేహంలేదు.వివరణ చర్విత చరణం అవుతుంది. అయితే ప్రతిదీ ప్రపంచాన్ని అంతటినీ కకావికలు గావించేది, ప్రకంపనలు సృష్టించేది గావటం ఆయనకే ప్రత్యేకం. ఈ నడుమ ప్రతి సందర్భంలో మీడియాలో వచ్చే ఏకపక్ష వార్తలు, వ్యాఖ్యలు, సంపాదకీయాలు, కార్టూన్లు, చర్చోపచర్చలు వగైరాలు అన్ని ప్రతికూలంగానే ఉండడం గమనార్హం. అవి చాలావరకు వాస్తవాలే. వివరించాల్సిన అవసరం లేదు. అవన్నీ పచ్చినిజాలు కాబట్టి. ఇదే సందర్భంలో అనేకులు పూర్తిగా విస్మరించిన ట్రంప్ మరో పార్శ్వాన్ని కూడా తప్పక పరిగణలోకి తీసుకోవాలి. తద్వారానే నిష్పాక్షికంగా ఆయన్ని, ఆయనపాలన తీరును రాగద్వేషాలకు అతీతంగా, వాస్తవాల ప్రాతిపదికపై అంచనా వేయడానికి వీలవుతుంది. ఈ క్రమంలో ముందుగా గమనంలోకి తీసుకోవాల్సింది అతని ఎన్నికల ప్రణాళిక, వాగ్దానాలు. ప్రజాస్వామ్యంలో ఏ ఎన్నికైన నేతకైనా తొలి ప్రాధాన్యత తన పార్టీ ప్రణాళిక అమలుపరచడం. ఎన్నికలప్పుడు ఆయన ఇచ్చిన హామీలు, వాగ్దానాలు అమలుపరిచే ప్రయత్నాన్ని ఎవరైనాఎలా తప్పుపట్టగలరు?.అక్కడి ప్రజలు ఆయన్ని ఎన్నుకున్నది అందుకే కదా!.ఉదాహరణకి అక్రమ వలసదారుల తరలింపు. అందులో తప్పేముంది? అందుకు పాటించిన విధానం ఆమోదయోగ్యమైనది కాకపోవచ్చు. వీరి కారణంగా దేశీయంగా ఉద్యోగ అవకాశాలకు గండిపడి అక్కడే నిరుద్యోగుల బ్రతుకులు బజారుపాలు అవ్వడం నిజమేకదా!. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అక్కడ ప్రభుత్వ నేతగా ఆయనపై ఉంటుంది కదా!. ఆ బాధ్యత నెరవేర్చడం తప్పు ఎలా అవుతుంది?.ఇలాంటివే మిగతావి. అలాగే సుంకాలకు సంబంధించి ఏ దేశ పాలనాధినేత అయినా ముందుగా తన దేశ ప్రయోజనాలనే కదా చూసేది. ఈ ప్రక్రియలో ఎన్నికల వాగ్దానంలోనే చెప్పారు కదా! ఆయన సుంకాల గురించి తాను చేపట్టబోయే చర్యల గురించి. తన దేశీయ, విదేశీ వాణిజ్య, ఆర్థిక వ్యవస్థల్ని చక్కదిద్దుకునే, కాపాడుకోవడానికి తగిన చర్యలు గైకొనటం అందుకు సంబంధించిన విధానం నిర్ణయాలు తీసుకోవటం అన్నివైపుల నుండి ఆరోపిస్తున్నట్లు తప్పు ఎలాఅవుతుంది? ఏ దేశాన్ని ఆ దేశం తనని తాను కాపాడుకోకుంటే ఎవరు వచ్చి కాపాడతారు?. నిర్ణయాల పరిణామాలకి ప్రతిఫల సానుకూల, ప్రతికూలతలని తప్పక ఆయనతోపాటు ఆ దేశ ప్రజలు అనుభవిస్తారు.ఈ సందర్భంగా అమెరికా విదేశీ వాణిజ్యం అన్ని ఖండాల్లోని వివిధ దేశాల తోటి కలిగిన లోటు,మిగులు వస్తువులకు సంబంధించిన 2024 సంవత్సర యూఎస్ సెన్సెస్ బ్యూరో వారి గణాంకాలు దీనిని స్పష్టం చేస్తున్నాయి. ఇవి ఆయా దేశాలతో అమెరికా వాణిజ్యానికి సంబంధించిన గణాంకాలు అక్కడ వాస్తవ పరిస్థితులకు అద్దంపడతాయి. తూర్పు ఏషియా దేశాలైన చైనాతో 295 బిలియన్ డాలర్లు(బి.డా), తైవాన్తో 74 బి,డా, జపాన్తో 68 బి.డా, దక్షిణ కొరియా 66, థాయిలాండ్ 46, మలేషియా 25, ఇండోనేషియా 18, వియత్నాం 123 బిలియన్ డాలర్లు. ఒక్క హాంకాంగ్ 22 బి. డాలర్లు,ఆస్ట్రేలియా 18 బిలియన్ డాలర్లు మాత్రమే మిగులు. అతి పెద్ద ప్రాంతీయ భాగస్వామ్య దేశాలతోనూ అమెరికా వాణిజ్య లోటు గణనీయమైనది. లోటులో రెండో స్థానం గల మెక్సికోతో 172, కెనడాతో 63, మధ్యప్రాచ్యం/ ఆఫ్రికా/ సౌత్ ఏషియా దేశాలైన ఇజ్రాయిల్, ఇరాక్‌తోను లోటు వాణిజ్యమే. ఒక యూఏఈతో మాత్రం 19 బిలియన్ డాలర్లమిగులు. ఇండియా 46.ఇక యూరోప్ మధ్య ఆసియా, ప్రాంతీయ భాగస్వామ్య దేశాలతో లోటు స్విట్జర్‌ల్యాండ్తో 38, ఇటలీ 44, ఐర్లాండ్ 87, ఫ్రాన్స్ 16, జర్మనీ 85 బి. డా. అక్కడ ఒక్క నెదర్లాండ్తోనే 56 బి. డాలర్ల విదేశీ వాణిజ్య మిగులు. ఇంతటి తీవ్ర విదేశీ వస్తు వాణిజ్య లోటును అమెరికా తట్టుకోగలుగుతుంది అంటే కొంతమేరకైనా అక్కడి సర్వీస్ సెంటర్ ప్రాబల్యం




వలన మాత్రమే సాధ్యమవుతుంది. అయినప్పటికీ అక్కడ మొత్తం మీద 2024లో విదేశీ వాణిజ్యలోటు 918 బిలియన్ డాలర్లు. ఇలాంటి ఆర్థిక వాణిజ్య గడ్డు పరిస్థితులు సహజంగానే అక్కడ పాలకులపై వారి అధినేతపై విపరీతమైన ఒత్తిడి తెస్తాయి. పరిష్కార మార్గాలపై అన్వేషణకై నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. సంక్షోభాలు, విపత్కర పరిస్థితులలో నిర్ణయాలు కఠోరంగానే ఉంటూ ఉంటాయి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎంతటి అనివార్య కఠిన నిర్ణయాలు తీసుకున్నా అవి ఉభయ దేశాలలోని సామాన్య ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలకు ఏమాత్రం హాని కలిగించరాదు అనేది విస్మరించకూడదు. అసలు లోటు అంటేనే ఆ దేశీయులు విదేశీయుల వాస్తు సామాగ్రివిశేషంగా కొంటున్నారని. ప్రపంచంలో ఎక్కడ ఏ యుద్ధం ప్రారంభమైనా, జరిగినా,జరుగుతున్నా అందుకు ప్రత్యక్ష పరోక్షహస్తం అమెరికాదే అనేది బహిరంగ రహస్యం. అసలు అక్కడపాలన సాగించేది వెపన్స్‌లాబీ అంటుంటారు. పరస్పర యుద్ధాల్లో ఇరు పక్షాలకు ఆయుధాల సామాగ్రి సరఫరాచేసి తమ పబ్బం గడుపుకుంటూ తమాషాలు చూసే నైజం ఆ దేశానికి అనాదిగా వెన్నతో పెట్టిన విద్య. అయినప్పటికీ ఇంత చరిత్ర కలిగి తన ఎన్నికల సందర్భంగా దీర్ఘకాలంగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం తానుఎన్నికైన 24 గంటల లోపల ఆపుతాను అనటం ఎవరైనా ఊహించగలరా?. అలా అనడం, అన గలగటం ఒక్క ట్రంప్కేసాధ్యం. అందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. అవి ఎంతవరకు సఫలీకృతం అవుతాయనేది వేరే విషయం. యుద్ధాలు సమసిపోవాలని శాంతి వెల్లివిరియాలని ఆశించటం ఆ దేశపు అనాదిగా గల తాత్విక పునాదులు ఎరిగిన ఎవరైనా కలలోనైనా ఊహించగలరా?. అందులో పూర్తి నిజాయితీ ఎంత వరకు అన్నది ఆయన అంతరంగానికి తెలియాలి. పైగాఒక ప్రక్క గ్రీన్‌ల్యాండ్, గాజా, పనామా, ఉక్రెయిన్ ఖనిజ వన రులు లాంటి అనేకంపై కన్నేసి, పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై కలిపేస్తానని దాష్టికం చలాయిస్తూ ప్రవచనాలు ప్రబోధించడం ట్రంప్ నిజాయితీకి కొలబద్ద. అన్నింట అగ్రరాజ్యాన్ని ఢీకొనే చైనా సైతం ఈ విషయంలో తక్కువేమీ తినలేదు. చైనా కనీసం 18 దేశాలతో పేచీలు పెట్టుకుంది. ఇండియా సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు నిరంతరం ఆజ్యం పో స్తూనే ఉంది. 2027 కల్లా తైవాన్ను చేజిక్కించుకోవడానికి, ఏషియాలో అమెరికా దాని మిత్రరాజ్యాల ప్రాబల్యానికిగండి కొట్టాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం వేగంగా సైన్యాన్ని సన్నద్ధం చేస్తుంది. గత 12 సంవత్సరాలలో తన రక్షణ బడ్జెట్‌ను రెట్టింపుకు మించి పెంచటం ప్రపంచ ఆధి పత్యం కోసం చైనా ఎంతగా తహతహలాడుతుందో కళ్లకు కడుతుంది. పైపెచ్చు చైనా దాని చంకలోని పాకిస్తాన్ వలన భారత్‌కు రెండు వైపులా ప్రమాదకర పరిస్థితులు పొంచి ఉండడంతో ఇటీవల బడ్జెట్ కేటాయింపులు 9.53 శాతం పెంచక తప్పలేదు. మన ఆయుధాల ఆధునీకరణకు 1.48 లక్షలకోట్లు ప్రత్యేకిస్తే అందులో 75శాతం దేశీయంగా ఖర్చుచేయడానికి నిర్ణయించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో ఎలాంటి ప్రజలకు అలాంటి ప్రభుత్వాలు లభిస్తాయి అనేది నానుడి. అగ్రరాజ్యంగా ఎంతో ఖ్యాతిగాంచిన అమెరికాలో 75 ఏళ్ల పైబడిన వారు గత రెండు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నిక అవుతున్నప్పుడు అక్కడి మధ్య వయస్కులు, యువత, విద్యావంతుల, మేధావులకు రాజకీయాలలో ఎంతగా భాగస్వామ్యం ఉన్నదో, అది ఎటువంటి,ఎంతటి పురాతనప్రజాస్వామ్య దేశమో,వారి విజ్ఞత ఏపాటిదో తెలుపుతుంది. రాజకీయాలంటేనే ఎందుకు పనికిరాని వారికి చివరి అవకాశం అని ఎవరోఅన్నది బాగా వంట పట్టించుకున్నట్లు అనుదినం విశ్వవ్యాప్తంగా ఏరికోరి ఎంచుకున్న ప్రభుత్వాలు ప్రతి చోట ఎవరికి వారు తమదైన ప్రత్యేకతీరులో నిరూపి స్తూనే ఉన్నారు. మంచి చెడ్డలు ఆలోచించి దిశానిర్దేశం చేయగల నిజమైన ఆలోచనాపరులు పౌర సమాజం పోకడల గురించి పట్టించుకోకపోవటం వలన ఎందుకు కొరగానివారంతాఅన్ని చోట్ల రాణిస్తున్నారు. రాజకీయాలను వెనక నుండి నడిపేస్తూ, సంపాదన కోసం అర్రులుచాస్తున్నారు కానీ మానవాళి దైనందిన విపత్కర జీవనాన్ని, శ్రేయస్సును కాపాడగల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఫలితంగా మానవాళి అంతా అపరిమితంగా అవస్థల పాలవుతోంది అంతకంతకు అనుదినం.వీటినుండి విముక్తికివేయికళ్లతో నిరీక్షిస్తుంది అనుక్షణం.ఈనిరీక్షణ ఏనాటికైనా ఫలించేనా!?. ●



# వికసిత్ భారత్ దిశగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు

కొత్త పంబన్ బ్రిడ్జ్ – రామేశ్వరంలో నిర్మించిన భారతదేశపు మొట్టమొదటి నిలువుగా పైకి లేచే సముద్రం మీద బ్రిడ్జ్



**రాష్ట్రానికి సగర్వంగా సమర్పిస్తున్నాం**

## కొత్త పంబన్ బ్రిడ్జ్

- 2.08 కి.మీ. పొడవైన ఈ బ్రిడ్జ్ ద్వారా ప్రతి సంవత్సరం రామేశ్వరం సందర్శించే 25 లక్షల మంది పర్యాటకులకు ప్రయోజనం లభిస్తుంది
- అత్యాధునిక మెటీరియల్ మరియు తుప్పు-పట్టని సాంకేతికతతో నిర్మించబడింది
- 72.5 మీ. లిఫ్ట్ స్పాన్‌తో 17 మీ. అత్యధిక క్లియరెన్స్ అందించడం ద్వారా భారీ నౌకల ప్రయాణానికి అనుమతించి, సముద్ర కనెక్టివిటీపెంచుతుంది
- స్థానిక పర్యాటకానికి మరియు సోషియో-ఎకానమీ అభివృద్ధికి తోడ్పడుతుంది

**NH-332 మీద విల్లుపురం-పుదుచ్చేరి సెక్షన్‌లో 4-లైన్ల నిర్మాణం..**
**NH-32 మీద పూండియాకుప్పం-సట్టనాథపురం సెక్షన్‌లో 4-లైన్ల నిర్మాణం.**
**NH-36 మీద చోళపురం-తంజావూర్ సెక్షన్‌లో 4-లైన్ల నిర్మాణం.**

- విశాలమైన రోడ్లతో ట్రాఫిక్ లేని ప్రయాణంతో పాటు ప్రయాణ సమయం మరియు ఇంధన ఖర్చులు తగ్గుతాయి
- ప్రధాన పోర్టులు మరియు కీలక తీరప్రాంత జిల్లాల మధ్య అనుసంధానం పటిష్టమవుతుంది

**జెండా ఊపి ప్రారంభించేవారు**

## రామేశ్వరం మరియు తాంబరం (చెన్నై) మధ్య కొత్త రైలు

- తమిళనాడులోని డెల్టా ప్రాంతంలో కనెక్టివిటీ మెరుగవుతుంది, స్థానిక ఆర్థిక వ్యవస్థలు వృద్ధి చెందుతాయి
- మతపరమైన మరియు పర్యాటక గమ్యాలకు ప్రయాణ సదుపాయం మెరుగవుతుంది

**పునాది రాయి వేసి, ప్రారంభించేవారు**

## వాలాజాపేట/రాణీపేట-తమిళనాడు/ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని NH-40 సెక్షన్లో 4-లైన్ల నిర్మాణం

- ఆధ్యాత్మిక మరియు మెట్రోపాలిటిన్ నగరాల మధ్య వేగవంతమైన రోడ్డు కనెక్టివిటీ
- యాత్రికులు, పర్యాటకులు మరియు రోజువారీ ప్రయాణీకుల కోసం డైరెక్ట్ ప్రయాణ ఎంపిక

**రాష్ట్రానికి సమర్పిస్తున్నారు మరియు రూ.8500 కోట్లు విలువైన ప్రాజెక్టుల ప్రారంభానికి పునాదిరాయి వేస్తున్నారు**

# నరేంద్ర మోడీ

ప్రధాన మంత్రి

**కార్యక్రమంలో పాల్గొనే అతిథులు**

**ఆర్.ఎన్. రవి**
గవర్నర్, తమిళనాడు

**ఎం.కె. స్టాలిన్**
ముఖ్యమంత్రి, తమిళనాడు

**నితిన్ జైరామ్ గడ్కరీ**
కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవేల శాఖ మంత్రి

**అశ్వినీ వైష్ణవ్**
రైల్వేలు, సమాచార మరియు ప్రసార మరియు ఎలక్ట్రానిక్స్ మరియు సమాచారా సాంకేతికత శాఖ మంత్రి

**Dr.L.మురుగన్**
కేంద్ర సమాచార మరియు ప్రసార మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి

**తంగమ్ తెన్నరసు**
ఫైనాన్స్ మరియు పర్యావరణ మార్పు శాఖ మంత్రి, తమిళనాడు ప్రభుత్వం

**ఆర్. ఎస్. రాజకన్నప్పన్**
మిల్క్ అండ్ డయరీ డెవలప్‌మెంట్‌శాఖ మంత్రి, తమిళనాడు ప్రభుత్వం

ఆదివారం 6 ఏప్రిల్, 2025 | రామేశ్వరం, తమిళనాడు | మధ్యాహ్నం 12.45 గం.



# అణగారినవర్గాల హక్కుల కోసం బాబూజగ్జీవన్‌రాం అవిరళ పోరు



## నివాళులు అర్పించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రాం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

శనివారం బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దళితుల హక్కులను కాపాడుతూ, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా పాలన అందించారని అన్నారు. ఆయన తీసుకొచ్చిన గ్రీన్ రెవల్యూషన్ స్ఫూర్తిగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆయన ఒక గొప్ప విద్యావేత్త, సామాజిక స్పృహ కలిగిన మానవతావాది, పరిపాలనదక్షుడు, రచయిత, అభ్యుదయవాది అని అన్నారు. మొదటిసారిగా బిహార్ నుంచి శాసనసభ సభ్యుడిగా ఎన్నికై, ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించారన్నారు. నైతిక విలువలు కలిగిన నాయకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారన్నారు.

రక్షణశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ పాలనను వ్యతిరేకిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ అందరికీ సమాన హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ఆనాటి ఇందిరా గాంధీ హయాంలో ప్రజాహక్కులను కాలరాసి, సామాజిక ఉద్యమకారులను, పత్రికా విలేకరులను జైలులో పెట్టినప్పుడు ప్రజాహక్కులను కాలరాసిన కాంగ్రెసు పాలనను విభేదిస్తూ, స్వతహాగా రాజకీయ పార్టీని స్థాపించారని, ఆ పార్టీని జనతా పార్టీలో విలీనం చేసి ఉద్యమాన్ని విజయవంతంగా నడిపారన్నారు.

మొరార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్నపుడు ఉపప్రధానిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ హరీష్ బాబు, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారుశృతి, బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలపై మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఎంపి ఈటల

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబును ఎంపి ఈటల రాజేందర్ కలిసారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో ఉన్న పలు సమస్యలను ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. పేదవాళ్ళ అడ్డా, కొత్తగా పెరిగిన సిటి మల్కాజిగిరి అన్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, రోడ్లు లేవని, డబుల్ బెడ్ రూంలు కేటాయించినా వేరే వాళ్ళు ఉంటున్నారని, చెరువులు మురికి కూపాలుగా మారాయని అన్నారు. వీటిపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. హైడ్రా వచ్చాక చాలామంది బ్లాక్‌మెయిలర్స్ తయారయ్యి డబ్బులు వసూలు చేస్తున్నారు. అటువంటి వాటి మీద దృష్టి పెట్టాలని కోరాము. నిజమైన పేదలు ఇబ్బంది పడుతున్నారని, చిన్న చిన్న దేవాలయాలు కూడా దేవాదాయ శాఖ కిందకి తీసుకొచ్చారు దానివల్ల ఎదురవుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. డంప్ యార్డులు కూడా ఇబ్బంది పెడుతున్నాయి. సిటీకి నాలుగు వైపులా డంప్ యార్డులు పెట్టాలి, కానీ చెత్త అంతా బాలాజీ నగర్ పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. నగరంలో కాంట్రాక్ట్ పనులు చేసినవారికి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరాను. లేదంటే వారు పనులు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. తాను మంత్రిగా పనిచేసానని, సిస్టమ్ ఎలా పనిచేస్తుంది తెలుసునని, మంత్రులుగా సమస్యలు పరిష్కారం చేయాల్సిన బాధ్యత వారి మీద ఉంది. ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కోరినట్లు, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## డిజిపి కార్యాలయంలో ఘనంగా బాబూజగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దివంగత ఉప ప్రధాని బాబు జగజీవన్ రాం జయంతి వేడుకలు శనివారం నాడు డిజిపి కార్యాలంయలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగజీవన్ రాం చిత్ర పటానికి శాంతి భద్రతల అదనను డిజి మహేష్ భగవత్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ దేశ సుస్థిరత కోసం, బడుగుల బాగు కోసం బాబు జగజీవన్ రాం ఎంతో చేశారని అన్నారు. బాబు జగజీవన్ రాం గొప్ప స్వాతంత్ర యోధుడే కాకుండా అంతకు మించిన మానవతావాదిగా అందరి మన్నలను అందుకున్నారని మహేష్ భగవత్ తెలిపారు. ఉప ప్రధానిగా పనిచేయడంతో పాటు రక్షణ మంత్రిగా, దేశ నిర్మాణంలో ఎ నలేని సే వలు అందించిన ధీశాలిగా బాబు జగజీవన్ రాం చరిత్రలో నిలిచి పోతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిపి కార్యాలయ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## బుల్డోజర్లతో తెలంగాణ హక్కులు అణిచివేసిన బిఆర్ఎస్ పాలకులు

### ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బుల్డోజర్లతో తెలంగాణ హక్కులు అణిచివేసిన బిఆర్ఎస్ పాలకులని రాహుల్‌గాంధీ పేరు ఎత్తడానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు అర్హతలేదని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం సిఎల్‌పిలో ఆయన మాట్లాడుతూహరీష్ రావు నీ లేఖ పురాణం ఆపు అని సలహా ఇచ్చారు. పదేళ్ల పాటు ప్రతిపక్ష పార్టీలను, ప్రజా సంఘాలను, బుల్డోజ్ చేసింది మీరు కదా అని ఆయన నిలదీశారు. తెలంగాణ ప్రజల హక్కులపైకి బుల్డోజర్ల నడిపింది మీరేకదా అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను, ఆకాంక్షలపైన బుల్డోజర్లు నడిపించింది మీరు, ఉద్యోగాలు ఇవ్వకుండా తెలంగాణ యువత ఆశలపైన బుల్డోజర్లు నడిపింది మీరు అని రామచంద్రనాయక్ అన్నారు. పదేళ్లలో వేల ఎకరాలు అమ్ముకుని, లక్షల ఎకరాల్లో అడవులను మాయం చేసింది మీరే అంటూ ఆపాదించారు. నూరు ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లు హరీష్ రావు తీరు ఉంది ఇప్పుడు రాజ్యాంగం నుంచి గురించి మాట్లాడే నైతికత హరీష్ రావుకు ఉందా..? అంటూ ప్రశ్నించారు. పదేళ్లలో ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభాల పెట్టి పార్టీఫిరాయింపులకు పాల్పడింది హరీష్ రావు కాదా? అని అడిగారు. మా రాహుల్ గాంధీకి నువ్వు రాజ్యాంగం నుంచి ప్రజాస్వామ్య హక్కుల గురించి చెపుతావా? పదేళ్ల ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన మీ మామకు లేఖలు రాయిఅని సూచించారు. ప్రతిపక్ష నాయకుడి గా ప్రజల సొమ్ము జీతం గా తీసుకుని ఫామ్ హౌస్ లో ఎంజాయ్ చేస్తున్న మీ మామను ప్రజల్లోకి రమ్మని బహిరంగలేఖలు రాయి అని అన్నారు. అవినీతి డబ్బు తో సోషల్ మీడియాలో చేస్తున్న నీచ ఫేక్ ప్రచారాలు ఆపమని కేటీఆర్ కు లేఖలు రాయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం నడుపుతున్న రేవంత్ రెడ్డి పైన లేఖలు రాయడం హరీష్ రావు అవివేకానికి నిదర్శనం అని విమర్శించారు.

## డబ్బుల కోసం కన్నతల్లిని కడతేర్చిన కసాయి

**బీబీనగర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** డబ్బుల కోసం తాగిన మత్తులో కన్నతల్లిని కడతేర్చిన కొడుకు ఉదంతం బీబీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త



తండాలో జరిగింది. సీఐ యం.ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొత్త తండా గ్రామానికి చెందిన భానోతు మోజి(56) ను కన్న కొడుకు బానోతు శ్రీను శుక్రవారం రాత్రి తాగిన మత్తులో డబ్బుల కోసం గొడవపడి కొట్టి చంపినట్లు తెలిపారు. తేజావత్ హంకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడు బానోతు శ్రీనును అరెస్టు చేసి భువనగిరి కోర్టులో ప్రవేశపెట్టి జైలుకు తరలించినట్లు సీఐ యం. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## రాహుల్‌గాంధీకి లేఖలు రాసే నైతికత హరీశ్‌రావుకు లేదు

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణలో అభివృద్ధిపేరుతో విధ్వంసం సృష్టించి వెయ్యి ఎలుకలను తిన్న పిల్లి తీర్థ యాత్రలు చేసినట్లు గా హరీష్ రావు తీరు ఉందని, రాహుల్ గాంధీకి లేఖ రాసే నైతికత హరీశ్‌రావుకు లేదని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. సిఎల్‌పిలో శనివారం విలేఖరులతో మాట్లాడుతూ హరీష్ రావు లేఖలు చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదని సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల రాష్ట్రాన్ని దోచుకుని హరీష్ రావు ఇప్పుడు సుద్దపూస మాటలు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తుంటే హరీష్ రావు రాహుల్ గాంధీకి లేఖలు రాస్తు నీతి మాలిన చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు.

రాహుల్‌గాంధీకి, కేసీఆర్ కుటుంబానికి నక్కకు, నాగలోకానికి ఉన్న తేడా ఉందని పోల్చినారు. ప్రజా పాలనను చూసి కడుపు మండి , ఓర్వ లేక హరీష్ రావు, కేటీఆర్ నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు..అవినీతి డబ్బుతో సోషల్ మీడియా లో ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేయడమే వీరి పని అని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించినా బుద్ధి మారలేదని అన్నారు. హరీష్ రావు ఖబడ్దార్ తప్పుడు ప్రచారం మానుకోకపోతేప్రజలు బుద్ధి చెప్తారు జాగ్రత్తఅని అన్నారు.

## రాచకొండ పరిధిలో ఇద్దరు రౌడీలపై బహిష్కరణ వేటు

### కొత్వాల్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ



నగర బహిష్కరణకు గురైన ఇద్దరు రౌడీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చాలా ఏళ్ల తరువాత రౌడీలపై బహిష్కరణ వేటు పడింది. ఇంతకు ముందు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప లువురు రౌడీలతో పాటు ఒకరిద్దరు స్వాములపైనా వేటు పడడం తెలిసిందే. అయితే రాచకొండ పరిధిలో చాలా కాలం తరువాత ఇద్దరు రౌడీలను నగర బహిష్కరణ చేస్తూ పోలీసు కమిషనర్ గొట్టే సుధీర్ బాబు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇందులో యాదాద్రి జిల్లా భువనగిరికి చెందిన రాజేష్ అలియాస్ మెంటల్ రాజేష్ (33) , రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌కు చెందిన సురేందర్ అలియాస్ సూరి ఉరఫ్ మోహిన్ (21) వున్నారు. రాజేష్‌పై 19 కేసులుండగా ఇందులో నాలుగు హత్య కేసులున్నా యి. సూరిపై ఒక హత్య కేసుతో పాటు పలు ఇతర కేసులున్నాయి. వీరిద్దరు ఆయా ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగి స్తున్నట్లు ఫిర్యాదులు అందడం తో దీనిపై సంబంధిత పోలీసు స్టేషన్ల నుంచి సమాచారం తెప్పించుకున్న తరువాత ఇద్దరిపై సెక్షన్ 261 సిటీ యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ వేటు వేస్తూ కమిషన ర్ సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. నగర బహిష్కరణ వేటు పడడంతో ఇద్దరు రౌడీలు ఏడాది పాటు తాముండే ప్రాంతాలను వదిలి వెళ్లాల్సి వుంటుంది. ఎక్కడ వున్నామనేది స్థానిక పోలీసులతో పాటు అక్కడి పోలీసులకు సమాచారం ఇవ్వాల్సి వుంటుంది. ఏడాది వరకు తిరిగి సొంత ప్రాంతానికి రాకూడదు. ఒకవేళ వస్తే నేరు గా జైలుకు తరలిస్తారు. యేడాది తరువాత పోలీసులకు సమాచారం ఇచ్చిన తరువాతే రావాల్సి ఉంటుంది.

## పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు నేర్పించాలి

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను నేర్పించాలని, అప్పుడే సమాజాన్ని అర్థం చేసుకునే మంచి నాయకులు తయారవుతారని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం సన్ సిటీలోని గ్లెన్డేల్ అకాడమిలో నిర్వహించిన 'లీడర్ షిప్ డే 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కేవలం మార్కులు మాత్రమే జీవితం కాదని, తమకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రతిభ చూపేలా చిన్నారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యా యులను కోరారు.

ప్రతి చిన్నారిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని ఇతరులతో పోల్చి వారిపై ఒత్తిడి తేవొద్దన్నారు. అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థి దశలోనే గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాకారం చేసు కునేందుకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి రోజు కొత్త అంశాలను నేర్చుకునేందుకు ప్రయత్నిం చాలన్నారు. టెక్నాలజీ రోజురోజుకీ కొత్త పుంతలు తరుణంలో వినూత్నంగా ఆలోచించాలన్నారు. అన్ని రంగాల్లో మెరుగ్గా రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దు తామన్నారు. కార్య క్రమంలో జీఎస్‌జి డిప్యూటీ కంట్రీ డైరెక్టర్ అఫ్నీష్ సింగ్, గ్లెన్డేల్ గ్రూప్స్ డైరెక్టర్ మీనూ సలూజా, లైఫ్ కోచ్ అండ్ మెంటార్ డా.కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

### పిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ ఎదుగుతూ భారత రాజకీయాల్లో తనదైన ప్రాముఖ్యతను సంతరిం చుకున్నారని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గాంధీ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నివాళులు అర్పించారు. ఏఐసిసి సభ్యులు సంపత్ కుమార్ కూడా పాల్గొని నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా కులగణన చేసి సామాజిక సమానత్వంకు సామాజిక న్యాయంకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయన అన్నారు. ప్రతిపక్షాల అవాస్తవాలను అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని ఆయన కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూము లపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని ఆయన సూచించారు. హెచ్‌సియు లో ఏఐ టెక్నాలోజితో అసత్యాలను అనైతి కంగా సోషల్ మీడి యాలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాజీవ్ యువ వికాసంపై యువతకు అవనగాహన కల్పించాలని మహేష్ తెలిపారు. జైబాపు, జైబీమ్ జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రజలకు వివరించాలని కోరారు. కష్టపడి పార్టీ సంస్థాగత అభివృద్ధికి దోహదం చేసినవారికి పదవులు వస్తాయని ఆయన సూచించారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో యువత రాణించాలంటే ప్రజలతో సత్సా ంబంధాలు ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలి ఆయన కోరారు.

## సామాజిక న్యాయం, సాధికారత సమావేశంలో పాల్గొననున్న మంత్రి పొన్నం

### 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో చింతన్ శివిర్ సమావేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న సామాజిక న్యాయం సాధికారత సమావేశాల్లో రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. ఈ నెల 7, 8 తేదిల్లో డెహ్రాడూన్‌లో జరిగే చింతన్ శివిర్ కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నట్టు మంత్రి కార్యాలయం పేర్కొంది. సమావేశాల్లో పాల్గొనడానికి నేడు(ఆదివారం) మధ్యాహ్నం ఉత్తరాఖండ్ వెళ్లనున్నట్టు మంత్రి కార్యాలయం తెలిపింది. సామాజిక న్యాయం సాధికారతపై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అధ్యక్షతన ఈనెల 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో జరగనున్న చింతన్ శివిర్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. చింతన్ శివిర్‌లో పాల్గొననున్న దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చేసిన వెనుకబడిన తరగతుల, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన మంత్రులు రెండు రోజుల పాటు డెహ్రాడూన్‌లో జరగనున్న చింతన్ శివిర్‌లో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలు, వారి సంక్షేమం, అభివృద్ధి, దేశానికి దిక్సూచిగా కులగణన, బిసిలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాల్లో మాట్లాడనున్నారు.

చింతన్ శివిర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ శాఖల ద్వారా ఉన్న చట్టాలు, అమలు చేస్తున్న పథకాల్లో రాష్ట్రాలు, కేంద్రం కలిసి పని చేసే అంశంపై చర్చించనున్నారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, సీనియర్ సెటిజన్లు, ఆల్కాహాల్ వ్యసనం, మాదక ద్రవ్యాల దుర్వినియోగ బాధితులు, లింగ మార్పిడి వ్యక్తులు, యాచకులు, మాన్యువెల్ స్కావెంజర్స్, సంచార తెగలు, ఆర్థికంగా వెనుకబడిన వారు వైకల్యాలున్న వ్యక్తులు సమాజంలోని వివిధ విభాగాల ద్వారా సంక్షేమం కోసం వివిధ చట్టాలు పథకాల అమలుపై చింతన్ శివిర్ లో చర్చించి తగిన నిర్ణయాలు చేయనున్నారు.

## ఢిల్లీ గర్జనతో కేంద్రంలో మొదలైన వణుకు

### ఈ నెలాఖరు హైదరాబాద్‌లో జాతీయ బిసి ప్లీనరీ

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల



**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ బిల్లును కేంద్రం ఆమోదించాలని దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపట్టాలని ప్రధాన డిమాండ్లతో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరిగిన బీసీల పోరుగర్జన మహా ధర్నా ఊహించిన దాని కంటే ఎక్కువగా విజయ వంతమైందని బీసీ పోరుగర్జన ద్వారా కేంద్రం ప్రభుత్వానికి బీసీల తడాఖా చూపించామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీలో నిర్వహించిన బీసీల ఆందోళనతో దేశం మొత్తం బీసీల గొంతును వినిపించగలిగామని, అలాగే అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటి పైకి తీసుకు రాగలిగామని ఆయన తెలిపారు. పోరుగర్జన చూసి కేంద్ర ప్రభుత్వం బిసిలకు న్యాయం చేస్తారని భావిస్తే బీసీ డిమాండ్లు పరిష్కరించకపోగా ఎదురు దాడికి దిగడం చాలా బాధాకరమన్నారు.

ఇక బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉధృతం చేయడానికి ఏప్రిల్ చివరి వారంలో హైదరాబాదులో 29 రాష్ట్రాల ఓబిసి ప్రతినిధులతో బీసీల రాజకీయ ప్లీనరీ నిర్వహిస్తామని మే నెల రెండవ వారంలో హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో పది లక్షల మందితో బీసీల యుద్ధభేరి బహిరంగ సభను నిర్వహించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీలో జరిగిన బీసీల ఓరుగజన మహా ధర్నాకు 16 రాజకీయ పార్టీలు 18 రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులు 29 రాష్ట్రాల నుండి 32 మంది ఎంపీలు పాల్గొన్నారని బీసీ ఉద్యమ చరిత్రలోనే బీసీల మహా ధర్నాకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో రావడం చారిత్రాత్మకమని గతంలో ఈ విధంగా ఏ ముఖ్యమంత్రి హాజరు కాలేదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి గర్జన మహా ధర్నాకు రావడంతో దేశవ్యాప్తంగా బీసీల చర్చ తీవ్ర స్థాయికి వెళ్లిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిసి సంఘం నేతలు కనకాల శ్యాం, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, మహిళా విభాగం ప్రధానకార్యదర్శి స్వర్ణ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరశివార్లలో యువకునిపై హత్యాయత్నం

### రాళ్లతో మోది దారుణంగా దాడి చేసిన నిందితులు

### స్థానిక నేత చొరవతో ఆసుపత్రికి చేరిన బాధితుడు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలో అర్ధరాత్రి సమయానికి ముందు ఓ యువకునిపై హత్యాయత్నం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ళతో దారుణంగా మోది పరారుకాగా రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న బాధితుడిని గమనించిన స్థానికులు 108 అంబులెన్ ్స, పెట్రోలింగ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో తీవ్రంగా గాయపడ్డ యువకుడిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చగా ఐసియులో చికిత్స పొందుతున్న అతని పరిస్థితి కొంత విషమంగానే ఉంది. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెలగూడలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం రాత్రి సుమారు 10.40 గంటల సమయంలో జిల్లెలగూడ ప్రధాన రోడ్డులోని సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డి నివాసం ముందు ఉన్న రోడ్డుకు అవతలి వైపు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో రాళ్ళ దాడిలో తలకు తీవ్ర గాయమై రక్తమోడుతున్న ఓ యువకుడు కొట్టుమిట్టాడుతుండగా జరిగిన అలజడికి ఇంటి నుండి బయటకు వచ్చిన నరేందర్‌రెడ్డి 108కు, పెట్రోలింగ్‌కు సమాచారం ఇచ్చారు.

అంతకుముందు స్థానిక మీర్‌పేట్ పిఎస్‌కు ఓ మనిషిని కొద్ది సేపటి తర్వాత అక్కడికి చేరుకున్న సిబ్బంది బాధితుడిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. ఆ తర్వాత బాధితుడు మీర్‌పేట్‌కు చెందిన పెండ్యాల విష్ణు(35) గా గురి ్తంచారు. ప్రస్తుతం అతను ఉస్మా నియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**మాజీ జడ్పీటిసిపై పోలీసుల దురుసు ప్రవర్తన**

కాగా మానవతా దృక్పథంతో స ్పందించి బాధితుడి ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నించిన స్థానిక జిల్లెలగూడ గ్రామస్తుడైన సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డిపై మీర్‌పేట్ పోలీసులు ప్రవర్తించిన తీరు వివాదాస్పదమైంది. సంఘటన జరిగిన బాధితుడిని ఆసుపత్రికి తరలించిన తర్వాత వచ్చిన మీర్‌పేట్ పోలీసుల బృందం విచారణ జరుపుతున్న సమయంలో అనుచితంగా ప్రవర్తించడం విమర్శలకు దారి తీసింది. బాధితుడి సోదరుడు అక్కడే ఉండగా అప్రమత్తం చేస్తూ ఆసుపత్రికి వెళ్ళాలన్న నరేందర్‌రెడ్డిపై పోలీసులు ఆయనను అసభ్య పదజాలంతో దూషిస్తూ కాలర్ పట్టుకోవడం జరిగింది. దీంతో ఆయన సతీమణి జిల్లెలగూడ మాజీ సర్పంచ్ వనిత పోలీసులను నిలదీయంతో వారు వెనక్కి తగ్గారు.

**రాచకొండ కమీషనర్ సీరియస్.. విచారణకు ఆదేశం**

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఉదంతపై పోలీసుల తీరుపై విమర్శలు రావడం, స్థానికంగా పేరున్న సౌమ్యుడైన మాజీ జడ్పీటిసి నరేందర్‌రెడ్డిపై పోలీసులు ప్రవర్తించిన అనుచిత వైఖరి విషయమై రాచకొండ పోలీస్ కమీషనర్ దృష్టికి రావడంతో ఆయన సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసుల ప్రతిష్ట దిగజారే విధంగా జరిగిన ఘటపై విచారణకు ఆదేశించినట్లు సమాచారం. కాగా వనస్థలిపురం ఎసిపి కాశీరెడ్డి ఈ విషయమై విచారణ జరిపిస్తున్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

## హైదరాబాద్ సమీప ప్రాంతాల్లో గ్రామీణ ఉపాధి హామీ పనులు బంద్

### ఫ్యూచర్ సిటీ ఎఫెక్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి హామీ పథకం ఆగిపోయే ప్రమాదం నెలకొంది. ఆ గ్రామాలను మున్సిపాలిటీల్లో, ఫ్యూచర్ సిటీ అథారిటీలో కలపడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం గ్రామ పంచాయతీల్లోనే అమలు చేయాలి. ప్రభుత్వం యాచారం, కందుకూరు, కడ్తాల్, ఆమన్‌గల్, మహేశ్వరం మండలాల్లోని 76 గ్రామాలను ఫ్యూచర్ సిటీ అథారిటీగా చేసింది. అదే విధంగా మేడ్చల్ జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో కలిపింది. ఆయా గ్రామాల్లో ఏప్రిల్ నెల నుంచి ఉపాధి హామీ పథకం నిలిపేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నిర్ణయించారు. దీంతో ఆయా గ్రామాల్లో ఏప్రిల్ నుండి ఉపాధి హామీ పథకం ఆగిపోయింది. ఈ పథకం ఆగిపోతే పేదలకు ఇబ్బందులు వస్తాయని రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ప్రభుత్వానికి తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయం చూడాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద పేదలకు 100 రోజుల పని దొరుకుతుంది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఏపీలో ఉపాధి కూలీని రూ.300 నుంచి రూ.307లకు పెంచారు. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కూలి రేట్లు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో చాలామంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వర్షాధార పంటలు మాత్రమే పండుతాయి.

మిగిలిన రోజుల్లో పని ఉండదు. అందుకే ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఒక జాబ్ కార్డు ఇస్తారు. వ్యవసాయ పనులు లేనప్పుడు ఈ పథకం ఉపాధి కల్పించడంతో పేదలకు ఆర్థికంగా సహాయపడుతుంది. రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, యాచారం మండలాలు, మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట్, మూడుచింతలపల్లి మండలాల్లో ఈ పథకం ద్వారా చాలామంది లబ్ధి పొందుతున్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీలో కలిసిన 76 గ్రామాలను కొన్ని సంవత్సరాల పాటు గ్రామాలుగానే పరిగణిస్తే ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు పూర్తిగా హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నప్పటికీ నిర్మాణ అనుమతులు ఇచ్చేటప్పుడు మాత్రమే హెచ్ఎండిఏ అధికారులు తమ అధికారాలను ఉపయోగిస్తున్నారు. మిగిలిన సమయాల్లో ఆయా గ్రామాల పరిపాలనను పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలు చూసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

ఇదే విధానాన్ని కొనసాగిస్తే కందుకూరు మండలంలో 34 గ్రామాలు, యాచారంలో 24 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కొనసాగించవచ్చు అని వారు అంటున్నారు. ఏదేమైనా మాకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని ఆయా గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



సిఎం రేవంత్ వెళ్లే లబ్ధిదారుడి ఇల్లు

# నేడు భద్రాద్రికి సిఎం రేవంత్

## కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పణ

### సన్నబియ్యం పథకం లబ్ధిదారుని ఇంట సిఎం భోజనం

**భద్రాచలం, ప్రభాతవార్త :** సుదీర్ఘకాలం తరువాత శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావడానికి ముఖ్యమంత్రి పర్యటన ఖరారైంది. ఉదయం 8.45 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 10 గంటలకు ఐటీసీ పీఎం పీడీ హెలిప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. 10.30 గంటల వరకు ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించి అనంతరం 10.40 గంటలకు రామాలయం చేరుకుని స్వామివారిని దర్శించుకుంటారు. అక్కడ నుంచి 11 గంటలకు రామయ్య కళ్యాణం నిర్వ హించే మిథిలాస్టేడియంకు చేరుకుని ముత్యాలతలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించి 12.30 గంటలవరకు కళ్యాణమహోత్సవ ఘట్టంలో పాల్గొంటారు.

**సన్నబియ్యం పథకం లబ్ధిదారుని ఇంట సిఎం భోజనం**

రామయ్య కళ్యాణ మండపం నుంచి రోడ్డు మార్గం ద్వారా నేరుగా బూర్గంపహాడ్ మండలం సారపాక సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట 12.35 గంటలకు భోజన కార్యక్రమంకు హాజరవుతారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సంక్షేమ పథకాల్లో రేషన్‌కార్డులో ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం పథకం ఒకటి. ఇట్టి పథకం ద్వారా ప్రతి లబ్ధిదారుడు తినడానికి ఉపయోగపడే సన్నబియ్యాన్ని ఒక కుటుంబసభ్యుడికే ఆరు కేజీల చొప్పున సరఫరా చేస్తుంది. 1.10 నిమిషాలకు భోజన కార్యక్రమం ముగించుకుని 1.10కు ఐటీసీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అనంతరం 2.15 నిమిషాలకు ఐటీసీలోని హెలిప్యాడ్ వద్ద నుంచి బయలు దేరి 3.30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.

# వేగంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఫేజ్-1, ఫేజ్ -3పనులు వేగంగా పూర్తిచేసి డిసెంబర్ 2025 నాటికి 50 టిఎంసిల నీటిని ఒడిసి పట్టాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లక్ష్యం నిర్దేశించారు. శనివారం బిఆర్అంబేద్కర్ సెక్రటేరియట్‌లో ఆయన ప్రభుత్వ సలహాదారు, ఇతర ముఖ్య ఇంజనీర్లతో సమావేశమైనారు. కరివేన, నార్లపూర్,ఏదుల్లా మధ్య కాలువ పనులు 2025 అక్టోబర్ నాటి పూర్తిచేయాలని ఉత్తమ్ దిశను నిర్దేశించారు.నార్లపూర్ రిజర్వాయర్‌లో 6.4 టిఎంసిలు, ఏదుల్లాలో 6.55టిఎంసిలు,వట్టేంలలో 16.70టిఎంసిలు, కరివేనలో 19.01టిఎంసిలు 2025డిసెంబర్ వరకు నింపాలని మొత్తంగా 50టిఎంసిలునీటిని సాగుతాగునీటికోసం రిజర్వాయర్‌లో స్థిరీకరణ చేయల్సి ఉంటుందని అధికారులకు ఉద్బోదించారు.వట్టెంల,యేదుల్లా, నార్లాపూర్ పంపుహౌజ్‌ల వద్ద 400 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణంకురూ262కోట్లు విడుదల చేశామని తెలిపారు.జులైలో డ్రైరన్ చేయాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. జూరాల ప్రియదర్శినిలో పూడిక తీసి దాని నీటిసామర్థ్యం నిల్వను 12టిఎంసిలకు పెంచాల్సి న అవసరం ఉందని సూచించారు.

# బాబూజగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవి: బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 5:** స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. చిన్ననాటి నుంచే సామాజిక వివక్షను ఎదుర్కొన్నారని, వర్ణ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని తెలిపారు.దేశ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్న బాబు జగ్జీవన్ రామ్,అనంతర స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, టెలి కమ్యూనికేషన్స్, వ్యవసాయం, దేశ రక్షణ వంటి శాఖలకు వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.వివక్ష రహిత సమాజం కోసం, సామాజిక న్యాయం కోసం వారి సేవలను గుర్తించిన దేశ ప్రజలు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సమతా దివస్‌గా జరుపుకోవడం, జాతి కోసం వారు చేసిన సేవలకు దర్పణంగా నిలుస్తుందని అన్నారు. వారి కార్యాచరణ నేటికీ ఆదర్శనీయమని, అంటరానితనం అనే దురాచారం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసిననాడే, డాక్టర్ బాబు రామ్‌కి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ తెలిపారు.

# శ్రీరామనవమి సందర్భంగా నేడు శోభాయాత్ర

## పశ్చిమ, మధ్య, తూర్పు మండలాల్లో భారీ భద్రత.. డ్రోన్ల ద్వారా పహారా

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** శ్రీరామ నవమి సందర్భంగా ప్రతీయేటా హైదరాబాద్‌లో జరిగే శోభా యాత్రకు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేబట్టారు. ఆ దివారం నాడు ముందుగా నిర్ణయించిన ప్రాంతాల మీదుగానే ఈ యాత్ర కొనసాగాలని గతంలో హైకోర్టు ఆదేశించిన దరిమిలా అందుకు తగినట్లుగానే యాత్రను చేబ డతామని నిర్వాహకులు పోలీసులకు హామీ ఇవ్వగా ఇందుకోసం పశ్చిమ, మధ్య, తూర్పు మండలాలలో యాత్ర కొనసాగే రహదారులపై బందోబస్తు చేబట్టారు. శోభా యాత్ర పశ్చిమ మండల పరిధిలోని మంగల్‌హాట్‌లో గల సీతారాం బాగ్‌లో వున్న సీతారామాంజనేయ ఆలయం నుంచి మొదలవుతుంది. మధ్యాహ్నాం ఒంటి గంట లేదా రెండు గంటల మధ్య ఈ యాత్ర ప్రారంభమవుతుంది. అనంతరం బోయిగూడ కమాన్, మంగల్‌హాట్ పోలీసు స్టేషన్, ధూల్‌పేట్, పురానాపూల్‌లోని గాంధీ విగ్ర హం, జుమ్మెరాత్ బజార్, ముస్లింజంగ్‌పూల్ బ్రిడ్జి, షా..ఇనాయత్ గంజ్ పోలీసు స్టేషన్, బేగంబజార్ ఛత్రి, సిద్దంబజార్, సిద్దంబజార్ చౌరస్తా, శంకర్ షేర్ హోటల్, పుత్లిబౌలి చౌరస్తా, కోఠిలోని ఆంధ్రా బ్యాంక్ చౌరస్తా,, కోఠిలోని మెటర్నిటీ ఆసుపత్రి మీదుగా సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్ టేక్డీ వద్ద గల హనుమాన్ వ్యాయాం శా ల వద్ద రాత్రి తొమ్మిది లేదా పది గంటల సమయంలో ముగుస్తుంది. ఇక్కడ వున్న పాఠశాల మైదానంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమంతో శోభా యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బిజెపి నాయకులతో పాటు సంఘ్ పరివార్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారు. పదివేల మందికి పైగా పాల్గొనే వీలున్న ఈ యాత్రలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. యాత్ర సాగే ప్రాంతాలలో సిసి టివిల ద్వారా భద్రతను పర్యవేక్షించనున్నారు. దీంతో పాటు డ్రోన్ల ద్వారా బందోబస్తును పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.

**ఉన్నతాధికారులతో కొత్వాల్ ఆనంద్ సమీక్ష**

ఇదిలాఉండగా ఆదివారం జరగనున్న శ్రీరామ నవమి శోభా యాత్ర సందర్భంగా శాంతి భద్రతల పరిస్థితులపై సిటీ కొత్వాల్ ఆనంద్ ఇప్పటికే పలుమార్లు స మీక్షించారు. శోభా యాత్రలో ఎక్కడా చిన్నపాటి ఘటనలు కూడా జరగవద్దని ఆయా ప్రాంతాల పోలీసులను ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని ఆయన కోరారు.

# రేషన్‌షాపుల వద్ద ప్రధాని ఫొటో పెట్టాల్సిందే

## అట్టడుగువర్గాల ఆణిముత్యం జగ్జీవన్‌రాం

### కేంద్రమంత్రి హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** అట్టడుగువర్గాల ఆణిముత్యం జగ్జీవన్‌రాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అన్నారు. జగ్జీవన్‌రాం ఆశయాల సాధనకు కృషి చేస్తున్న మోడీ ప్రభుత్వం అన్నారు. అంబేద్కర్ నుండి జగ్జీవన్‌రాం వరకు అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానించి మంత్రి పదవికి రాజీనామా చేయించిన పార్టీ కాంగ్రెస్ అని, అంబేద్కర్‌పై కుట్రలు చేసి ఓడించిన పార్టీ కూడా కాంగ్రెస్ అన్నారు. డూప్లికేట్ గాంధీలకు భారతరత్న ఇచ్చిన కాంగ్రెస్ పాలకులు అంబేద్కర్ ను మాత్రం విస్మరించారన్నారు. ఇందిరాగాంధీ తరువాత దేశాన్ని పాలించే సత్తా బాబూ జగ్జీవన్ రాంకు ఉంది కానీ, దళితుడైన జగ్జీవన్‌రాంకు ప్రధాని ఇవ్వకుండా ఎమర్జెన్సీ పెట్టి అరాచకం సృష్టించిన నేత ఇందిరాగాంధీ అన్నారు. తెలంగాణలోని రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తోంది మోడీ బియ్యమేనని, రేషన్ బియ్యం ఉచితంగా అందిస్తున్న తమ ప్రభుత్వమే అన్నారు.అయినప్పటికీ సన్న బియ్యం పేరుతో కాంగ్రెస్ తామే సొంతంగా పంపిణీ చేస్తున్నట్లు డ్రామాలాడుతుందన్నారు. వీధినాటాలడే కళాకారులను మైమరపించేలా కాంగ్రెస్ నేతల డ్రామాలాడుతున్నా రన్నారు. వడ్ల కొనుగోలు పేరుతో ప్రతి సీజన్‌కు సగటున రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని, ఈ లెక్కన యేటా సగటున రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుంద న్నారు. బిజెపి కార్యకర్తలు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటోలు పెడితే చించి వేయించడం ఎంత వరకు కరెక్ట్? అన్నారు.ప్రధాని ఫొటో పెడితే మీకున్న అభ్యంతరం ఏమిటని, తక్షణమే రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో పెట్టాల్సి ందేనన్నారు. బియ్యం తీసుకుంటున్న పేదల ఇండ్ల వద్దకు వెళ్లి భోజనం చేసి సమస్యలు తెలుసుకోవాలని బిజెపి మండలాధ్యక్షులకు పిలుపు నిస్తున్నానని అన్నారు. హెచ్‌సియు భూముల విషయంలో కాంగ్రెస్ అమానుషంగా వ్యవహరించిందన్నారు.

ప్రభుత్వ తీరును వ్యతిరేకించిన యూనివర్సిటీ స్కాలర్ రోహిత్ పై దాడి చేసి జైలుకు పంపుతారా? అన్నారు. హైదరా బాద్ ఆదాయాన్ని ఆదిలాబాద్‌లో ఖర్చు పెడితే లేని తప్పు వెనుకబడిన ప్రాంతాలకు కేంద్రం ఖర్చు చేస్తే తప్పేంది? అన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ మజ్లిస్ పార్టీకి, దేశభక్తిగల బిజెపి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటీపడి హైదరాబాద్‌ను మజ్లిస్‌కు అప్పగించేందుకు సిద్ధమయ్యాయన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే అన్నారు.

డీలిమిటేషన్ పేరుతో రెండు పార్టీలు కలిసే చెన్నైయ్ మీటింగ్‌లో పాల్గొన్నాయని, త్వరలో రెండు పార్టీలు కలిసి ఇదే అంశంపై హైదరాబాద్‌లో బహిరంగ సభ పెడుతున్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బిఆర్ ఎస్ కలిసే మజ్లిస్‌కు మద్దతిస్తు న్నాయన్నారు.

**హిందూ బంధువులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



శనివారం బాబూజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

మహోత్సవ పర్వదినమైన శ్రీరామ నవమిని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని పేర్కొన్నారు. ధర్మబద్ధ పాలనను కొనసాగించడమే కాకుండా కష్టనష్టాలు ఎదురైనా మనసావాచా జీవిత పర్యంతం ధర్మాన్ని ఆచ రించి భావితరాలకు తన జీవితాన్ని ఆదర్శప్రాయం చేసిన దైవ స్వరూపుడు శ్రీరాముడు అని కొనియాడారు.



# నేడు శ్రీరామనవమి

## ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### భారీసంఖ్యలో భద్రాద్రికి చేరుకుంటున్న భక్తులు

### శనివారం సందడిగా ఎదుర్కోలు ఉత్సవం

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరగనుంది. రామయ్య కళ్యాణం కోసం భద్రాద్రి అంగరంగవైభవంగా ముస్తాబైంది. రామాలయంలో మూలవరులకు ఏకంతంగా తిరుకళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారి సన్నిధి నుంచి మంగళవాయిద్యాలతో మిథిలా కళ్యాణ మండపంనకు ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకుని వస్తారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు కళ్యాణ క్రతువు జరుగుతుంది. అభిజిత్ లగ్నంలో శ్రీసీతారాముల కళ్యాణం లో భాగంగా మాంగళ్య ధారణ జరగనుంది. సుమారు 40వేల మంది భక్తులు ప్రత్యక్షంగా కళ్యాణం వీక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు రాకతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా సుమారు 2వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. రాములోరి, సీతమ్మ కళ్యాణ శుభముహూర్తం శ్రీరామనవమి సందర్భంగా మహాద్భుతఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇప్పటికే భద్రాద్రికి చేరుకున్నారు. ఆదివారం ఉదయానికి భక్తుల రాక మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తు న్నాయి. శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచే రామాలయం విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. కళ్యాణం వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్కగా అలకరించారు. కళ్యాణాన్ని కన్నులారా చూసి తరించే భక్తులకు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడకుండా మునుపెన్నడూ లేని విధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో ఫాగ్‌మిస్ట్ (చల్లని మంచుపొగ)ను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించారు. అంతేకాకుండా సెక్టార్‌లలో కూలర్‌లు, ఫ్యాన్‌లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భక్తులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందు బాటులో ఉంచుతున్నట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా స్వామి వారి తలంబ్రాలు 200ల క్వింటాలను విక్రయించేందుకు 80 క్వింటర్లు, లడ్డూ ప్రసాదాలను 19 క్వింటర్లను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు.

**ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం**

రాములోరి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలతో ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధికి చేరుకుంటారు. రాములోరి కళ్యాణ క్రతువును నిర్వహించే మిథిలాస్టేడియంలో వేదపండితుల చేతులమీదుగా ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. నేడు సీఎం రాక సందర్భంగా రాష్ట్రానికి చెందిన అనేకమంది మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు అధికారులు తెలియజేశారు. భద్రాద్రికి రాజకీయ శోభ సంతరించుకుంది.

**సందడిగా ఎదుర్కోలు ఉత్సవం**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్స వాల్లో భాగంగా శ్రీసీతారామచంద్రస్వామి వారికి శనివారం రాత్రి ఎదుర్కోలు ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానంలోని యాగశాలలో యాగశాలపూజ, చతుఃస్థానార్చనం శాస్త్రోక్తంగా జరపారు. రాత్రి ఎదుర్కోలు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ క్రతువులో భాగంగా ఉత్సవమూర్తులను పల్లకీపై ఆశీనులను చేసి ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో మిథిలా స్టేడియం ముఖద్వారం వద్దకు తీసుకుని వచ్చారు. వైకుంఠ ద్వారం వద్ద రామచంద్రుడిని, మిథిలా స్టేడియం ద్వారం వైపు సీతమ్మను ఎదురెదురుగా ఆశీనులను చేశారు.చివరగా శ్రీసీతారామచంద్రస్వామి వారిని గరుఢవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవకు తీసుకుని వెళ్ళారు.

# 16 నుంచి జపాన్‌కు సిఎం రేవంత్‌రెడ్డి బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 5:** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

**జూన్ లేదా జూలైలో అమెరికాకు సిఎం రేవంత్**

జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# వక్ఫ్ భూముల ఆక్రమణ వెనుక కాంగ్రెస్, బిఆర్ఎస్ అగ్రనేతల పాత్ర

## బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ఆరోపణ

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని 77,538 ఎకరాల వక్ఫ్ భూముల్లో 75శాతం ఆక్రమణకు గురవడం వెనుక కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు, ఎంఐఎం అగ్రనాయకుల పాత్ర కూడా ఉందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ఆరోపించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ బోర్డు పేరుతో పేద ముస్లింల హక్కులను కాలరాస్తూ, వేల కోట్ల రూపాయల విలువైన భూములను కొంతమంది ముస్లిం పెద్దలు దోచుకుంటున్న పరిస్థితుల్లో, నరేంద్ర మోడీ ప్రభుత్వం చరిత్రాత్మకంగా తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం పీడిత వర్గాల ముస్లింలకు న్యాయం చేస్తుందన్నారు. వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్న రూ. 1.2 లక్షల కోట్ల విలువైన భూములు అవినీతిపరుల చేతుల్లో అన్యాక్రాంత మవుతున్నాయన్నారు. కేంద్రం తీసుకొచ్చిన సవరణల ద్వారా వీటి పూర్తి డాక్యుమెంటేషన్, ఆదాయం-వ్యయం వివరాలు సెంట్రల్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంకు మద్దతుగా వక్ఫ్ బిల్లును వ్యతిరేకించడమే కాకుండా, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలు అభ్యర్థిని నిలబెట్టకుండా ఎంఐఎంను గెలిపించేందుకు కుమ్మక్కయ్యాయంటూ మండిపడ్డారు.

# సమూల మార్పుతోనే 'హరిత విప్లవం' సాధ్యం

## కల్తీ మాఫియా ఎక్కువైంది, ఆందోళన కలిగిస్తోంది

### శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 5:** స్థానిక విత్తనమే కేంద్రంగా, రైతే లక్ష్యంగా వ్యవసాయంలో సమూల మార్పులతోనే నిజమైన హరిత విప్లవం సాధ్యమని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. హానికరమైన రసాయనాలు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పంటలు పండించడం వలన ఆరోగ్యంగా జీవిస్తామని ఆయన చెప్పారు. వ్యవసాయం చేయడం నామూసిగా అసలు అనుకోవద్దని, నలుగురికి అన్నం పెట్టే అన్నదాతగా గర్వంగా ఫీల్ అవ్వాలని ఆయన వివరించారు.

ప్రస్తుత రోజుల్లో అన్ని కల్తీ చేస్తున్నారని, కల్తీ మాఫియా ఎక్కువైతుందని ఆయన అన్నారు. టీవీల్లో రోజుకో కల్తీ వార్తను చూస్తుంటే చాలా ఆందోళన కలుగుతుందని చెప్పారు.రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్పల్లిలోని ఎర్త్ సెంటర్లో శనివారం తెలంగాణ తొలి విత్తన పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, విత్తన స్టాల్స్ సందర్శిం చిన అనంతరం గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రసం గించారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివాల్యూషన్ సంస్థ ఛైర్మన్ లీలా లక్ష్మారెడ్డి, సీజీఆర్ ఫౌండర్ లక్ష్మారెడ్డి, తెలంగాణ రైతు కమిషన్ సభ్యుడు కేవియన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు ముందడుగు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవకు సానుకూల ఫలితం

### వాయుసేన, పౌర విమానయాన సేవలకు పచ్చజెండా ఊపిన రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించ బోతున్నాయి. ఆదిలాబాద్‌లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమా నాశ్రయంలో పౌరవిమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. శుక్రవారం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లేఖ రాసారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయ బోతున్నామని, దీంతోపాటు పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు, నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ జనవరి, 29న లేఖ రాయడంతో పాటుగా, వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు. దీనిపై రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని ప్రకటించారు. విమానశ్రయానికి సంబంధించిన సానుకూల నిర్ణయంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. వారినుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని తాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి లేఖలు రాయడంతో పాటుగా వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేసానన్నారు. ఇటీవలే వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తిచేసి ఇస్తే ఇతర మౌలికసదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుందని కిషన్‌రెడ్డి అన్నారు.

# శ్రీచైతన్య అకాడమీ, ఇన్ఫినిటీ లెర్న్ ఆత్రేయ ప్రారంభం

## ప్రత్యేకంగా పి2సిబిజెడ్‌తో నీట్ శక్తివంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ఇండియాలో ఫలితాల ఆధారిత అభ్యాసాన్ని పెద్ద ఎత్తున అందిస్తున్న ఏకైక హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ఇన్ఫినిటీ లెర్న్, శ్రీచైతన్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక నీట్ కోర్సు ఆత్రేయను ప్రారంభించాయి. ఇది డిజిటల్ టూల్స్‌తోపాటు రియల్ టైమ్ పనితీరు ట్రాకింగ్‌ను సమగ్రంగా అందిస్తుంది. నీట్ అభ్యర్థులకు ఎక్కువగా సవాలుగా నిలిచేది ఫిజిక్స్. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ఈ కోర్సులోని ప్రత్యేకత ఏమిటంటే, పి2సిబిజెడ్ ద్వారా ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేస్తుంది. విద్యార్థులలో కాన్సెప్ట్ బలాన్ని పెంచి నీట్‌లో టాప్ ర్యాంకుల కోసం అవసరమైన శక్తిని అందిస్తుంది. గత కొన్ని సంవత్సరాల్లో నీట్ యూజీకి దరఖాస్తుదారుల సంఖ్య స్థిరంగా పెరుగుతుంది. 2020లో 15 లక్షల రిజిస్ట్రేషన్ల నుంచి 2024లో 24 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. గత దశాబ్దంలో శ్రీచైతన్య అకాడమీ ఒక లక్షకు పైగా డాక్టర్లను తయారు చేసింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీ లాంటి ప్రఖ్యాత వైద్య విద్యా సంస్థలలో చేర్పించడంలో కీలక పాత్ర పోషించింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీలో 24 శాతం డాక్టర్లు ఈ అకాడమీ నుంచే ఉన్నారు. గత రెండు సంవత్సరాలలో నీట్ ఆల్ ఇండియా ర్యాంకులో ఒకటో ర్యాంకు సాధించిన విద్యార్థులు కూడా ఇక్కడ నుంచే వచ్చారు. శ్రీచైతన్య అకాడమీ సుస్థిర బోధనా విధానంతో రూపొందించిన ఆత్రేయ 11వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపు దిద్దబడింది. ఇందులో అత్యుత్తమ నీట్ ఫ్యాకల్టీ గైడ్ చేయడం ద్వారా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించే అవకాశాలు మెరుగవుతాయి. ఆత్రేయలో విద్యార్థుల ప్రదర్శనను రియల్ టైమ్ లో విశ్లేషణ జరుగుతుంది. ఈ కోర్సులో ప్రత్యేక ఆకర్షణ పి2పిబిజెడ్ ఫీచర్ ద్వారా ప్రతి రోజు ఫిజిక్స్, కెమెస్ట్రీ, బోటనీ, జువాలజీలకు ఒక్కో దానికి ఒక గంట 15 నిమిషాల పాటు నాలుగు క్లాసులు ఉంటాయి. అదనంగా ఫిజిక్స్ ప్రాక్టీస్ కోసం ప్రత్యేకంగా ఒక గంట సెషన్ ఉంటుంది. దీంతో విద్యార్థులు నీట్ సంసిద్ధతను సమర్ధ వంతంగా నిర్వహించగలుగుతారు. ఈ సందర్భం గా ఇన్ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాప కురాలు, శ్రీచైతన్య గ్రూప్ సీఈఓ, డైరెక్టర్ సుష్మ బొప్పన మాట్లాడుతూ ఆత్రేయ ద్వారా నీట్ కోచింగ్‌ను కొత్త దిశలో తీసుకెళ్లాం. వ్యక్తిగత గైడెన్స్‌కు ఆధునిక ఏఐ టెక్నాలజీని మిళితం చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని విప్లవాత్మకంగా మార్చుతున్నాం. మా ఏఐ ప్లాట్‌ఫామ్‌లోని రియల్ టైమ్ అనలిటిక్స్, టాప్ నీట్ ఫ్యాకల్టీతో విద్యార్థుల ప్రగతికి తక్షణ పరిష్కారాలు అందించగలుగుతున్నాం. ఆత్రేయలో ఈ రెండింటినీ దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ ప్రయాణంలో ఏకాగ్రతతో, ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలా సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ఫినిటీ లెర్న్(శ్రీచైతన్య) వ్యవస్థాపక సీఈఓ ఉజ్జ్వల్ సింగ్ మాట్లాడుతూ అభ్యాసం అనేది ఒక ప్రయాణం. మా మంత్రవాక్యం బచ్చా సీఖాకి నహీ ఆధారంగా ఆ ప్రయాణాన్ని స్పష్టంగా సాగించేందుకు అవసరమైన సాధనాలను విద్యా ర్థులకు అందిస్తున్నామని తెలిపారు.




# నేడు మద్యం షాపులు బంద్

**హైదరాబాద్, ఏపిల్ 5, ప్రభాతవార్త :** శ్రీరామ నవమిని పరస్క రించుకుని జంట నగరాల్లో పరిదిలోని మొత్తం వైన్ షాపులు మూత పడనున్నాయి. ఆదివారం (శ్రీరామ నవమి సందర్భంగా) బంద్ చేయాలంటూ రాచకొండ పోలీస్ కమిషనర్ రేట్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి.అదే విధంగా జంటనగరాల పరిధిలోని వైన్ షాపులతోన పాటు కల్లు కంపౌండ్లు, బార్లు,రెస్టారెంట్‌లు, స్టార్ హోటళ్ళు కూడా బంద్ చేయాలని ఈ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా నగరంలో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# 'పెద్ది' ఫస్ట్ షాట్ వర్క్ కంప్లీట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సంచలనాత్మక దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్నచిత్రం 'పెద్ది'. శ్రీరామ నవమి సందర్భంగా పెద్ది ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేయబోతూన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ఫస్ట్ షాట్‌కు సంబంధించిన పనుల్ని పూర్తి చేశారు. ఇక ఏప్రిల్ 6న ఫస్ట్ షాట్ విడుదలకు కేవలం రెండురోజులు మాత్రమే మిగిలి ఉండగా బుచ్చి బాబు సానా, సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ తుది మిక్సింగ్ పనిని పూర్తి చేశారు. ఈ ఆదివారం ఫస్ట్ షాట్ గ్రాండ్‌గా విడుదల కానుంది. అభిమానులు ఇప్పుడు ఏప్రిల్ 6న ఈ గ్లింప్స్‌ను చూడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఫస్ట్ షాట్ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెద్ది చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో అభిమానుల అంచనాల్ని పెంచేలా పెద్ది ఫస్ట్ షాట్ పవర్‌ప్యాక్డ్ విజువల్ ట్రీట్ ఇస్తుందని చిత్రయూనిట్ హామీ ఇస్తోంది. ఈ చిత్రంలో యువ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ అద్భుతమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, దివ్యేందు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా పనిచేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్నారు. ఈ చిత్రం గురించి మరిన్ని అప్‌డేట్‌లు త్వరలో రానున్నాయి. ప్రస్తుతం పెద్ది ఫస్ట్ షాట్ కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతోఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ ఫస్ట్ షాట్ ఏప్రిల్ 6న ఉదయం 11:45 గంటలకు విడుదల కానుంది.



# 'మ్యాడ్ స్క్వేర్' విజయోత్సవం

ఈ వేసవికి ప్రేక్షకులకు వినోదాల విందుని అందిస్తూ, సంచలన విజయం సాధించిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వుల జల్లు కురిపిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో విజయోత్సవ వేడుకను నిర్వహించారు నిర్మాతలు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ, "అభిమాన సోదరులందరికీ నమస్కారం. చాలాకాలం అయిపోయింది మిమ్మల్ని ఇలా కలిసి. ఈరోజు నాగవంశీ పుణ్యాన మనం ఇలా కలుసుకోగలిగాం. నవ్వించడం అనేది చాలా గొప్ప వరం. మనకు ఎన్నో బాధలున్నా, ఎన్ని కష్టాలున్నా ఒక మనిషి వచ్చి మనల్ని నవ్వించగలిగితే ఈ కష్టాల నుంచి బయటకు వెళ్ళి పోదాం కదా అనే ఆలోచన మన అందరికీ ఉంటుంది. అలా నవ్వించగలిగిన మనిషి చాలా అరుదుగా దొరుకుతారు. ఈరోజు దర్శకుడు కళ్యాణ్ శంకర్‌గా మనకు దొరికాడు ఇక్కడ. మ్యాడ్ 2



తో ఇంతటి భారీ విజయాన్ని అందుకున్న కళ్యాణ్‌కి కంగ్రాచులేషన్స్. ఒక చిత్రాన్ని హిట్‌చేసిన తర్వాత సీక్వెల్‌గా అంతకంటే గొప్పగా ప్రేక్షకులను రంజింపజేయడం చాలా కష్టం. కానీ కళ్యాణ్ సాధించగలిగాడు. ఎందుకంటే ఆయనది స్వచ్ఛమైన హృదయం అన్నారు.ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "అందరికీ నమస్కారం. ముందుగా మ్యాడ్ టీంకి యాక్టర్లకి, టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరునా కంగ్రాచులేషన్స్. మన ఇంటి ఫంక్షన్‌లో మన వాళ్ళని మనమే పొగొడుకోవడం అనేది కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. అందుకే నేను ఎక్కువగా మాట్లాడట్లేదు అన్నారు. చిత్ర కథానాయకుడు నార్నె నితిన్ మాట్లాడుతూ, "మా ఈవెంట్‌కి వచ్చిన బావ(ఎన్టీఆర్) అభిమానులు థాంక్యూ సో మచ్. నాకు జనతా గ్యారేజ్‌లోని ఒక డైలాగ్ చెప్పాలని ఉంది. ఫర్ ఏ చేంజ్.. ఆ బలహీనుడి పక్కన ఒక బలముంది. ఈ మాట నేను ఊరికే చెప్పట్లేదు. మా మ్యాడ్1 షూటింగ్ పూర్తయింది. కానీ అప్పటికి సినిమాపై బజ్ లేదు. అప్పుడు బావ ట్రైలర్ లాంచ్ చేశారు. కావాల్సినంత బజ్ వచ్చింది అన్నారు.

# 'మహాకాళి'లో అక్షయ్ ఖన్నా

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు)ను ప్రేక్షకులను పరిచయం చేసిన హనుమాన్ పాన్‌ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని నెక్స్ట్ ప్రాజెక్టుల కోసం దేశవ్యాప్తంగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇంతకుముందు ప్రకటించిన మూడవ ప్రాజెక్ట్ మహాకాళి పివిసియులో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. ఆర్‌కెడి స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల చావాలో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా మహాకాళి తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రంలో అతని సూపర్ హీరో యూనివర్స్‌కి కొత్త కోణాన్ని, డెప్త్ యాడ్ చేయ బోతోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మహాకాళి ప్రతిష్టాత్మకంగా రూపొందు తోంది, పౌరాణిక ఇతివృత్తాలను వినూత్నమైన సూపర్ హీరో కథలతో బ్లెండ్ చేస్తుంది. దర్శకుడు, కీలక తారాగణం, సహా మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో రివిల్ చేయనున్నారు. తారాగణం: అక్షయ్ ఖన్నా

సాంకేతిక సిబ్బంది:
షోరన్నర్: ప్రశాంత్ వర్మ
బ్యానర్: ఆర్‌కెడి స్టూడియోస్
పీఆర్వో: వంశీ శేఖర్.



మన్నారా చోప్రా
నయా లుక్



# అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'

అవార్డు విన్నింగ్ మూవీ ముత్తయ్య త్వరలో ఓటిటిలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. సినిమాల్లో నటించాలనే కలగనే 70 ఏళ్ల వృద్ధుడి కథను తెరపై హృద్యంగా ఆవిష్కరించింది సినిమా. తన కలను నెరవేర్చుకునే క్రమంలో ఎన్నో అడ్డంకులు అధిగమించిన అతని జర్నీ ఎంతో స్ఫూర్తిని పంచుతుంది. ముత్తయ్య సినిమాను దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. ఈ చిత్రాన్ని హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. బాలగం, బాపు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ముత్తయ్య సినిమా లండన్ లోని యుకె ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్లో వరల్డ్ ప్రీమియర్‌గా ప్రదర్శితమైంది. 28వ కోల్ కతా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఇండియన్ లాంగ్వేజెస్ కేటగిరీలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, దుబాయ్‌లోని మెటా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ తొలి దర్శకుడు, ఇండిక్ చిత్రోత్సవాల్లో ఉత్తమ చిత్రం అవార్డులను గెలుచుకుంది. ఇది సౌత్ ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మాంట్రియల్ (కెనడా), హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ (న్యూ ఢిల్లీ) ఇండియా, ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ అల్బెర్టా (కెనడా), థర్డ్ యాక్షన్ ఫిల్మ్ ఫెస్టివల్ (కెనడా), సినిమాకింగ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బంగ్లాదేశ్), ఇస్చియా గ్లోబల్ ఫెస్టివల్ (ఇటలీ)లలో కూడా ప్రదర్శించబడింది. ఈటీవీ విన్‌లో ఈ చిత్రం ప్రీమియర్ కాబోతున్న సందర్భంగా దర్శకుడు భాస్కర్ మౌర్య మాట్లాడుతూ, ఈటీవీ విన్ ద్వారా ముత్తయ్య చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది. నా మొదటి సినిమా ముత్తయ్య అనేక చలన చిత్రోత్సవాలలో గొప్ప గుర్తింపు పొందినందుకు ఆనందంగా ఉంది. పలు అవార్డ్స్ మా మూవీకి దక్కాయి. ప్రేక్షకులు ముత్తయ్య సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉంది. కె సుధాకర్ రెడ్డి, కొత్త నటుడు అరుణ్ రాజ్ అద్భుతంగా నటించారు అన్నారు. నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఈటీవీ విన్ రీసెంట్‌గా ఎన్నో క్లాసిక్ మూవీస్ స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివరలో ముత్తయ్య ఈటీవీ విన్‌లో ప్రీమియర్ కానుండటం సంతోషంగా ఉంది అని అన్నారు. నిర్మాత వృందా ప్రసాద్ మాట్లాడుతూ, ముత్తయ్య ఒక గొప్ప మూవీ. ఈ స్క్రిప్ట్ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. డైరెక్టర్ భాస్కర్ మౌర్యతో కలిసి పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.



# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ రేయి లోలోతుల రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో రశ్మిక వారియర్ లుక్‌లో గన్, కత్తితో పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది. రేయి లోలోతుల పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. రేయి లోలోతుల పాట ఎలా ఉందో చూస్తే రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే,మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా.. అంటూ మంచి లవ్ ఫీల్‌తో సాగుతుంది పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ వంశీ కాక, జీఎస్ కే మీడియా, మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్, నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి, రచన-దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సాంగ్ రిలీజ్

టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ప్రియమార సాంగ్ రిలీజ్ చేశారు. రధన్ సాంగ్ లవ్లీ మెలోడీ కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. శరత్ సంతోష్, లిప్సిక భాష్యం వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్‌స్క్రీన్ లవ్లీగా వుంది. ప్రదీప్ తొలి చిత్రం లాగానే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ హిట్‌గా సంచలనాలు సృష్టిస్తోంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జి ఎం సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్ అండ్ మంకీస్, స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: నితిన్ – భరత్, సంగీతం: రధన్, డిఓపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల, కథ అండ్ మాటలు: సందీప్ బొల్లా, కోడైరెక్టర్: సంఘమిత్ర గద్దం, కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న, కొరియోగ్రఫీ: శేఖర్ విజె, విశ్వ రఘు, యష్, రామ్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్ ఆవునూరి, విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్ విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి అండ్ ఎస్ఎఫ్ఎక్స్ అండ్ మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్ డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్క గౌతమి రెడ్డి, హిమవంత్, వీజే మద్దాల, అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ, ప్రొడక్షన్ మేనేజర్: ఏరోళ్ల ప్రమోద్ కుమార్, మేకప్ చీఫ్: ప్రవీణ్ (పాండు).



# 18న 'డియర్ ఉమ' విడుదల

ఆడియన్స్ ప్రస్తుతం రెగ్యులర్ ఫార్మాట్ చిత్రాల కంటే.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్ చిత్రాలను చూసేందుకు ఇష్టపడుతున్నారు. కొత్త పాయింట్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు. అలాంటి ఓ కొత్త పాయింట్‌తో ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా 'డియర్ ఉమ' చిత్రం తెరకెక్కింది. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా చేసిన ఈ చిత్రం ప్రస్తుతం ఆడియెన్స్ ముందుకు రానుంది. అలా మల్టీ టాలెంటెడ్ తెలుగమ్మాయి సుమయ రెడ్డి ఈ మూవీని సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మించారు. ఇందులో సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్ జంటగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పనిచేశారు. ఇప్పటికే డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు, టీజర్ సినిమా మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీని చూడబోతోన్నామని ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్ చెబుతోంది. మరి ఈ ప్రేమ కథను చూసే టైం వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు తాజాగా ప్రకటించారు. ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో పాటు చక్కని సందేశాన్ని ఇవ్వబోతోన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 18న రిలీజ్ చేయబోతోన్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈసినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. 18న ఈమూవీని భారీఎత్తున విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో కమల్ కామ రాజు, సప్తగిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీ రాజ్, రూప లక్ష్మీ.



# 'హృదయ కాలేయం' 11వ యానివర్సరీ మీట్

హృదయ కాలేయం సినిమాతో బర్నింగ్ స్టార్‌గా ప్రేక్షకుల అభిమానం పొందారు సంపూర్ణేష్ బాబు. దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన ఈ సినిమా 11 ఏళ్లకిందట రిలీజై సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమా 11వ యానివర్సరీ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో సంపూర్ణేష్ బాబు మీడియా మిత్రులతో మాట్లాడారు. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ, సినిమా కల సాకారం చేసుకునేందుకు వందలాది మంది ప్రయత్నిస్తుంటారు. వారిలో నాకు ఒకరిగా అవకాశం, గుర్తింపు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. నరసింహా చారిగా చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను హృదయకాలేయం సినిమాతో సంపూర్ణేష్ బాబుగా మార్చారు సాయి రాజేశ్ అన్న. ఆయనకు రుణపడి ఉంటాను. సాయి రాజేశ్ అన్న, ఆయన అమృత ప్రొడక్షన్స్ నాకు ఎప్పుడూ అండగా ఉంటాయి. సాయి రాజేశ్ అన్న కొంత టైమ్ పట్టినా నాతో మూవీ చేస్తా అన్నారు. హృదయ కాలేయం రిలీజ్ టైమ్‌లో దర్శకులు రాజమౌళి చేసిన ట్వీట్ వల్ల నాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఎప్పుడు కలిసినా రాజమౌళి సంపూ ఎలా ఉన్నావు అని పలకరిస్తారు. ఆయన సినిమాలో అవకాశం వస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. హృదయ కాలేయం టైమ్‌లో సందీప్ కిషన్ అన్న, మారుతి, తమ్మారెడ్డి భరద్వాజ ఎంతో సపోర్ట్ చేశారు. 11 ఏళ్లయినా ఇప్పటికీ హృదయ కాలేయం సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకోవడం సంతోషంగా ఉంది. ఈ 11 ఏళ్లలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించాను. త్వరలో సోదరా అనే మూవీతో మీ ముందుకు రాబోతున్నా. ఈ సినిమా ఈ నెల 25న రిలీజ్ కు వస్తోంది. మరో రెండు సినిమాలు రిలీజ్‌కు ఉన్నాయి. కామెడీతో పాటు సీరియస్ క్యారెక్టర్స్ కూడా చేయాలని అనుకుంటున్నా. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చినప్పుడు చాలామంది ఆ షోలో ఉంటే బాగుండేది కదా అన్నారు.కానీ నా లైఫ్ స్టైల్ కు అక్కడి పరిస్థితికి సరిపోక ఉండలేకపోయాను. నా సంపాదనలో కొంత ఛారిటీకి ఇవ్వడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండను. ఎవరైనా విమర్శించినా వాటిని సీరియస్‌గా తీసుకోను. కనీసం కారులో తిరగగలనా అని అనుకున్న నన్ను హృదయ కాలేయం సినిమా, సాయి రాజేశ్ అన్న ఇచ్చిన అవకాశంవల్ల ఫ్లైట్స్‌లో తిరిగాను. త్వరలో మరిన్ని మంచి మూవీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నా అన్నారు.



# యుఎస్‌లో 20 వేలమంది రెవెన్యూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం తాజాగా రెవెన్యూ విభాగంలో సంస్కరణలకు సిద్ధమైంది. పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 20 నుంచి 25శాతం సిబ్బందికి లేఆఫ్‌లు ఇవ్వనున్నట్లు యుఎస్ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ అధికారులు వెల్లడించారు. వీరిలో ముందుగా పౌర హక్కుల కార్యాలయ ఉద్యోగులపై వేటు పడుతున్నట్లు తెలిపారు. ఈమేరకు సిబ్బందికి మెయిల్స్ వెళ్లాయన్నారు. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలకు కోత విధిస్తున్న అమెరికా సర్కారు ఆదేశాలమేరకు యుఎస్ ఇంటర్నల్‌రెవెన్యూ సర్వీస్ ఉద్యోగాల తొలగింఉనకు సిద్ధమయింది. ఫలితంగా రెవెన్యూ విభాగానికి చెందిన బహుళ కార్యాలయాలు ఉద్యోగాల్లోని సిబ్బందిపై వేటుపడనుందని రెవెన్యూ ఉద్యోగులకు పంపిన మెయిల్స్ లో పేర్కొన్నారు. పౌర హక్కుల కార్యాలయంనుంచి 75శాతం మందిని తొల గిస్తామని మిగిలిన ఉద్యోగులనుప్రత్యేక కార్యా లయం కిందకు మారుస్తామని దశలవారీగా తొలగింపులు జరుగుతాయని అందులో తెలిపారు. కాగా ఫెడరల్ వర్క్‌ఫోర్స్ నుంచి ఇప్పటికే రెండులక్షలమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. ప్రభుత్వ ఉద్యోగాల కోతల్లో భాగంగా ట్రంప్ యంత్రాంగం ఇటీవల అక్కడి ఆరోగ్య విభాగంపై కొరడా ఝుళిపించింది. ఇందులో భాగంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆరోగ్యశాఖమంత్రి రాబర్ట్ ఎఫ్ కెన్నడీజూనియర్ ప్రకటించారు. తద్వారా ఏడాదికి దాదాపు 1.8 బిలియన్ డాలర్లు ఆదా అవుతుందన్నారు. కార్మికశక్తిని 82 వేలనుంచి 62 వేలకు తగ్గించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగాల తొలగింపునకు ట్రంప్ సర్కారు బై అవుట్‌ను అస్త్రంగాచేసుకుంది. ఈ మేరకు ఒక ఈ మెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఉద్యోగాలు మానే ద్దామని అనుకుని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు అని విజయవంతంగా అమలయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకూ తగ్గుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## మరేం పర్వాలేదు.. బిలియనీర్లమైపోతాం..

### మార్కెట్లపతనంపై డొనాల్డ్ ట్రంప్

డొనాల్డ్‌ట్రంప్ ట్యారిఫ్‌ల ధాటికి ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అగ్రరాజ్యమార్కెట్లుకూడా వీటిలో భాగమే. మరోవైపు ఈ ఆర్థిక అనిశ్చితులతో మాంద్యం తప్పదన్న భయాలు కూడా వెంటాడుతున్నాయి. అధ్యక్షుడు ఈపరిణామాలపై స్పందిస్తూ ట్యారిఫ్‌లపై తన నిర్ణయం మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా సుసంపన్నం కావడానికి ఇదే సరైన తరుణమన్నారు. మార్కెట్లపటనంపై ఆయన ట్రూత్‌సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. అమెరికాలోకి చాలా మంది ఇన్వెస్టర్లు వస్తున్నారు. పెదనద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. దీనిపై నా విధానాల్లో ఎలాంటి మార్పుఉండదు. మునుపెన్నడూలేనివిధంగా ధనవంతులు కావడానికి ఇదే గొప్ప సమయం అని ట్రంప్ అన్నారు. పెద్ద వ్యాపారులు ఎవరికీ ఆందోళనలేదు. వారు ఇక్కడే ఉంటారని వారికి తెలుసు. మన ఆర్థికవ్యవస్థను మరింత బలోపేతంచేసే అంవంపై వారు దృష్టిపెట్టారు. ఇదే చాలాముఖ్యం అని ట్రంప్ మరోపోస్ట్‌లో వెల్లడించారు. భారత్‌స హా పలుదేశాలపై ట్రంప్ సుంకాలమోతమోగించిన సంగతి తెలిసిందే. దీనితో ట్రేడింగ్‌లోభారీగా క్షీణించాయి. డోజోన్స్ 5.5శాతం, ఎస్అండ్‌పి 500 సూచీ 5.97 శాతం మేర నష్టాలపాలయ్యాయి. ఈరెండు రోజుల్లో అమెరికా మార్కెట్ విలువ ఏకంగా ఐదు లక్షలకోట్ల డాలర్లమేర తగ్గిపోయింది. ఈ పరిణామాలు ఆర్థిక మాంద్యానికి దారితీస్తాయని ఇప్పటికే పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ధరల బెంగతో స్టోర్లకు అమెరికన్లు పరుగులు

చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అగ్రరాజ్యంలో ఈ నిర్ణయంతో అనేక వస్తువుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. దీంతో అమెరికన్లు స్టోర్లకు క్యూ కడుతున్నారు. ధరలు పెరగకముందే వస్తువులు కొనుగోళ్లు చేపడుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. తైవాన్‌పై ట్రంప్ 32 శాతం సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రా నిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. దీంతో ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. కార్లు, ఇతర గృహోపకరణాలకు కూడా పెద్దఎత్తున ఆర్డర్లు



వస్తున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి. 'యేడాది కాలంగా కొత్త ల్యాప్‌టాప్ కొనాలని చూశా. తైవాన్ బ్రాండ్ కావాలని ఆశపడ్డా. ఇప్పుడు ధర పెరగనుండటంతో అధ్యక్షుడు సుంకాలలు ప్రకటించిన రోజే ల్యాప్‌టాప్‌కు ఆర్డర్ పెట్టా' అని టెక్సాస్‌కు చెందిన యువకుడు జాన్ గుటిరెచ్ వెల్లడించారు. ఈ సుంకాల కారణంగా అమెరికాలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఇప్పటికే ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం వల్ల కుదేలవుతున్న అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత విఘాతం కలిగించనుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు మాం ద్యానికి దారితీయొచ్చని అనుమానిస్తున్నారు.

ఇదిలా ఉండగా ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు ఇప్పటికే అమలులోకి వచ్చాయి. అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే 12 గంటల నుంచి ఈ సుంకాల వసూలు ప్రారంభించారు. ప్రస్తుతం ఆయా దేశాలపై విధించిన టారిఫ్‌ల్లో బేస్‌లైన్ 10 శాతాన్ని నేటి నుంచి అమలు చేస్తున్నారు. మిగతా మొత్తాన్ని ఈ నెల 10 నుంచి విధిస్తా మని ఇప్పటికే అగ్రరాజ్య సర్కారు వెల్లడించింది. ఈ క్రమంలోనే యుఎస్ సముద్ర పోర్టులు, ఎయిర్‌పోర్టులు, కస్టమ్స్ వేర్‌హౌస్‌ల వద్ద ఈ అర్ధరాత్రి నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) దిగుమతులపై సుంకాల వసూలు చేపట్టి నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, యుఎస్‌కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ బులిటెన్ ప్రకారం కొన్ని దిగుమతులకు 51 గ్రేస్ పీరియడ్ వర్తించనుంది. టారిఫ్‌ల అము సమయానికి ముందే నౌకలు, విమానాల్లోలోడ్ అయి, రవాణామధ్యలో ఉన్న కార్గోలకు ఈ మినహాయింపు కల్పించారు. అయితే, ఈ కార్గోలన్నీ మే 27లోగా అమెరికాకు వస్తే 10 శాతం సుంకం వర్తించదని అధికారులు వెల్లడించారు.



## నేడు పంబన్‌లో రైల్వే వంతెన ప్రారంభం

**రామేశ్వరం(తమిళనాడు), ఏప్రిల్ 5:** రామేశ్వరాన్ని తమిళనాడుతో కలుపుతూ నిర్మించిన పంబన్‌రైల్ బ్రిడ్జిని ఆదివారం ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. ఓడలు వచ్చినపుడు బ్రిడ్జిని పైకిలేపి దారిచ్చేలా అద్భుతమైన ఇంజనీరింగ్ టెక్నాలజీతో ఈవంతెన నిర్మించారు. దేశంలో ఇలాంటి బ్రిడ్జిని నిర్మించడం ఇదే తొలిసారి. శ్రీరామనవమి సందర్భంగా భారత ఇంజనీరింగ్ అద్భుతానికి ప్రతీక అయిన ఈ వారధి ప్రారంభం అవుతోంది. ఈ బ్రిడ్జిని ప్రారంభించేందుకు ప్రధానిమోడీ తమిళనాడులో పర్యటించనున్నారు. సుమారు 2.5 కిలోమీటర్ల పొడవున ఈ పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జ్‌మధ్యలో షిప్ వెళ్లేందుకు వీలుగా వర్టికల్ లిఫ్ట్‌ను ఏర్పాటుచేసారు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఇంజనిర్‌లు బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. తుప్పుపట్టకుండా బ్రిడ్జి మొత్తం స్పెషల్‌కెమికల్‌తో కోటింగ్ చేసారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో రామేశ్వరం నుంచి మెయిన్‌ల్యాండ్‌కు అనుసంధానించే నూతన పంబన్‌రైలు వంతెన ప్రారంభిస్తారు. అలాగే తమిళనాడులో రూ.8300 కోట్లకుపైగా వివిధ రైలు, రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన, పలు ప్రాజెక్టులు జాతికి అంకితంచేస్తారు. రామేశ్వరం తాంబరం మధ్య కొత్త రైలు సర్వీసును కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు.

## అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ యశ్వంత్ వర్మ ప్రమాణం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఇంట్లో నోట్లకట్టల వివాదంలో చిక్కుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌శర్మ శనివారం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసారు. ఎలాంటి ఆర్భాటంలేకుండా ప్రైవేటు ఛాంబర్‌లో ఆయన ప్రమాణస్వీకారంజరిగింది. సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను ఆయన ఎదుర్కొంటున్నందున అలహాబాద్ హైకోర్టులోఎలాంటి న్యాయవిధులను అప్పగించలేదు. ప్రస్తుతం అలహాబాద్ చీఫ్ జస్టిస్ తర్వాత సీనియారిటీలో జస్టిస్ వర్మ ఆరో స్థానంలోఉన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేయాలని సుప్రీంకోర్టు కొల్లిజియం ఇటీవల సిఫారసుచేసింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించినా కొల్లీజియం సిఫారసును మార్చి 28న కేంద్రం ఆమోదించింది. బార్ అసోసియేషన్ డిమాండ్‌ను పరిశీలిస్తామని సిజెఐ సంజీవ్‌ఖన్నా హామీ ఇవ్వడంతో ఆందోళనను బార్ అసోసియేషన్ విరమించింది. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ గతవారంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది దీనిని ప్రీమెచ్యూర్ పిటిషన్‌గా సుప్రీం బెంచ్ భావిస్తూ కొట్టివేసింది. త్రిసభ్య కమిటీ విచారణచేస్తున్నందున పూరికాగానే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో నిర్ణయం ప్రకటిస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. గతనెల14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన నగరంలో లేరు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పారు. ఆ సమయంలో స్టోర్‌రూమ్‌లో పెద్ద ఎత్తున కాలిన నోట్లకట్టలు బయటపడ్డాయి. ఆ నోట్లకట్టలతో తనకు సంబంధంలేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ ఘటన పెద్ద ఎత్తున విమర్శలకు దారితీయడంతో నిజానిజాలు వెలికి తీసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని సిజెఐ నియమించిన సంగతి తెలిసిందే.

## జెలెన్‌స్కీ సొంతనగరంపై రష్యా దాడులు


**క్యీవ్, ఏప్రిల్ 5:** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడులకు పాల్పడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీరీపై మాస్కో క్షిపణి ప్రయోగించిందని ఉక్రెయిన్ అధికారులు ప్రకటించారు. పిల్లల ఆటస్థలం సమీపంలో ఈ దాడులు జరగడంతో తొమ్మిదిమంది చిన్నారులు సహా మొత్తం 18 మంది మరణించారని 60 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. ఐదు అపార్టుమెంట్ భవనాలు దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడ దాడిచేస్తున్నామనే విషయం తెలిసే



రష్యా ఈ దురాగతానికి పాల్పడిందని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇవిప్రమాదవశాతూనత జరిగిన దాడులు కావని, ఎక్కడ దాడులుచేస్తున్నారనే అంశం వారికి కచ్చితంగా తెలుసు అన్నారు. రష్యా ఉద్దేశ్యపూర్వకంగానే క్రైవీరీలోని ఇంధన సౌకర్యాలున్న ప్రాంతంపైక్షిపణిని ప్రయోగించింది. ఈ చర్యలతోమాస్కో అమెరికాతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విస్మరించిందన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు కృషిచేస్తామని రష్యన్లు చేసిన వాగ్దానాలు ఈదాడులతో ముగిసాయి. దౌత్యం అంటే ఏమిటో వారికి ఎప్పటికీ అర్థం కాదని జెలెన్‌స్కీ మాస్కోపై మండిపడ్డారు. తమతో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేఉద్దేశ్యం రష్యాకులేదనే సమాచారం ప్రపంచం మొత్తానికి తెలుస్తోందన్నారు. అమెరికా అద్యక్షుడు ట్రంప్ రష్యా అధినేత పుతిన్‌తో ఫోన్‌లోజరిపిన చర్చల్లో భాగంగా వారు పలునిర్ణయాలు తీసుకున్నారు. యుద్ధాన్ని విరమింపచేయడంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేసేలాచూడాలని అమెరికా రష్యా ఒప్పందంచేసుకున్నాయి. ముందుగా ఈరెండు రంగాలవరకూ దాడులు ఆపాలని ట్రంప్‌సూచించారు. పుతిన్ అంగీకరించారని, శాంతి దిశగా ఇది తొలి అడుగు అని అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. నల్ల సముద్రంలో దాడుల విరమణకు ఆ తర్వాత పూర్తిగా యుద్ధం అంతానికి ఇది దారితీస్తుందని ఆశాభావం వ్యక్తంచేసింది. అయితే ఉక్రెయిన్ మాత్రం తమపై మాస్కో దాడులు కొనసాగుతూనే ఉన్నాయని చెపుతోంది.

## అంతరిక్షంలో పరిశోధన ముగించుకుని తిరిగి వచ్చిన పోయం-4

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో పరిశోధనలు ముగించుకుని పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ పోయం-4 క్షేమంగా హిందూ మహాసముద్రంలో పడిపోయింది. ఇస్రో మరో గఘన పరిశోధనలు ఈ పోయం-4తో పూర్తి చేసింది. గత ఏడాది డిసెంబర్ 30న పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి స్పేడెక్స్ జంట ఉపగ్రహాలను ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలను భూమికి 475 కిలోమీటర్ల ఎత్తులో ప్రవేశపెట్టిన తర్వాత పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్లోని ప్రత్యేకంగా రూపొందించిన ఎగువ దశ (పిఎస్4) మరో 24 పేలోడ్లతో ఒక అంతరిక్ష కక్ష్యను చేరుకుంది. పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్‌గా పోయం-4గా కూడా దీన్ని పిలుస్తారు. పోయం-4 55.2 డిగ్రీల వంపుతో 350 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యకు చేరి తన పరిశోధన ప్రారంభించింది. ఇందులో మొత్తం 24 పేలోడ్లను ఉంచుకుని వివిధ రూపాలలో అంతరిక్ష పరిశోధన చేసి భూకేం ద్రాలకు విలువైన సమాచారం అందించగలిగింది. ఈ పేలోడ్లలో 14 ఇస్రో రూపొందించగా, మిగిలినవి ఇతర ఇన్‌స్టిట్యూట్లు, పరిశ్రమలు రూపొందించాయి. ఈ అన్ని ఉపకరణాలు ఇప్పటిదాకా పోయం-4లోనే ఉండి తమ పనితీరు కనబరిచిన తర్వాత శుక్రవారం క్రమేణా అంతరిక్షం నుంచి దిగి భూ వాతావరణంలోకి




పోయం-4 యొక్క చివరి జాడలు

ప్రవేశించి అనంతరం హిందూ మహా సముద్రంలో పడినట్లు ఇస్రో ప్రకటించింది. పోయం-4 కక్ష్యలో ఉన్నప్పుడు ఇస్రో రాడార్ సౌకర్యాలు మరియు యునైటెడ్ స్టేట్స్ స్పేస్ కమాండ్ సౌకర్యాల ద్వారా నిరంతరం ట్రాక్ చేయబడింది. ట్రాకింగ్ డేటా రీఎంట్రీలో కూడా ఉపయోగపడింది. చివరిగా భూమికి 174 కిలోమీటర్లు/165 కిలోమీటర్లకు చేరిన తర్వాత ఇస్రో భూకేంద్రాల నుంచి దీన్ని పరిశీలించింది. అనంతరం ఇస్రో సిస్టం ఫర్ సేఫ్ అండ్ సస్టయినబుల్ స్పేస్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ నిశితంగా దీన్ని పరిశీలించింది. పోయం-4 మాడ్యూల్ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత శుక్రవారం హిందూ మహాసముద్రంలో క్షేమంగా పడిందని, అయితే దీన్ని ప్రయోగించిన లక్ష్యం నెరవేరిందని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇది ఇస్రోయొక్క నిబద్ధతతకు నిదర్శనమని, బాహ్య అంతరిక్ష వాతావరణంతో పాటు అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకు కూడా ఇటువంటి ప్రయోగాలు,పరిశోధనలు అవసరమని చెప్తున్నారు.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

### ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు

**ఛత్తీస్‌గఢ్,ఏప్రిల్ 5:** మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్న ఆయన రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. అమిత్‌షా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026నాటికి నక్సల్ సమస్య అంతం అవుతుందని అమిత్‌షా ఉద్ఘాటించారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిసాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అమిత్‌షా ప్రకటించారు. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డంపెట్టుకుని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరని అమిత్‌షా అన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగం అయిన వారికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గత ఏడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా ఈ



ఏడాది తొలిమూడునెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు. 50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరం అయిందన్న అమిత్‌షా వచ్చే ఐదేళ్లలో ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న నిశ్చయంతో ప్రధాని మోడీ ఉన్నారన్నారు. అయితే స్థానికులు, వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్‌కార్డుల, ఆరోగ్యబీమా పొందినపుడే ఇది సాధ్యం అవుతుందన్న అమిత్‌షా నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధిచెందుతుం దన్నారు. ఇక మావోయిస్టు రహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛతీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయ్ హామీ ఇచ్చారు.

## ఉక్రెయిన్ వాసులకు హోంల్యాండ్ మెసేజ్ టెర్రర్

### తర్వాత ఎర్రర్ మెసేజ్ అని దిద్దుబాటు

**వాషింగ్టన్,ఏప్రిల్ 5:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి వలసల పరంగా అమెరికా కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే అక్రమవలసదారులపై ఉక్కుపాదంమోపి వారిని దేశంనుంచి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఇక తాత్కాలిక వలసదారులుగా వచ్చిన వారిపైనా కన్నెర్రచేస్తోంది.




ఇలాంటిపరిణామాలవేళ అగ్రరాజ్యంలోని ఉక్రెయిన్ పౌరులకు వచ్చిన ఒక సందేశం వారిని హడలెత్తించింది. వారంరోజుల్లోగా దేశాన్ని వీడాలని మెయిల్ వచ్చింది. అయితే అది పొరపాటు అని చెప్పడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత ఆదేశానికి చెందిన పౌరులను ఆదుకునేందుకు అమెరికా ముందుకొచ్చింది. మానవతా పెరోల్‌ప్రోగ్రావ్ కింద వారికి అగ్రరాజ్యంలో తాత్కాలిక నివాసం కల్పించారు. ఇటీవలే వీరందరికీ ఒక మెయిల్ వచినచంది. మీ పెరోల్‌ను రద్దుచేస్తున్నామని, ఇంకా అమెరికాలోనే ఉండాలని అనుకోవద్దు. ఏడురోజుల్లోగా దేశం విడిచివెళ్లిపోవాలి లేదంటే ఫెడరల్ ప్రభుత్వమే వెతికి పట్టుకుంటుంది. ఆ తర్వాత చట్టపరమైన చర్యలు ఎదుర్కొనాలిస ఉంటుంది. యుఎస్‌నుంచి మిమ్మల్ని వెళ్లగొట్టేస్తాం అని ఆసందేశంలో ఉంది. ఈక్రమంలోనే తాజాగా డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రతినిది స్పందించారు. అది పొరపాటుగా వెళ్లిన సందేశం అన్నారు. ఉక్రెయిన్‌పౌరులకు కల్పించిన పెరోల్‌ను రద్దుచేయలేదని పేరొనకన్నారు. ఎర్రర్ మెసేజ్‌లు వచ్చినవారందరికీ మళ్లీ మెయిల్స్ పంపించినట్లు తెలిపారు. వారి తాత్కాలిక నివాస హోదాలో ఎలాంటి మార్పులేదన్నారు. 2022 అక్టోబరు తన్వాత నాలుగుదేశాలనుంచి అమెరికాకు వలసవచ్చిన సుమారు 5.32 లక్షలమందికి తాత్కాలిక హోదాను కల్పించింది. అదేసమయంలో ఉక్రెయిన్‌నుంచి వచ్చిన 2.40 లక్షలమంది తాత్కాలిక చట్టహోదాను కూడా రద్దుచేయాలని ట్రంప్ యంత్రాంగం ప్రణాళిక చేస్తున్నట్లు వార్తలువచ్చాయి. అనుకున్నట్లుగానే ఎర్రర్‌మెసేజ్ రావడంతో ఉక్రెయిన్ వలసవాదులందరూ భయపడిపోయారు.



## మయన్మార్‌కు క్వాడ్‌దేశాలు 20 మిలియన్ డాలర్ల సాయం

**నాయ్‌పైథా,(మైన్మార్), ఏప్రిల్ 5:** భూకంపం కారణంగా అతలాకుతలమైన మయన్మార్‌ను ఆదుకునేందుకు క్వాడ్‌దేశాలుముందుకువచ్చాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌దేశాలు కలిసి 20 మిలియన్ డాలర్ల మానవతా సాయం ప్రకటించాయి. భారత ప్రతినిధి రణధీర్‌జైస్వాల్ ఈ సమాచారం ప్రకటించారు. గతనెల 28న వచ్చిన భూకంపం కారణంగా మయన్మార్ తీవ్రంగా దెబ్బతిన్నదని మయన్మార్ థాయ్‌లాండ్ ప్రజలకు అండగా నిలిచేందుకు క్వాడ్‌దేశాలు ముందుకువచ్చాయని, 20 మిలియన్లకుపైగా మానవతా సాయాన్ని అందించేందుకు నిర్ణయించాయన్నారు. అంతేకాకుండా ప్రాణాధార సాయం కూడా అందిస్తారని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇప్పటికే ఆపరేషన్‌బ్రహ్మా కింద భారత్ అందిస్తున్న సాయానికి ఇది అదనం అని ఆయన ప్రకటించారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్‌కు వెళ్లిన ప్రధానిమోడీ బర్మా సైనిక ప్రభుత్వ అధినేత జనరల్‌మిన్ ఆంగ్ హ్లాయింగ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆదేశప్రజలను ఆదుకునేందుకు భారత్‌తరపున అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో అక్కడ సాధ్యమైనంతగా త్వరగా విశ్వసనీయ రీతిలో ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని హ్లాయింగ్‌కు మోడీ సూచించారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చించారు. గతనెల 28 వ తేదీ సంభవించిన భూకంపానికి మయన్మార్ పూర్తిగా దెబ్బతిన్నది.

ఈప్రకృతి విపత్తుకారణంగా ఇక్కడ మృతిచెందినవారి సంఖ్య 3వేలు దాటేసింది. ఈ క్రమంలో దేశానికి సాయం చేసేందుకు పలుదేశాలు ముందుకు వచ్చాయి. భారత్ ఆపరేషన్ బ్రహ్మా పేరుతో పెద్దఎత్తున మానవతా సాయం పంపిస్తోంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం సహాయక చర్యలు చేపట్టాయి.



## స్నైపర్ షూటర్‌గా కిమ్‌జోంగ్

**ప్యాంగ్‌యాంగ్, ఏప్రిల్ 5:** ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తుపాకీ ఎక్కుపెట్టారు. స్నైపర్ రైఫిల్‌ను పేల్చారు. కొత్తగా అభివృద్ధి చేసిన దానిని పరిశీలించారు. మిలిటరీకి చెందిన ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించే యూనిట్లకు వీటిని సరఫరా చేయడం కోసం స్వదేశం సిద్ధం చేసిన స్నైపర్‌ను కిమ్ పేల్చారు. తర్వాత తన ప్రదర్శన ఎలా ఉందో చెక్ చేసుకొని సంతృప్తి వ్యక్తం చేశారని ప్రభుత్వరంగ మీడియా వెల్ల డించింది. ఈ నేపథ్యంలో బలగాల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రస్తుతం కిమ్ మిలిటరీ వ్యూహంలో ప్రత్యేక యూనిట్లను బలో పేతం చేయటం ఒకటి. ఉక్రెయిన్-రష్యా యు ద్ధంలో పుతిన్ సేనలకు అనుకూలంగా ఉ. కొరియా తన బలగాలను పంపిన సంగతి తెలి సిందే. వారిలో ఈ ప్రత్యేక యూనిట్లకు చెందిన సభ్యులు కూడా ఉన్నారని ద.కొరియా వెల్లడించింది. రష్యా తరఫున ఉక్రెయిన్ యుద్ధం చేయడానికి ఉత్తర కొరియా నుంచి విడతల వారీగా 14,000 మంది సైనికులు వెళ్లినట్లు తెలుస్తోంది. వారిలో 4,000 మంది మరణించడమో.. గాయపడడటమో జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. కిమ్ సమక్షంలో ఇటీవల ఆత్మాహుతి డ్రోన్లను పరీక్షించారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ రంగ మీడియా సంస్థలు వెల్లడించాయి. కృత్రిమ మేధతో ఇవి పనిచేస్తాయని పేర్కొన్నాయి. తమ సేనల డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీ చేసినట్లు వెల్లడించాయి. ఈ సందర్భంగా మానవరహిత విమానాలు నిర్దేశిత లక్ష్యాలను ఛేదించాయి. తమ దేశ అత్యాధునిక డ్రోన్లు శత్రువుపై నిఘా వేయ డంతోపాటు భూమి, సముద్రంపై కూడా దాడులు చేయగలవని తెలిపాయి.

ఆట

# ఫైనల్స్‌లో హితేశ్

## వరల్డ్ బాక్సింగ్ కప్ సెమీస్‌లో ఓడిన జదుమణి, విశాల్, సచిన్



**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ కప్‌లో భారత యువ బాక్సర్, జాతీయ ఛాంపియన్ హితేశ్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నమెంట్ పురుషుల 70కిలోల విభాగంలో సెమీస్ బౌట్‌లో హితేశ్ 50 తేడాతో మకాన్ ట్రారోరె (ఫ్రాన్స్)పై అద్భుత విజయం సాధించాడు. ఆది నుంచే ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన హితేశ్ పదునైన పంచ్‌లతో చెలరేగాడు. తద్వారా టైటిల్ పోరుకు అర్హత సాధించిన తొలి భారత బాక్సర్‌గా హితేశ్ నిలిచాడు. తుది పోరులో ఇంగ్లండ్ బాక్సర్ ఒడెల్ కమారతో హితేశ్ తలపడనున్నాడు. మరోవైపు పోటీలో ఉన్న ఇతర భారతీయులలో 50కిలోల విభాగం సెమీస్‌లో జదుమణి సింగ్ అసిల్బెక్ జలీలోవ్ (ఉజ్బెకిస్థాన్) చేతిలో ఓడగా, విశాల్ (90కి), సచిన్ (60కి) పరాజయం పాలయ్యారు. జదుమణి సింగ్ మండెంగ్ బామ్ మాజీ ఆసియా అండర్ 22 ఛాంపియన్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అసిల్‌బెక్ జలిలోవ్‌తో పోరాడాడు కానీ 50 కిలోల సెమీఫైనల్లో 2-3 తేడాతో ఓడిపోయాడు. అలాగే 90 కిలోల సెమీఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన తురాబెక్ ఖబిబుల్లేవ్ చేతిలో విశాల్ 0-5 తేడాతో ఓడిపోగా, 60 కిలోల బౌట్‌లో సచిన్ పోలాండ్‌కు చెందిన పావెల్ బ్రాచ్ చేతిలో ఓడిపోయాడు.

# రిషబ్‌కు 12 లక్షల జరిమానా

## మ్యాచ్ ఫీజులో దిగ్వేశ్‌కు మళ్లీ కోత



**న్యూఢిల్లీ:** లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు జరిమానా పడింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు 12 రన్స్ తేడాతో నెగ్గింది. బౌలింగ్ జట్టు 90 నిమిషాల్లో నిర్ణీత 20 ఓవర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే 19 ఓవర్లు ముగిసే వరకు ఆ సమయం ముగిసిపోయింది. దీంతో లక్నో జట్టు చివరి ఓవర్‌లో 30 గజాల సర్కిల్ బయట ఒక ఫీల్డర్‌ను కోల్పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.22 ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. దీని ప్రకారం కెప్టెన్ రిషబ్ పంత్‌కు 12 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించింది. మరో వైపు లక్నో సూపర్ జెయింట్స్‌లోని బౌలర్ దిగ్వేశ్ రాతీకి రెండో సారి ఫైన్ పడింది. మ్యాచ్ ఫీజులో అతను 50 శాతం ఫైన్ కట్టాల్సి వచ్చింది. ఐపీఎల్‌లోని లెవల్1 ప్రవర్తనా నియమావళి కోడ్‌ను ఉల్లంఘించిన కేసులో అతనికి ఫైన్ వేశారు. నమన్ ధీర్‌ను ఔట్ చేసిన తర్వాత నోట్ బుక్ టిక్ సెలబ్రేషన్ చేయడంతో రాతీకి జరిమానా విధించారు. ఓ డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. దీంతో అతని డీమెరిట్ పాయింట్ల సంఖ్య రెండుకు చేరుకున్నది. అంతకు ముందు పంజాబ్‌తో మ్యాచ్‌లోనూ అతనికి ఫైన్ పడింది.



# పాక్ ఘోర ఓటమి

## 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన న్యూజిలాండ్

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ ఘోర ఓటమిని చవిచూసింది. ఇందులో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండా అవమాన భారంతో సిరీస్‌ను కోల్పోయింది. పాకిస్థాన్‌తో స్వదేశంలోని మౌంగనూయ్‌లో శనివారం జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్‌లో ఘన విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. నసీం షా బౌలింగ్‌లో ఓపెనర్ నిక్ కెల్లీ 3 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. అయితే మరో ఓపెనర్ రైస్ మరియూ, హెన్రీ నికోల్స్ కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. రైస్ 61 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 58 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించగా, నికోల్స 40 బంతుల్లో ఒక ఫోర్ సాయంతో 31 రన్స్ రాబట్టాడు. ఇక 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన డారిల్ మిచెల్ 53 బంతుల్లో 43 రన్స్‌తోను, టీమ్ సీఫర్ట్ 26 పరుగులతో రాణించారు. మిగిలిన వాళ్లలో కెప్టెన్ మైకేల్ బ్రేస్ వెల్ 40బంతుల్లో 59పరుగులతో అర్ధసెంచరీ చేసి ఆకట్టుకున్నాడు. కాగా అవుట్ ఫీల్డ్ తడిగాఉన్న కారణంగా ఈ మ్యాచ్‌ను 42 ఓవర్లకు కుదించగా, నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి న్యూజిలాండ్ 264 పరుగులు సాధించింది. పాక్ బౌలర్లలో ఆకిఫ్ జావేద్ అత్యధికంగా 4 వికెట్లు తీయగా, నసీం షా 2, షాహి మ్ అష్రఫ్,సుఫియాన్ ముకీమ్ ఒక్కో వికెట్ తీశారు. ఈ క్రమంలో లక్ష్య ఛేద నకు దిగిన పాకిస్థాన్ మరోసారి నిరాశపరిచింది.40 ఓవర్లలో 221పరుగులు చేసిఆలౌట్ అయింది. ఓపెనర్లలో అబ్దుల్లా షఫీక్ 56 బంతుల్లో 33 రన్స్‌తో పర్వాలేదనిపించగా, ఇమామ్ ఉల్ హక్ (1) పూర్తిగా విఫలమయ్యాడు. అయితే బాబర్ అజం మాత్రం ఈసారి అర్ధ శతకంతో రాణించాడు. కివీస్ బౌలర్లలో బెన్‌సీర్స్ 9 ఓవర్ల బౌలింగ్‌లో 34 పరుగులే ఇచ్చి 5 వికెట్లు కూల్చాడు. జేకబ్ డఫీ 2, మైకేల్ బ్రేస్‌వెల్, ముహమ్మద్ అబ్బాస్, డారిల్ మిచెల్ ఒక్కో వికెట్ తమ ఖాతాలోవేసుకున్నారు. కాగా మూడో వన్డేలో ఓటమితో పాక్,న్యూజిలాండ్ పర్యటన పరాజయంతో ముగిసింది. అంతకు ముందు 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లోనూ పాకిస్థాన్ న్యూజిలాండ్ చేతిలో 4-1తో ఓటమి పాలైంది.

# క్యూరేటర్లపై ఆరోపణలు

## ఓటములపై ఫ్రాంచైజీల కొత్త పల్లవి.. తాజాగా ఈ జాబితాలో లక్నో







**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆడలేక మద్దెల ఓడె అన్న చందంగా పలు ఫ్రాంచైజీల పరిస్థితి ఉంది. జట్లులోని లోపాలు కవర్ చేసుకోలేక, ఓటములపై పిచ్ క్యూరెటర్లపై చెన్నై, కేకేఆర్, లక్నో తదితర ఫ్రాంచైజీలు ఆరోపణలు చేస్తున్నాయి. ఇప్పటికే పలు జుట్లు పిచ్‌లపై బురదజల్లగా, మరో జట్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తాజాగా తమ హోం గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో పిచ్ వల్లే తాము ఓడిపోయామని లక్నో సూపర్ జెయింట్స్ పేర్కొంది. ఇటీవల జరిగిని మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ చేతిలో లక్నో ఓడిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో తాము పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుందని, అందుకు తగిన విధంగా సిద్ధమయ్యామని, అయితే ఆశ్చర్యకరంగా పేసర్లకు సహకరించిందని లక్నో కోచ్ జహీర్ ఖాన్ వాపోయాడు. లక్నో తమకు హోం గ్రౌండ్ అని, అందుకు తగిన విధంగా పిచ్ ఉండాలని కోరుకోవడం తప్పేమీ కాదు కదా అని ప్రశ్నించాడు. అయితే క్యూరెటర్లు మాత్రం స్పిన్‌కు బదులుగా పేసర్లకు సహకరించేలా పిచ్ రూపొందించారని, ఇది కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. దీనిపై క్యూరెటర్లతో మాట్లాడుతామని, భవిష్యత్తులో దీనిపై మరింత ఫోకస్ పెడతామని పేర్కొన్నాడు. ఇక పిచ్ గురించి లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాము స్పిన్ కు అనుకూలిస్తుందని, అందుకు తగిన విధంగా పేసర్ ప్రిన్స్‌కు బదులు సిద్ధార్థ్‌ను తీసుకున్నామని, అయితే పేసర్లకు సహకరించేలా పిచ్ ఉండటంతో తాము నష్టపోయామని పేర్కొన్నాడు. నిజానికి ఇక్కడ తాము ఏడు మ్యాచ్‌లు ఆడతామని, తమకు తగిన విధంగా పిచ్ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపాడు. రాబోయే రోజుల్లో పిచ్ క్యూరెటర్ల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో పంజాబ్ పేసర్లు కలిసి 5 వికెట్లు తీశారు. ఇక ఈ సీజన్ లో ఇప్పటికే కొన్ని జట్లు పిచ్ రూపకల్పనపై ఆరోపణలు చేశాయి. తమకు తగిన విధంగా పిచ్ రూపొందించడం లేదని ఫిర్యాదు చేస్తున్నాయి. ఫస్ట్ డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ ఈ అంవాన్నితెరపైకి తీసుకురాగా, ఆ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఇదే పల్లవి అందుకుంది. తమ హోం గ్రౌండ్ లోని క్యూరెటర్లకు ఆయ జట్లకు తగిన విధమైన పిచ్ లు రూపొందించడం లేదని పేర్కొంటున్నాయి. అయితే దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఆయా జట్లలో లోపాలు సరిదిద్దుకోకుండా పిచ్ లపై ఓటమి నెపం నెట్టివేయడం కరెక్టు కాదని వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేమైనా ఇలా సొంత గ్రౌండ్ లోని క్యూరెటర్లపై ఆరోపణలు చేయడం మాత్రం కాస్త సంచలనంగా మారింది. రాను రాను రోజుల్లో ఈ ఆరోపణలు ఏ మలుపు తీసుకోనున్నాయని చర్చ జరుగుతోంది.



# ఢిల్లీ మూడో గెలుపు

## 25 పరుగుల తేడాతో చెన్నై ఓటమి

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో అజేయంగా దూసుకెళ్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ మూడో మ్యాచ్ లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌పై హ్యాట్రిక్ విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 6 వికెట్లు నష్టానికి 20 ఓవర్లలో 183 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 5వికెట్లు నష్టానికి 158 పరుగులు చేయగలిగింది. దీంతో 25 పరుగుల తేడాతో క్యాపిటల్ మరో విజయాన్ని చవిచూసింది. చెపాక్ స్టేడియంలో శనివారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకన్న ఢిల్లీకి సీఎస్కే పేసర్ ఖలీల్ అహ్మద్ ఆదిలోనే షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(0)ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. సున్నాకే వికెట్ పడిన వేళ కేఎల్ రాహుల్(), అభిషేక్ పొరెల్(33)లు దూకుడుగా ఆడి సీఎస్కేపై ఒత్తిడి పెంచారు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడుతున్న పొరెల్, రవీంద్ర జడేజా బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడబోయి పథిరనకు చిక్కాడు. పొరొల్ వెనుదిరగడంతో 54 పరుగుల వద్ద ఢిల్లీ రెండో వికెట్ కోల్పోయింది. 90 వద్ద ఢిల్లీ మూడో వికెట్ పడింది. అక్షర్ పటేల్ వెనుదిరిగాక కేఎల్ రాహుల్ గేర్ మార్చాడు. 33 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్న రాహుల్ ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడాడు. సమీర్ రిజ్వీతో కలిసి నాలుగో వికెట్‌కు 56 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఢిల్లీ స్కోర్ బోర్డును ఉరికిస్తున్న ఈ జోడీని ఖలీల్ విడదీశాడు. ఆ తర్వాత ఎంట్రీ ఇచ్చిన ట్రిస్టన్ స్టబ్స్(21) రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో జట్టు స్కోర్ 180 దాటించాడు. పథిరన వేసిన 20వ ఓవర్లో రాహుల్, ఫినిషర్ అశుతోష్ శర్మ(1)లు ఔట్ కావడంతో ఢిల్లీ 183 పరుగులకే పరిమితమైంది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల విజృంభణతో పవర్ ప్లేలో మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 184 పరుగుల ఛేదనలో టాపార్డర్ వైఫల్యంతో ఓటమి అంచుల్లోకి వెళ్లింది. తొలి ఓవర్లోనే రిటర్న్ క్యాచ్‌తో రచిన్ రవీంద్ర(3)ను వెనక్కి పంపాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే డెవాన్ కాన్వే(13)ను విప్రజ్ నిగమ్ బోల్తా కొట్టించాడు. ఆ కాసేపటికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(5) పెద్ద షాట్ ఆడగా బౌండరీ లైన్ వద్ద క్యాచ్ అందుకున్నాడు. దాంతో, 41 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆపద్బాంధవుడు శివం దూబే(18), రవీంద్ర జడేజా(2)లు ఘోరంగా విఫలమయ్యారు. దూబే ఔట్ అయ్యాక విజయ్ శంకర్(68 నాటౌట్) అండగా ఎంఎస్ ధోనీ(30 నాటౌట్) చివరివరకూ పోరాడాడు. ఆరో వికెట్‌కు 84 పరుగులు జోడించినా ఓటమి తప్పించలేకపోయారు.

వాణిజ్యం

# బిల్‌గేట్స్ సమక్షంలోనే మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల నిరసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవ స్థాపకుడు బిల్‌గేట్స్ సమక్షంలోనే ఉద్యోగులు నిరసన తెలిపారు. గాజా ఘర్షణ నేపథ్యంలో ఇజ్రాయెల్ మిలిటరీకి ఏఐ టెక్నాలజీని అందిస్తుం డటాన్ని వారు వ్యతిరేకించారు. మైక్రోసాఫ్ట్ 50 వసంతాల సందర్భంగా ఆ సంస్థ ఎఐ సిఇఒ ముస్తఫా సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. 50వ వార్షికోత్సవంలో భాగంగా మైక్రోసాఫ్ట్ ఏఐ అసిస్టెంట్ కోపైలట్ ప్రొడక్ట్ అప్‌డేట్స్ గురించి సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. అప్పుడు ఆడియన్స్‌లో బిల్‌గేట్స్‌తో పాటు మాజీ సిఇఒ స్టీవ్ బామర్ కూడా ఉన్నారు. సరిగ్గా ఆ సమయంలోనే ఓ ఉద్యోగిని లేచి..“ముస్తఫా ఇది సిగ్గుచేటు చర్య. ఏఐను మంచి కోసం ఉపయోగిస్తామని, ఆ దిశగా శ్రద్ధ వహిస్తామని చెప్తున్నారు. కానీ ఎఐ సాంకేతికతను ఇజ్రా యెల్ సైన్యానికి విక్ర యిస్తున్నారు. ఇప్పటి వరకు గాజాలో 50 వేల మంది మరణించారు.మారణహోమానికి మైక్రోసాఫ్ట్ సహకరిస్తోంది. ఇది ఆపేయండి” అని గట్టిగా కేకలు వేశారు. నిరసన తెలుపుతూ ఆమె వేదిక వద్దకు వస్తుండగా సులేమాన్ తన ప్రసంగాన్ని ఆపివేశారు. “నేను మీ మాటలు వింటున్నా. థాంక్యూ” అంటూ ఆ సిఇఒ బదులిచ్చారు. ఆమెను బయటకు పంపివేస్తుండగా.. పాలస్తీనా వాసులకు మద్దతుగా ఉపయోగించే స్కార్ఫ్‌ను ఆమె వేదిక పైకి విసిరేశారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తర్వాత గేట్స్, బామర్, సత్యనాదెళ్ల వేదికపై ఉండగా మరో సారి నిరసన వ్యక్తమైంది. కాగా, హమాస్ చేసిన దాడికి ప్రతిగా 2023 అక్టోబర్ నుంచి గాజాలో ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. ఈ ఘర్షణతో గాజా ప్రజలు అత్యంత దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నా రు. దాదాపు 50వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మారణ హోమాన్ని ఆపేయాలని ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు పిలుపు నిస్తున్నాయి. ఇక ఘర్షణల్లో భాగంగా గాజా, లెబనాన్‌పై దాడి సమయంలో మైక్రోసాఫ్ట్, ఓపెన్‌ఎఐకి చెందిన ఏఐ సాంకేతికతను ఇజ్రాయెల్ సైన్యం ఉపయోగించిందని కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో నిరసన లు చోటు చేసుకున్నా యి.



# ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్‌ను కొనుగోలు చేస్తున్న డెలివరీ

**ముంబై, ఏప్రిల్ 5:** ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ డెలివరీ తన ప్రత్యర్థి కంపెనీ ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్‌ను కొనుగోలు చేయనుంది. రూ.1407 కోట్లకు ఆల్ క్యాష్ డీల్ రూపంలో కొనుగోలు చేయనున్నట్లు ప్రకటిం చింది. ఈ కొనుగోలు పూర్తయ్యాక ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్, డెలివరీకి అనుబంధ సంస్థగా కొనసాగ నుంది. నియంత్రణ సంస్థల ఆమో దానికి లోబడి ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని డెలివరీ శనివారం తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో తెలిపింది. ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్, ఆ కంపెనీ షేరు హోల్డర్లతో షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదుర్చుకోవడా నికి బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలపాల్సి ఉంటుంది. రానున్న ఆరునెలలో లావా దేవీ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు డెలివరీ అంచనా వేస్తోంది. ఈకొనుగోలు వల్ల కస్టమర్ల కు ఇరు కంపెనీలు మరింత మెరుగ్గా సేవలం దించే అవకాశం లభిస్తుందని డెలివరీ ఎండీ, సిఇఒ సాహిల్ బారువా తెలిపారు. డెలివరీతో భాగస్వామ్యం వల్ల మరింత వృద్ధి చెందేందుకు అవకాశం లభిస్తుందని ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ వ్యవస్థాపకులు కె సత్యనారాయణ పేర్కొన్నారు. ఒకే వ్యాపారంలో ఉన్న రెండు కంపెనీలు ఒక్కటవ్వడం వల్ల లాజిస్టిక్ ఇండస్ట్రీకి మేలు జరుగుతుంద న్నారు. 2012 ఏర్పాటైన ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ సంస్థలో ప్రైవేట్ ఈక్విటీ సంస్థలైన వార్‌బర్గ్ పింకస్, పార్ట్‌నర్ గ్రూప్, బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు పూర్తిగా వైదొలగనున్నాయి. గతంలో ఐపిఒ కోసం దాఖలు చేసిన పత్రాల ప్రకారం, పార్ట్‌నర్ గ్రూపునకు 49.76 శాతం, వార్‌బర్గ్ పింకస్‌కు 27.13 శాతం, బ్రిటిషన్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు 10శాతం చొప్పున ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్‌లో వాటాలు ఉన్నాయి. మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో రూ.1200 కోట్ల ఐపిఒ ప్రణాళికను గతంలో రద్దు చేసుకుంది. అయితే ఐపిఒ పత్రాల్లో తన కార్యకలాపాలకు సమాచారాన్ని తప్పుగా చూపించిందంటూ డెలివరీ అప్పట్లో ఆరోపించింది. ఇప్పుడు అదే కంపెనీని కొనుగోలు చేస్తుండడం విశేషం.



# ట్రంప్ చర్యలతో యుఎస్‌లో ఉద్యోగాలుండవ్: జెపి మోర్గాన్

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ఈ ఏడాదిలోనే అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ అంచనా వేసింది. ఇంతకుముందు 40 శాతం ఉన్న ఈ అవకాశం ఇప్పుడు



60శాతానికి పెరిగినట్లుపేర్కొంది. అంతేకాకుండా దేశ స్థూల దేశీ యోత్పత్తి (జిడిపి)పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ప్రపంచ దేశాలపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలే దీనికి ప్రధాన కారణమని జేపీ మోర్గాన్ సీఈవో మైఖేల్ ఫెరోలి పేర్కొ న్నారు. మాంద్యం వల్ల అమెరికాలో నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరుగుతుందని దీనివల్ల అగ్రరాజ్యంలో ఉద్యోగాలుండ వని అన్నారు. ప్రపంచదేశాల నుంచి యూఎస్‌కు వచ్చే దిగుమతులు 20శాతం కంటే ఎక్కువగా తగ్గే అవకాశం ఉందని యూఎస్ ఆర్థికవేత్త జోనాథన్ పింగిల్ పేర్కొన్నారు. రాబోయే త్రైమాసికాలలో జీడీపీలో దిగుమతులు 1986కు ముందు స్థాయిలకు తిరిగి వెళ్లే అవకాశం ఉంద న్నారు. అమెరికా నూతన సుంకాల విధానంపై ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం అమలు చేస్తున్న సుంకాలు దేశా నికి గతంలో ఊహించిన దానికంటే చాలా ఎక్కువ ఆర్థికనష్టాన్ని కలిగిస్తాయన్నారు. బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ఇతర పరిశోధనా సంస్థలు సైతం అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు అమెరికా ఆర్థికవ్యవస్థ పతనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిం చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై సుంకాలతో విరుచుకుపడ్డారు. తమతో వాణిజ్య లావాదేవీలు ఉన్న దేశాలన్నింటిపైనా ఆయన టారిఫ్‌లు వేశారు. భారత్ 27శాతం, వియత్నాం 46 శాతం, ఇజ్రాయెల్ 17 శాతం సుంకాలు విధించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని, అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు. మొత్తం 27 శాతం టారిఫ్‌లో 10 శాతం సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి రానుండగా, మిగతా 17 శాతం ఏప్రిల్ 10 నుంచి విధించనున్నట్లు తెలుస్తోంది.

# రూ.కోట్లు కురవాలంటే ఇవి చేయాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ‘స్టార్టప్ మహాకుంబ్ 2025’లో చేసిన వ్యాఖ్యలు భారత స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో చర్చకు దారితీశాయి. సంస్థలు డీప్‌టెక్ ఇన్నోవేషన్‌పై దృష్టిసారించడంలేదని, ఈ విభాగానికి వెంచర్ కేపిటల్ (విసి) నిధులు తగ్గిపోతున్నాయన్నారు. 2023లో డీప్‌టెక్ విసి ఒప్పం దాల్లో 11శాతం పెట్టుబడి విలువలో 13శాతం వాటాను కలిగి ఉన్నాయని, అయితే ఈ గణాంకాలు 2024లో వరుసగా 9శాతం, 6శాతంకు పడిపోయాయని తెలి పారు. 2025 ప్రారంభం నాటికి డీప్‌టెక్ వెంచర్ల మొత్తం విసి పెట్టుబడుల్లో 9శాతం మాత్రమే ఆక ర్షించాయని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ వంటి అద్భు తమైన టెక్నాలజీలపై దృష్టి సారించే డీప్‌టెక్ రంగం లోని స్టార్టప్‌లు వెంచర్ కేపిటలిస్టులను ఆకర్షించ డంలో సవాళ్లను ఎదు ర్కొంటున్నాయి. ఈ విభాగంలోని స్టార్టప్‌లు తమ విలువను ప్రదర్శించడానికి, నష్టాలను తగ్గించడానికి పెట్టుబడిదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యూహాత్మక చర్యలను అవలంబించాలి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.